ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

# సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

బుధవారం 24 జూన్ 2026 | సంపుటి: 1 సంచిక: 7 పేజీలు 12 వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar Adilabad

## హర్మూజ్‌లో.. ఒక్కరోజే 1.9 కోట్ల బ్యారెల్ల చమురు రవాణా: ట్రంప్



అమెరికా–ఇరాన్‌ల మధ్య శాంతి ఒప్పందంతో హర్మూజ్ జలసంధిలో నౌకాయానం తిరిగి ఊపిరి పీల్చుకుంటోంది. తాజా పరిస్థితులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. నిన్న ఒక్కరోజే 1.9 కోట్ల బ్యారెల్ల ముడి చమురు రవాణా జరిగిందని, ఇది ఆల్‌టైమ్ రికార్డు అని పేర్కొన్నారు. చమురు ధరలు పడిపోతున్నాయని.. ప్రపంచం సురక్షితమైన ప్రదేశంగా మారిందంటూ ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు చేశారు.

-న్యూయార్క్ (సింగిడి) 2



## అమెరికా పౌరసత్వం మరింత ఖరీదు!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టినప్పటి నుంచి ఇమిగ్రేషన్ రూల్స్‌ను కఠినతరం చేస్తూ తాజాగా ఆయన కార్యవర్గం చేసిన ప్రతిపాదనలతో అమెరికా పౌరసత్వం మరింత ఖరీదుగా మారనుంది. -న్యూయార్క్ (సింగిడి) 2

# 'ఫీజు'పై ఆర్డర్.. ఆర్డర్


## రీయింబర్స్‌మెంట్‌పై నేడు హైకోర్టులో విచారణ

### ఇప్పటికే పథకంలో మార్పులు చేసిన ప్రభుత్వం

### కాలేజీ యాజమాన్యాలు, తల్లిదండ్రుల్లో ఉత్కంఠ

*ఫీజు రీయింబర్స్‌మెంట్.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో ఒకటి. సాక్షాత్తు కాంగ్రెస్ సర్కారు తీసుకువచ్చిన ఈ ప్రతిష్టాత్మక పథకం అమలు తీరు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. లక్షలాది మంది పేద విద్యార్థుల పాలిట వరంగా మారిన ఈ స్కీంను గతంలో మాదిరిగా పూర్తిస్థాయిలో కొనసాగించాలని ఆయా వర్గాల నుంచి వినతులు వస్తుండగా ప్రభుత్వం కూడా ఆ దిశగా యోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు నేడు హైకోర్టులో ఈ అంశంపై విచారణ ఉండడంతో యాజమాన్యాలు, తల్లిదండ్రుల్లో ఉత్కంఠ నెలకొంది.*

*– స్టేట్ బ్యూరో, జూన్ 23(సింగిడి)*




**నాడు వైఎస్సార్ శ్రీకారం....**

పేదరికం కారణంగా విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 2008లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి శ్రీకారం చుట్టారు. పోస్టు మెట్రిక్ కోర్సులకు సంబంధించిన విద్యార్థుల ఫీజులు పేద తల్లిదండ్రులకు భారం కాకూడదని ఆ మొత్తాన్ని ప్రభుత్వం కాలేజీల ఖాతాల్లో జమ చేసేది. విద్యార్థులు ఒత్తిడి లేకుండా ఉన్నత విద్య అభ్యసించేవారు. అయితే కొన్నేళ్లుగా బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులను యాజమాన్యాలు ఇబ్బందులకు గురిచేశాయి. కోర్సు పూర్తయిన వారికి ఫీజు బకాయిలు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని మెలికపెట్టాయి. ఈ క్రమంలో పలువురు విద్యార్థులతో పాటు ప్రైవేట్ యాజమాన్యాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. మరోవైపు బకాయిలు రూ.కోట్లలో ఉండడంతో కాలేజీలు నడపలేమని గతేడాది మూసివేత నిర్ణయం ప్రకటించడంతో ప్రభుత్వం వారితో చర్చించింది. విడతల వారీగా రూ.1,200 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. ఇందులో భాగంగా అక్టోబర్ 1న రూ.300 కోట్లు విడుదల చేసింది. గడువు ప్రకారం మిగతా చెల్లింపులు చేపట్టకపోవడంతో దసరా తర్వాత యాజమాన్యాలు మళ్లీ నిరసనకు దిగాయి. దీంతో ప్రభుత్వం మరో రూ.200 కోట్లు విడుదల చేసింది. అయితే తాము చర్చల సందర్భంగా డిమాండ్ చేసిన రూ.1,500 కోట్లలో ఇప్పటివరకు కేవలం రూ.500 కోట్లే అందాయని, ఇంకా రూ.10వేల కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని యాజమాన్యాలు పేర్కొంటుండడం గమనార్హం.

**ఈ ఏడాది పథకంలో మార్పులు....**

ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఇటీవల ఈ పథకంలో మార్పులు చేసింది. ఇప్పటివరకు రీయింబర్స్‌మెంట్‌ను కాలేజీల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్న ప్రభుత్వం.. ఇకపై ఆధార్ పేమెంట్ బ్రిడ్జ్ సిస్టమ్ (APBS) ద్వారా నేరుగా విద్యార్థి ఖాతాకే డీబీటీ విధానంలో బదిలీ చేయనుంది. ఎస్సీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు 2024–25 నుంచే డీబీటీ విధానంలో ఫీజు చెల్లిస్తుండగా.. తాజాగా ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులకు దానినే వర్తింపజేసింది. ఈ మేరకు జీవో నం.7 జారీ చేసింది. 2026–27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తున్నట్లుగా ప్రకటించింది. ఏడాదికి మూడు సార్లు నిధులు విడుదల చేసేలా షెడ్యూల్ కూడా విడుదల చేసింది.

**నేడు హైకోర్టులో విచారణ....**

ఫీజు బకాయిలకు సంబంధించి ఆయా కళాశాలల పిటిషన్ మేరకు తెలంగాణ హైకోర్టు జోక్యం చేసుకుంది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే బకాయిల చెల్లింపుపై స్పష్టమైన కార్యాచరణ సమర్పించాలని రాష్ట్ర సర్కారును ఆదేశించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సోమవారం ఈ కేసు విచారణకు రానుంది. 2



### హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు

# గ్రీన్ సిగ్నల్

### కేంద్రమంత్రులతో సిఎం రేవంత్ చర్చలు ఫలప్రదం

ఖట్టర్ నివాసంలో కిషన్ రెడ్డితో కలసి భేటీ


మెట్రో రైలుపై చర్చల్లో కీలక పురోగతి

హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు భవిష్యత్తుకు సంబంధించి అత్యంత కీలకమైన అడుగు పడింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రులతో జరిపిన వరుస సమావేశాలు విజయవంతమయ్యాయి. మెట్రో ఫేజ్–1ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, అలాగే ఫేజ్–2 విస్తరణ పనుల్లో ఉన్న అన్ని ప్రధాన ఆటంకాలు ఈ చర్చలతో తొలగిపోయాయి. మంగళవారం ఉదయం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు ఉన్నతస్థాయి సంయుక్త సమావేశం జరిగింది. –న్యూఢిల్లీ, జూన్ 23 (సింగిడి) 2

### కేంద్రమంత్రి రామ్మోహన్‌తో

# రాష్ట్ర మంత్రుల భేటీ

### గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంపై తుమ్మల విజ్ఞప్తి



కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేపట్టాలని కేంద్ర మంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

-న్యూఢిల్లీ, జూన్ 23 (సింగిడి)



### అద్వానీని కాదని మోదీని ఎంచుకోవడం

# బాధించింది

### కానీ తప్పలేదు: వెంకయ్య సంచలన వ్యాఖ్యలు 2

2014 ఎన్నికల వేళ ఆనాడు ఎల్. కే. అద్వానీ నాయకత్వం కాదని, మోదీ నాయకత్వంతో ముందుకు సాగడం వల్లే దేశంలో మూడు సార్లు అధికారంలోకి రాగలిగామన్నారు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు. తన జీవిత ప్రస్థానం గురించి రాసిన వెంకయ్య నాయకుడు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడారు

- హైదరాబాద్, జూన్ 23 (సింగిడి)

## హైదరాబాద్‌లో 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'

### ప్రారంభించిన యూఎస్ రాయబారి, భట్టి




అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ పక్క రోడ్డుకు 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా నామకరణం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ రోడ్డు నామకరణ ఫలకాన్ని యూఎస్ రాయబారి సెర్గియో గోర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంయుక్తంగా ఆవిష్కరించారు.

హైదరాబాద్ మరో అంతర్జాతీయ మైలురాయికి వేదికైంది. అమెరికా దేశ 250వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను (ఫ్రీడమ్ 250) పురస్కరించుకుని నగరంలో ఘనంగా గాలా రిసెప్షన్ నిర్వహించారు. ఈ చారిత్రాత్మక వేడుకలో భాగంగా గచ్చిబౌలిలోని అమెరికన్ కాన్సులేట్ పక్కనే ఉన్న రహదారిని 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా మారుస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సంబంధించిన అధికారిక ఫలకాన్ని ఆవిష్కరించారు.

- హైదరాబాద్, జూన్ 23 (సింగిడి):

## విజయ్‌పై ఉదయనిధి వ్యక్తిగత దాడి

### కోర్టులో భర్తకోసం భార్య వెతికే కథే తెలుసు 2

### రెండో విడత

## పద్మ పురస్కారాల ప్రదానోత్సవం

### రాజేంద్రప్రసాద్, మురళీమోహన్, రోహిత్‌కు అవార్డులు ప్రదానం చేసిన రాష్ట్రపతి



రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. వివిధ రంగాల్లో అసాధారణ, విశేష సేవలు అందించిన పలువురు ప్రముఖులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ పురస్కారాలను ప్రదానం చేశారు. సాహిత్యం, విద్యా రంగానికి చేసిన విశేష సేవలకు గాను ప్రముఖ మలయాళ జర్నలిస్ట్ పి. నారాయణన్‌కు 'పద్మవిభూషణ్'ను ప్రదానం చేశారు. –న్యూఢిల్లీ, జూన్ 23 (సింగిడి) 2



### రైతుబంధు, రుణమాఫీపై హరీష్ రావు

# విమర్శలు

కేసీఆర్ పాలనను గుర్తుచేసిన మాజీ మంత్రి 2

### రేవంత్ కోరారు.. కేంద్రమంత్రులను కలిసాం

ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి వెల్లడి 2

# రాష్ట్రపతితో ప్రధాని భేటీ

### కేబినెట్ పునర్వ్యవస్థీకరణ కోసమేనా?



*రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. 'పద్మ' అవార్డుల ప్రదానోత్సవం అనంతరం రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం సాయంత్రం సమావేశం జరిగింది. కేంద్ర మంత్రివర్గం పునర్వ్యస్థీకరణ ఊహాగానాల వేళ ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. సమావేశం ఫొటోలను రాష్ట్రపతి కార్యాలయం 'ఎక్స్' వేదికగా షేర్ చేసింది.* 2

-న్యూఢిల్లీ, జూన్ 23 (సింగిడి)


### రెండు చోట్ల ఎన్యూమరేషన్ పత్రాలు నింపితే

# నోటీసులు జారీ!

వేర్వేరు రాష్ట్రాల్లో 2 ఎన్యూమరేషన్ పత్రాలు నింపితే భవిష్యత్తులో <u>ఆ ఓటర్లకు ఇబ్బందులు</u>

<u>వేర్వేరు రాష్ట్రాల్లో ఓట్లు ఉంటే నోటీసులు</u>

ఎస్ఐఆర్ ముగిశాక చర్యలుంటాయన్న ఎన్నికల అధికారులు



**న్యూఢిల్లీ, జూన్ 23 (సింగిడి)**

ప్రత్యేక సమగ్ర సర్వే (ఎస్ఐఆర్)లో వేర్వేరు రాష్ట్రాల్లో 2 ఎన్యూమరేషన్ పత్రాలు నింపితే భవిష్యత్తులో ఆ ఓటర్లకు ఇబ్బందులు తప్పవని కేంద్ర ఎన్నికల సంఘం హెచ్చరిస్తోంది. భారత ప్రజాప్రాతినిధ్య చట్టం 31 ప్రకారం జైలు శిక్ష లేదా జరిమానా విధించే అవకాశాలు ఉంటాయని వెల్లడిస్తోంది.

రెండోసారి నమోదు చేసుకోవద్దు : తెలంగాణలో ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరాదికి చెందిన ప్రజలు ఉద్యోగం, వ్యాపార నిమిత్తం వచ్చి ఇక్కడే స్థిరపడ్డప్పటికీ, సొంత ప్రాంతాలతో సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఎంతో మందికి సొంత ప్రాంతాల్లో కూడా ఓటు హక్కు ఉంది. ఎస్ఐఆర్ ప్రక్రియ దశల వారీగా ...మిగతా 2లో




## కొత్త పెన్షన్ విధానం రద్దు

### పాత పెన్షన్ పునరుద్ధరణ

ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలకు ఆమోదం

80కి పైగా అంశాలకు గ్రీన్ సిగ్నల్ 2

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం 24 జూన్ 2026

## రాష్ట్రపతితో ప్రధాని భేటీ..

కేరళకు చెందిన భాజపా నేత జార్జ్ కురియన్ కేంద్ర సహాయ మంత్రి పదవికి ఈ ఉదయం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఈ పరిణామంతో కేంద్రమంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ తథ్యమన్న ఊహాగానాలు మొదలయ్యాయి. దీనికితోడు ఇటీవల పలువురు కేంద్ర మంత్రులకు వారి వారి రాష్ట్రాల్లో పార్టీ బాధ్యతలను అప్పగించడం దీనికి మరింత బలం చేకూరింది. కేంద్ర రోడ్డు రవాణా శాఖ సహాయ మంత్రిగా ఉన్న హర్ష్ మల్హోత్రాను దిల్లీ భాజపా అధ్యక్షుడిగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మే నెలలో నియమించారు. ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో మరింత మంది మంత్రులకు పార్టీ బాధ్యతలు అప్పగిస్తారనే ప్రచారం జరుగుతోంది. దీంతో రాబోయే రోజుల్లో మరికొంతమంది తమ మంత్రి పదవులకు రాజీనామా చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. అదే సమయంలో కొత్త వారిని మంత్రివర్గంలోకి తీసుకుంటారన్న ప్రచారమూ జరుగుతోంది. వివిధ పార్టీల నుంచి భాజపాలోకి, ఎన్డీయేలోకి వచ్చిన వారిని కేబినెట్‌లోకి తీసుకుంటారని జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ రాష్ట్రపతి భేటీ కావడంతో త్వరలోనే కేబినెట్ పునర్వ్యవస్థీకరణ ఉండొచ్చన్న సంకేతాలు ఇచ్చినట్లయ్యింది.

### రేవంత్ కోరారు..
## కేంద్రమంత్రులను కలిసాం
### ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,జూన్23 (సింగిడి)**

ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, మంగళశారం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో రేవంత్ సమావేశమయ్యారు. ప్రధానంగా హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్–2 విస్తరణపైనే చర్చ జరిగింది. రేవంత్‌తో కలిసి కేంద్ర మంత్రులను కలవడంపై కిషన్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స వేదికగా స్పందించారు.'కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండుసార్లు నాకు లేఖ రాశారు. 22వ తేదీన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, 23వ తేదీన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో సమావేశం ఏర్పాటు చేయించాను. మెట్రో రైల్ విస్తరణపై సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్ మంత్రిగా ఉన్న నేను రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా పనిచేస్తా' అని ఎక్సలో కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## కేంద్రమంత్రి రామ్మోహన్‌తో రాష్ట్ర మంత్రుల భేటీ

గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసిన వెంటనే స్పందించి.. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరపున ఫీజిబులిటీ సర్వే చేసినందుకు రామ్మోహన్ నాయుడికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఫీజిబులిటీ సర్వేలో ప్రతిపాదిత స్థలం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేసినట్లు చెప్పారు. అక్కడ త్వరగా ఫీజిబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రికి తుమ్మల విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## విజయ్‌పై ఉదయనిధి వ్యక్తిగతదాడి

**చెన్నై, జూన్ 23 (సింగిడి):**

తమిళనాడులో రాజకీయాలు కొత్త మలుపు తీసుకున్నాయి. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో విజయ్ చేసిన ప్రసంగానికి ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ కౌంటర్ ఇస్తూ వ్యక్తిగత విమర్శలు చేశారు. విజయ్–సంగీత విడాకుల అంశాన్ని ప్రస్తావించారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా హిందీ వివాదం, నీట్, కరూర్ తొక్కిసలాట ఘటన, రైతుల నిరసన అంశాలను విజయ్ ప్రస్తావించారు. ప్రతిపక్ష పార్టీలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ.. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను అర్థం చేసుకొని, మద్దతు ఇవ్వాలని రైతులను సీఎం కోరారు. ఈ వ్యాఖ్యలపై అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్న ఉదయనిధి స్టాలిన్ స్పందించారు. ''ప్రతిపక్షాలు రెచ్చగొట్టడం వల్లే రైతులు నిరసన తెలుపుతున్నారని విజయ్ పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. చిన్న స్టోరీ చెప్తానంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రైతుల గౌరవానికి భంగం కలిగించేవిగా ఉన్నాయి. చెంగల్పట్టు కోర్టులో భర్తకోసం భార్య వెతికే కథ మాత్రమే తమిళనాడు ప్రజలకు తెలుసు'' అంటూ ఉదయనిధి చేసిన విమర్శలు చర్చనీయాంశంగా మారాయి. విజయ్ నుంచి విడాకులు కావాలని ఆయన భార్య సంగీత ఫిబ్రవరి 24న చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఆగస్టు 7న తదుపరి విచారణ జరగనుంది.

**ఆ బాధ నన్ను ఎప్పటికీ వదిలిపోదు: అసెంబ్లీలో విజయ్ కీలక ప్రసంగం**

ఇక, తన ప్రసంగంలో డీఎంకే నేతృత్వంలోని గత ప్రభుత్వంపై విజయ్ తీవ్ర విమర్శలు చేశారు. అప్పటి నేతల మాదిరిగా తాము ఎన్నడూ ప్రజాధనాన్ని దోచుకోబోమని చెప్పారు. అలాగే వారసత్వ రాజకీయాల గురించి మాట్లాడారు. ''కేవలం ఒక కుటుంబానికే (డీఎంకేను ఉద్దేశిస్తూ) ప్రాధాన్యమివ్వడం మా రాజకీయ విధానం కాదు. తమిళనాడులోని ప్రతి కుటుంబానికి మా సేవలం దిస్తాం. అదే మా రాజకీయం. అదే మా పాలనా విధానం'' అని పేర్కొన్నారు. అలాగే స్పీకర్ అనుమతితో మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌ను అనుకరించారు. ఆ దృశ్యాలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

### రైతుబంధు, రుణమాఫీపై
## హరీష్ రావు విమర్శలు

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 23 (సింగిడి):**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ప్రజలకు, రైతులకు నమ్మకద్రోహం చేశారని మాజీ మంత్రి హరీష్ రావు మండి పడ్డారు. హామీలు 100 రోజుల్లో నెరవేర్చకపోతే నిలదీయమన్న భట్టి విక్రమార్క మాటలను గుర్తు చేస్తూ.. మరి ఇప్పుడు రండి, మిమ్మల్ని నిలదీస్తాం అని హరీష్ రావు సవాల్ విసిరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలపై హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మేమిచ్చిన పంటల బోనస్ 3 సార్ల రైతు బంధు కంటే ఎక్కువ అని మంత్రి జూపల్లి కృష్ణారావు అంటుండు. అసలు జూపల్లికి తెలివి ఉందా.. అని మాజీ మంత్రి మండిపడ్డారు. అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. రెండు బోనస్‌లు అయితే ఎగ్గొట్టినవ్.. పోయిన యాసంగి బోనస్ రూ.1200 కోట్లు, ఈ యాసంగి బోనస్ రూ. 1000 కోట్లు ఎగ్గొట్టినవ్ అని సీఎం రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. అంతగొడితే నువ్వు బోనస్ ఇచ్చింది రూ.2500 కోట్లు.. కానీ మీరు ఎగగొట్టిన రైతు బంధు విలువ రూ.29,350 కోట్లు అని ధ్వజమెత్తారు. జూపల్లి తెలుసుకో లెక్క. చర్చ పెడదామా, అసెంబ్లీకి వచ్చి మాట్లాడదాం. నువ్వు ఇచ్చిన బోనస కేవలం 3వేల కోట్లు కూడా దాటదు. నువ్వేమైనా తెలిసి మాట్లాడుతున్నవా తెలియక మాట్లాడు తున్నవా.. చిన్న మెదడు ఏమైనా చితికిపోయిందా, నాకైతే అర్థమైతలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలకు ఎక్కువ చేతలకు తక్కువ. ఆయన దగ్గర మూడు శాఖలున్నాయి. విద్యాశాఖ, హోంశాఖ, మున్సిపల్ శాఖ ఈ మూడింటిలో కూడా అట్టర్‌ఫ్లాప్ అయిండని హరీశ్ రావు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులుండి చేసింది గుండుసున్నా. రేవంత్ రెడ్డి మూడు శాఖలు పెట్టుకుని చేసింది కూడా గుండు సున్నా. విద్యాశాఖ మంత్రిగా ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణలో రేవంత్ రెడ్డి ఫెయిల్ అయిపోయిండు. మున్సిపల్ శాఖ, హోంమంత్రిగా ఫెయిల్ అయిండు. కానీ ఒక్క దాంట్లో మాత్రం పాసయ్యిండు. ఢిల్లీకి సంచులు మోసే శాఖలో మాత్రం పాసయ్యిండంటూ ఎద్దేవా చేశారు. సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలు, ఇచ్చిన హామీలు , వాటిపై ఆయన ఎన్నిసార్లు మాట తప్పారో చూపే ప్రత్యేక వీడియోలను స్క్రీన్‌పై ప్లే చేస్తూ హరీష్ రావు కాంగ్రెస్ తీరును ఎండగట్టారు.

# హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు గ్రీన్ సిగ్నల్

ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్, జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. మెట్రో విస్తరణ, నిధుల సమీకరణ, కేంద్ర–రాష్ట్ర ఉమ్మడి భాగస్వామ్యంపై ఈ సమావేశంలో అందరూ ఒక ఏకాభిప్రాయానికి వచ్చారు. మెట్రో ప్రాజెక్టును ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిష్ఠాత్మక ఆర్థిక సలహా సంస్థను కన్‌స్టలెంట్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ ప్రధాన అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇవ్వనుంది. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రో ఫేజ్–1ను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్న నేపథ్యంలో.. దానికి సంబంధించిన అప్పులు, ఈక్విటీ విలువ రుణ సేకరణపై రోడ్ మ్యాప్ తయారు చేస్తుంది. ఫేజ్–2 కింద ప్రతిపాదించిన కారిడార్ల నిర్మాణ వ్యయం ఎంత అవుతుంది నిధుల కోసం ఏయే అంతర్జాతీయ రుణ సంస్థలను ఎంచుకోవాలి అనే అంశాలపై నివేదిక అందిస్తుంది. ఈ కన్‌స్టలెంట్ సంస్థ ఇచ్చే నివేదిక ఆధా



రంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తదుపరి అడుగులు వేస్తాయి. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో ఒక ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కేందప్రభుత్వ ప్రతినిధితో పాటు తెలంగాణ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి సమన్వయ సభ్యులుగా వ్యవహరిస్తారు. కేంద్ర నిబంధనల ప్రకారం డీపీఆర్ లలో మార్పులు చేస్తూ, పనుల అనుమతుల పక్రియను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. ఈ పరిణామంతో హైదరాబాద్ మెట్రో ఫేజ్–2 విస్తరణకు కేంద్ర ఆమోదం లభించడం సులభతరం కానుంది. ఇది హైదరాబాద్ నగర ట్రాఫిక కష్టాలను తీర్చడమే కాక, భవిష్యత్తు ప్రజా రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిలవనుంది. కేంద్రమంత్రి ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు సాగిన ఈ సమావేశంలో.. హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. మెట్రో ప్రాజెక్టుకు అప్పులు, రెండో ఫేజ్‌కు అనుమతులు, నిధులు కావాలని సీఎం రేవంత్ కోరినట్లు సమాచారం. సమావేశంలో సీఎస్ రామకృష్ణ రావు, మెట్రో రైల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు. రెండు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలోనే ఉన్నారు. కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలతో బిజీబిజీగా గడుపుతున్నారు. ఇప్పటికే ఢిల్లీలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు.. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కలిశారు.

# 'ఫీజు'పై ఆర్డర్.. ఆర్డర్

**ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇలా....**

ఇంజినీరింగ్ ప్రవేశాలకు సంబంధించి 10వేల లోపు ర్యాంకు వారికి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు, అలాగే ప్రభుత్వ కళాశాలల్లో చదివిన వారికి పూర్తి రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. బీసీ, జనరల్ కేటగిరీలకు సంబంధించి కళాశాల ఫీజు ఎంత ఉన్నా కేవలం రూ.35వేలు మాత్రమే రీయింబర్స్‌మెంట్ చేస్తుంది. అది కూడా తెలంగాణ స్థానికత, తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.2.50లక్షలు ఉన్న వారికే వర్తిస్తుంది.

**ప్రభుత్వం మదిలో ఏముంది....**

అయితే ఈ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న కాంగ్రెస్ సర్కారు అన్ని వర్గాల వారికి రీయింబర్స్‌మెంట్ పూర్తిస్థాయిలో వర్తింపజేస్తే ప్రభుత్వంపై ఎంత భారం పడుతుంది.. ఒకవేళ ర్యాంకు పరిమితి 20వేలకు పెంచితే ఎన్ని నిధులు అవసరం కానున్నాయి ఆలోచన చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఆయా వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు లెక్కలు వేస్తున్నట్లుగా సమాచారం. ఇదే జరిగితే పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. అలాగే బలహీన వర్గాల ఉన్నత విద్యకు ఆటంకం తొలగిపోనుంది. పథకం లక్ష్యం కూడా నెరవేరే అవకాశం ఉంటుంది.

## రెండు చోట్ల ఎన్యూమరేషన్ పత్రాలు నింపితే నోటీసులు జారీ!

కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ప్రక్రియ ముగిసిన రాష్ట్రాల్లోని వారు ఎన్యూమరేషన్ పత్రాలు అందించి అక్కడ ఓటు నమోదు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్రంలో జూన్ 25 నుంచి ప్రారంభమవుతుంది. మహారాష్ట్ర, కర్ణాటక, దిల్లీలో సర్వే 30వ తేదీ నుంచి మొదలవుతుంది. అయితే వేరే రాష్ట్రాల్లో ఎన్యూమరేషన్ పూర్తి చేసినవారు తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణలో పూర్తి చేసినవారు వేరే రాష్ట్రాల్లో ఎట్టిపరిస్థితుల్లో రెండోసారి నమోదు చేసుకోవద్దని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు.

విచారణ చేశాక చర్యలు తీసుకుంటాం : తెలంగాణలో ఒకే వ్యక్తికి 2 చోట్ల ఓట్లు ఉంటే 'డెమోగ్రఫీ సిమిలర్ ఎంట్రీస్' ద్వారా అధికారులు గుర్తిస్తున్నారు. కానీ తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఓట్లు ఉంటే గుర్తించడానికి ప్రస్తుతానికి ప్రత్యేక సాఫ్ట్‌వేర్ లేదు. దీంతో ఈసీఐ వేరు వేరు రాష్ట్రాల్లో ఓట్లు ఉంటే గుర్తించడానికి ఏఐ సాంకేతికతతో కేంద్రీకృత వ్యవస్థను తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తోంది. సర్వే ప్రక్రియ పూర్తైన తర్వాత కేంద్రం తీసుకొచ్చే ఈ సాంకేతికతో 2 ఓట్లు ఉన్నవారిని గుర్తించి, ఈఆర్వోలు విచారణ చేశాక చర్యలు తీసుకుంటామని అధికారులు అంటున్నారు.

ఒకే రాష్ట్రంలోనే ఎన్యూమరేషన్ పత్రాన్ని నింపాలి : తెలుగు రాష్ట్రాల్లో ఓటర్లుగా నమోదైన ఎంతోమంది 2 రాష్ట్రాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారు. వీటిని కొనసాగించడానికి, తమ ఆస్తుల రక్షణకు తెలుగు రాష్ట్రాల్లో ఎన్యూమరేషన్ పత్రాలను నింపాలని ఆలోచిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని శివారు జిల్లాలకు చెందిన వారు ఉమ్మడి వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో ఓటర్లుగా ఉన్నారు. మహారాష్ట్రకు చెందిన పలువురి పేర్లు ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలో ఉన్నాయి. తెలంగాణ ఓటర్లు కూడా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు సరిహద్దు జిల్లాల్లో జీవనం సాగిస్తున్నారు. వలస కార్మికులది కూడా ఇదే పరిస్థితి. ఇలాంటి వారు చిక్కుల్లో పడకుండా ఒకే రాష్ట్రంలోనే ఎన్యూమరేషన్ పత్రాన్ని నింపాలని అధికారులు సూచనలు చేస్తున్నారు.

ఎవరి ఓటు తొలగించం : ఎస్ఐఆర్ సర్వేపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలంగాణ ప్రధాన ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి చెన్నయ్య తెలిపారు. బీఎల్‌వోలు అందించే ఎన్యూమరేషన్ పత్రం మీద మీకు తెలిసినంత వరకు సమాచారం ఇచ్చి సంతకం పెడితే చాలని, డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌లో మీ పేరు ఉంటుందని అన్నారు. ఆ పత్రంలో ఏమైనా సందేహాలు ఉంటేనే ఈఆర్వో నుంచి నోటీసులు వస్తాయని, అప్పుడు ధ్రువపత్రాలు సమర్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు తుది జాబితాలో ఉంటుందని స్పష్టం చేశారు. <

## రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవం

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కె.టి. థామస్ పద్మవిభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. ప్రవాస భారతీయుడు, ప్రముఖ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ దత్తాత్రేయుడు నోరి పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు. ఝూర్ఖండ్ ముక్తి మోర్చా వ్యవస్థాపకుడు, దివంగత నేత శిబు సోరెన్‌కు ప్రకటించిన పద్మభూషణ్ అవార్డును ఆయన సతీమణి రూపీ సోరెన్ రాష్ట్రపతి నుంచి అందుకున్నారు. కళారంగానికి చేసిన సేవలకు గాను ప్రముఖ మలయాళ నటుడు మమ్ముట్టి, బాలీవుడ్ నేపథ్య గాయని అల్కా యాగ్నిక్‌లు పద్మభూషణ్ అందుకున్నారు. అలాగే, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము 'పద్మశ్రీ' పురస్కారాన్ని అందజేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి పద్మశ్రీ పురస్కారాలను అందుకున్నవారిలో సీనియర్ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ పద్మశ్రీ అవార్డులు అందుకున్నారు. సినీనటుడు R. మాధవన్ పద్మశ్రీ అందుకున్నారు. వీరితోపాటు పలు రంగాలకు చెందిన ప్రముఖులు ఈ పురస్కారాలను అందుకున్నారు. ఇక, శాస్త్రవేత్త చంద్రమౌళి గడ్డమనుగుకు రాష్ట్రపతి ముర్ము పద్మశ్రీ అవార్డు అందజేశారు. డెయిరీ విభాగంలో రామారెడ్డి మామిడికి మరణానంతరం పద్మశ్రీ ప్రకటించగా కుటుంబ సభ్యులు స్వీకరించారు. ప్రసార భారతి మాజీ సీఈఓ, 'డీప్ టెక్ ఫర్ భారత్ ఫౌండేషన్' సహ వ్యవస్థాపకులు శశి శేఖర్ వెంపటి 'పద్మశ్రీ' పురస్కారాన్ని అందుకున్నారు. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 5 పద్మవిభూషణ్‌లతో కలిపి మొత్తం 131 పద్మ అవార్డులను ప్రకటించింది. ఇందులో మే 25న జరిగిన తొలి విడత కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము 65 మందికి పద్మ అవార్డులను ప్రదానం చేశారు. మిగిలిన వారికి ఇవాళ జరిగిన రెండో విడత అవార్డుల కార్యక్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, గజేంద్రసింగ్ షెకావత్ తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్‌లో
## 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'

భారత్‌లో యూఎస్ రాయబారి సెర్గియో గోర్, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంయుక్తంగా ఈ ప్లాక్‌ను ఆవిష్కరించి, ఇరు దేశాల బంధాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లారు. ఈ వేడుకకు పలువురు సీనియర్ దౌత్యవేత్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, వ్యాపార, ఏరోస్పేస్, రక్షణ, సాంకేతిక రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. అమెరికా జాతీయ ఆర్థిక, భద్రతా ప్రాధాన్యతలతో పాటు పారిశ్రామిక రంగంలో తెలంగాణ లీడర్‌షిప్‌ను ఈ సందర్భంగా కొనియాడారు. అమెరికా రాయబారి సెర్గియో గోర్, యూఎస్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్‌తో కలిసి ఇరు దేశాల మధ్య ఉన్న సుదీర్ఘ భాగస్వామ్యాన్ని వేడుకగా జరుపుకున్నారు. హైదరాబాద్ వేదికగా అమెరికా–భారత్ సంబంధాలు మరింత బలోపేతం అవుతున్నాయనడానికి 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' నామకరణమే నిదర్శనమని నేతలు అభిప్రాయపడ్డారు.

**'అమెరికా ఫస్ట్' అంటే ఒంటరిగా ఉండటం కాదు: సెర్గియో గోర్**

హైదరాబాద్ కాన్సులర్ పరిధి ఇరు దేశాల వ్యూహాత్మక సహకారానికి నడిబొడ్డుగా మారిందని యూఎస్ రాయబారి సెర్గియో గోర్ కొనియాడారు. "భారత్–అమెరికా భాగస్వామ్యం ఎంత వేగంగా దూసుకుపోతోందో చూడటానికి హైదరాబాద్ కంటే అద్భుతమైన ఉదాహరణ మరొకటి లేదు. హైటెక్ సిటీ నుంచి ఏరోస్పేస్, రక్షణ రంగాల వరకు ఈ ప్రాంతం సాధిస్తున్న ప్రగతి మా ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త వేగాన్ని ఇస్తోంది" అని ఆయన ప్రశంసించారు.

**ట్రేడ్ అగ్రిమెంట్ గురించి ప్రస్తావిస్తూ..**

"మా తాత్కాలిక వాణిజ్య ఒప్పందం, మిషన్ ఇండియా ద్వారా అమెరికాలోకి 20 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ కొత్త పెట్టుబడులు రాబోతున్నాయి. 'అమెరికా ఫస్ట్' అంటే అమెరికా ఒంటరిగా ఉండటం కాదని మేం నిరూపిస్తున్నాం. డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ పేరు పెట్టడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం మాకు గొప్ప గౌరవాన్ని ఇచ్చింది. ప్రెసిడెంట్ ట్రంప్ ఆశించే బలమైన, గౌరవప్రదమైన భాగస్వామ్యానికి ఈ నిర్ణయం అద్దం పడుతోంది" అని గోర్ కృతజ్ఞతలు తెలిపారు.

**అమెరికాకు బలమైన వంతెన హైదరాబాద్: భట్టి విక్రమార్క**

అమెరికా ప్రజలకు 250వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. యూఎస్–ఇండియా సంబంధాలలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని స్పష్టం చేశారు.

"అమెరికా 250 ఏళ్ల స్వేచ్ఛా ప్రస్థానాన్ని జరుపుకుంటున్న ఈ తరుణంలో, భారత్‌ను అమెరికాతో అనుసంధానించే అత్యంత బలమైన వంతెనలలో ఒకటిగా హైదరాబాద్ నిలుస్తున్నందుకు గర్వపడుతున్నాం" అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

### అద్వానీని కాదని మోదీని ఎంచుకోవడం
## బాధించింది

వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. నా జీవితంలో నేను పోయిన తర్వాత మాట్లాడాల్సిన మాటలను కూడా నా మిత్రులు ఇప్పుడే మాట్లాడారు. నా జీవితంలో జరిగిన వాస్తవ విషయాలను ప్రస్తావించారు.నా సేవలు సమాజానికి తెలియాలంటే ఒక పుస్తకం రాయాలని మిత్రులందరూ పట్టుబట్టారు. ఇందులో అన్ని విషయాలను, నిజాలను మాత్రమే చక్కగా రాసిన మాశర్మకి నా అభినందనలు. చిన్నతనంలో పార్టీ సిద్ధాంతాల గురించి గోడల మీద రాసే అలవాటు ఉండేది. అలా గోడలపై రాసిన నేను, తర్వాతి కాలంలో ఒక అధికార పార్టీకి జాతీయ అధ్యక్షుడిని కావడం నా జీవితంలో ఎంతో సంతృప్తిని ఇచ్చింది. సమాజంలో ప్రజల కోసం నిజాయితీగా సేవ చేసే నాయకులను ప్రజలు ఎప్పటికీ వదులుకోరు అనడానికి నా ఉదయగిరి గెలుపే సజీవ నిదర్శనం.

2014 ఎన్నికల సమయంలో ఆనాడు ఎల్. కే. అద్వానీ నాయకత్వం కాదని, మోదీ నాయకత్వంతో ముందుకు సాగడం వల్లే దేశంలో మూడు సార్లు అధికారంలోకి రాగలిగాం. మహా నాయకుడు అద్వానీకి కొడుకు లాంటి నేను మోదీని ఎంపిక చేయాల్సి రావడం కొంత బాధనిపించినా.. రాజకీయ సమీకరణాల దృష్ట్యా ఆ నిర్ణయం తప్పలేదు. అయోధ్య కరసేవకు వెళ్లి వస్తున్న సమయంలో రైలు ప్రమాదంలో (గోధ్రా ఘటన) 56 మంది కార్యకర్తలు చనిపోయారు. ఆ కఠిన సమయంలో తీసుకున్న అంతర్గత నిర్ణయాలు, సిద్ధాంతపరమైన అంశాలు ఎంతో తృప్తినిచ్చాయి. ప్రస్తుత రాజకీయాల్లో సిద్ధాంతాలను పక్కనబెట్టి పార్టీ పిరాయింపులకు పాల్పడుతున్నారు.అలాంటి వారిపై 10వ షెడ్యూల్ (Anti-Defection Law) లో మార్పులు తీసుకురావాలి. పిరాయింపుదారులపై ఫిర్యాదు చేసిన 3 నెలల లోపే కఠిన చర్యలు తీసుకునేలా చట్టం ఉండాలి.రాజకీయ నాయకులు ఎల్లప్పుడూ సంస్కారవంతమైన భాషను వాడుతూ ప్రజలకు సేవ చేయాలి. రాష్ట్ర అసెంబ్లీలో జుగుప్సాకరంగా బూతులు మాట్లాడే ఒక్క నాయకుడు కూడా ఈసారి ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో గెలుపొందలేదు.

## హర్మూజ్‌లో.. ఒక్కరోజే 1.9 కోట్ల బ్యారెళ్ల చమురు రవాణా: ట్రంప్

ఇక ఇరాన్‌తో ఒప్పందం గురించి ప్రస్తావిస్తూ.. భవిష్యత్తులో అత్యున్నత స్థాయి అణు తనిఖీలకు ఆ దేశం అంగీకరించిందన్నారు.

''నిరసనలు, తప్పుడు ప్రచారాల ద్వారా అమెరికా విజయాన్ని తక్కువ చేసే ప్రయత్నం చేసినప్పటికీ.. భవిష్యత్తులో అత్యున్నత స్థాయిలో అణు తనిఖీలకు ఇరాన్ అంగీకరించింది. అణు నిజాయతీకి ఇది ధీమా కల్పిస్తోంది. ఇందుకు వాళ్లు కట్టుబడి లేకుంటే తదుపరి చర్చలు ఉండవు. దీనితోపాటు ఇరాన్ చేసిన కొన్ని ప్రతిపాదనల ఆధారంగా ఎలాంటి దిగ్బంధనం లేకుండా హర్మూజ్‌ను తెరిచి ఉంచేందుకు నేను అంగీకరించాను. దిగ్బంధనాన్ని తిరిగి ప్రారంభిస్తే నౌకలు ప్రస్తుతం ఉన్నచోటే నిలిచిపోతాయి. కానీ, ప్రస్తుతానికి అలా జరగడం అసాధ్యంగా కనిపిస్తోంది. అమెరికా విడుదల చేసే నిధులతో ఆహారం, వైద్య సామగ్రి వంటి వాటిని మాత్రమే వాళ్లు కొనుగోలు చేయగలరు. అంతేకాదు, వాటిని పూర్తిగా అమెరికా నుంచే కొనాల్సి ఉంటుంది. ఇరాన్‌కు ఇప్పుడివి ఎంతో అవసరమని భావిస్తున్నా. సంప్రదింపులు జరుగుతున్నాయి'' అని ట్రంప్ పేర్కొన్నారు.

## అమెరికా పౌరసత్వం మరింత ఖరీదు..!

పౌరసత్వ దరఖాస్తుల ఫైలింగ్ ఫీజులను 75 శాతం మేర పెంచాలని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ (DHS) ప్రతిపాదించింది. సక్రమ మార్గంలో వచ్చిన వలసదారులు పౌరసత్వానికి దరఖాస్తు చేసుకుంటే.. ప్రాసెసింగ్, వెట్టింగ్ ఖర్చులు భరించాల్సిరావడంతో పాటు ఇప్పటివరకు ఉన్న పలు మినహాయింపులను కూడా కోల్పోనున్నారు. పౌరసత్వ దరఖాస్తు (పేపర్ బేస్డ్) ఫైల్ చేయడానికి ఫీజు 760 డాలర్ల నుంచి 1330 డాలర్లకు పెరగనుంది. ఆన్‌లైన్ దరఖాస్తు విషయానికొస్తే.. 710 డాలర్ల నుంచి 1280 డాలర్లకు ఫీజు పెంపును అధికారులు ప్రతిపాదించారు. ఈ కొత్త ఫీజులు అమల్లోకి వస్తే.. 75 శాతం మేర భారం పడనుంది. ఏదైనా సిటిజన్‌షిప్ అప్లికేషన్ తిరస్కరణకు గురైతే.. దానిని తిరిగి పరిశీలించాలని కోరినా సరే.. ఖర్చుల మోత మోగనుంది. ఆ రుసుము 830 డాలర్ల నుంచి 1475 డాలర్లకు అంటే 645 డాలర్ల మేర పెరగనుంది. ప్రస్తుతం ఈ ప్రతిపాదిత నిబంధనలపై 60 రోజుల పాటు ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నారు.

**ట్రంప్‌తో ఏకాభిప్రాయం లేదు**

అలాగే అమెరికాలో ఆదాయ ఆధారిత మార్గదర్శకాల ప్రకారం.. దరఖాస్తుదారులకు ప్రస్తుతం లభిస్తోన్న మినహాయింపులను తొలగించాలని డీహెచ్ఎస్ ప్రతిపాదించింది. 400 శాతం లేక అంతకంటే తక్కువ ఆదాయం ఉన్న దరఖాస్తుదారులకు రెడ్యూస్‌డ్ ఫీజు ఆప్షన్‌ను తీసేయాలని సూచించింది. ఈ కొత్త రూల్స్ వల్ల సహజంగా పౌరసత్వం పొందడానికి అర్హత ఉన్న శాశ్వత నివాసితులు.. తమకున్న అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## కొత్త పెన్షన్ విధానం రద్దు

**అమరావతి జూన్ 23 (సింగిడి)**

ఏపీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన భేటీలో 80కి పైగా అజెండా అంశాలకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వివిధ ప్రాంతాల్లో పెట్టుబడుల స్థాపనకు పెద్దపీట వేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, రాజధాని అభివృద్ధి, డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో తీసుకున్న దాదాపు రూ.34వేల కోట్ల పెట్టుబడుల స్థాపన ద్వారా 35వేల ఉద్యోగాల కల్పన సంబంధించిన నిర్ణయాలకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఉండవల్లిలో రూ.426 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన, ఏపీ జ్యుడిషియల్ అకాడమి నిర్మాణానికి రూ.139 కోట్ల వ్యయంతో పనులు చేపట్టడం తదితర నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. అమరావతిలో ఫైవ్‌స్టార్ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదనలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖ, తిరుపతి, కర్నూలు, అన్నవరం ప్రాంతాల్లోనూ పర్యాటక ప్రాజెక్టులకు క్యాబినెట్ అంగీకారం తెలిపింది.

# జాతీయ రహదారి 563 నిర్మాణం వేగవంతం చేయాలి

పెండింగ్ అంశాలు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం




**కరీంనగర్, సింగిడి:** కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయా లని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు భారత జాతీయ రహదారి సంస్థ వరంగల్ ప్రాజెక్టు సంచాలకులు భరద్వాజ్, రెవెన్యూ డివిజనల్ అధి కారి మహేశ్వర్ తదితర అధికారు లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ అంశాలను అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువ చ్చారు. వరంగల్ నుండి కరీంనగర్ వరకు సుమారు 89 శాతం పనులు పూర్తయ్యాయని, ఈ ఏడాది జూలై 31 నాటికి నిర్మాణా న్ని పూర్తిచేయా లని లక్ష్యంగా పెట్టు కున్నట్లు ప్రాజెక్టు సంచాలకులు తెలిపారు. మిగిలిన పనులు వేగంగా పూర్తి చేసేందుకు భారత జాతీయ రహదారి సంస్థ మరియు రెవెన్యూ అధికారులు సమన్వయంతో భూసేకరణ తదితర సమస్యలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. కొత్తపల్లి, హుస్నాబాద్ రహదారి పను లపై సమీక్ష కొత్తపల్లి చిగురుమామిడి, హుస్నాబాద్ నాలుగు వరుసల రహదారినిర్మాణ పనుల పురోగతిపై కూడా కలెక్టర్ చిత్రా మిశ్రా రోడ్లు, భవనాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. భూసేకరణ, విద్యుత్ స్తంభాల తొలగింపు, పునర్నిర్మాణం వంటి అంశాలపై రెవెన్యూ, పంచా యతీ, రోడ్లు-భవనాల శాఖ, విద్యుత్ శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని పేర్కొంటూ, ఈ ప్రాజెక్టు పురోగతిని ప్రతి వారం సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. సమా వేశంలో రోడ్లు-భవనాల శాఖ ఈఈ నరసింహాచారి, డీఈ రాజశేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటిని వృధా చేస్తే సహించేది లేదు

ప్రతి నీటి బొట్టును కాపాడాల్సిన బాధ్యత మనదే..
వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి...
మున్సిపల్ సిబ్బంది సమావేశంలో చైర్మన్ ప్రశాంత్ కుమార్...





**జమ్మికుంట,సింగిడి:** జమ్మి కుంటమున్సిపల్ పరిధిలో ప్రతినిత్యం మిషన్ భగీరథ నీటిని అందిస్తున్నామని కొంతమంది ఆ నీటిని వృధా చేస్తున్నారని ఇకపై నీటిని వృధా చేస్తే సహించేది లేదని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ తెలి పారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం లో కమిషనర్ ఎండీ ఆయాజ్ తో కలిసి వార్డు ఆఫీసర్స్, వాటర్ సప్లై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, చాలాచోట్ల తాగడానికి నీరు లేక ప్రజల అవస్థలు పడుతున్నారని జమ్మికుంట పట్టణ ప్రజలు మాత్రం స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీటిని వృధాగా పోనిస్తున్నారని ఈ విషయం మా దృష్టికి వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఇకపై నీటిని వృధా చేస్తే సహించేది లేదని పట్టణ ప్రజలు ఈ విషయంపై సహకరించాలని కోరారు. మీకు మిషన్ భగీరథ నీరు అవసరం ఉన్నంత వరకు వాడుకొని అవసరం లేకుంటే దానికి బిరడ బిగించుకోవాలని అప్పుడే నీటి వృధా ఆగుతుందని తెలిపారు. చాలామంది వారికి అవసరం ఉన్న వరకు వాడుకొని ఆ పైపులు రోడ్డుపై వదిలేస్తున్నారని మరి కొంతమంది వాహనా లను కడుగుతూ నీటిని వృధా చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని తెలి పారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి వృధాను అరికట్టాలని సిబ్బంది అప్రమ త్తంగా ఉంటూ అలాంటి వారిని గుర్తించి వారికి తెలియజేస్తూ పైపులకు దమ్ములు పెట్టాలని తెలి పారు. మున్సిపాలిటీలో ఉన్న మేడ్జ్ విలేజిలైన ఆబాది జమ్మికుంట ధర్మారం రామన్న పల్లె కొత్తపల్లి గ్రామాలలో నీటి ఇతడు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజిరెడ్డి ఏఈ వికాస్ సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ 30వార్డుల వార్డు ఆఫీసర్స్ వాటర్‌సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జంతు జనన నియంత్రణ కేంద్రం పనులు వేగవంతం చేయాలి

కుక్కల కోసం కెనెల్స్‌ను 38 నుంచి 100కు పెంచాలని అధికారులకు ఆదేశాలు: మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, సింగిడి:** కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో బొమ్మకల్‌లో నిర్మాణంలో ఉన్న జంతు జనన నియంత్రణ కేంద్రం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన 5వ డివిజన్ పరిధిలోని బొమ్మకల్ ప్రాంతాన్ని అధికారులతో కలిసి సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. కేంద్రంలో కల్పిస్తున్న వసతి సౌకర్యాలు, జంతు జనన నియంత్రణ శస్త్రచికిత్సలకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి పూర్తి స్థాయి సదుపాయాలతో కేంద్రాన్ని అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రస్తుతం కుక్కల కోసం ఏర్పాటు చేసిన 38 కెనెల్స్‌ను 100కు పెంచేలా చర్యలు తీసుకోవాలని, అదనంగా 62 కెనెల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మేకల వెంకటేష్, బండ రమణారెడ్డి, పశువైద్య అధికారి దుర్గాప్రసాద్ రెడ్డి, ఆరోగ్య అధికారి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి ఎన్నికలపై దర్యాప్తు చేయాలి..

అడిషనల్ కలెక్టర్‌కు బీజేపీ వినతి



**ధర్మపురి, సింగిడి:** ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అడిష నల్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో ఈ వినతి అందజేశారు. ఈ సందర్భంగా గాజు భాస్కర్ మాట్లాడుతూ, ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ చేసినప్పటికీ ఎన్నికల ప్రక్రియలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ఓటర్ లిస్టులో తీవ్ర గందరగోళం ఉందని జనవరి 29న తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌లకు, అలాగే జనవరి 9న జరిగిన లోకల్ బాడీ సమావేశంలో అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోకుండా ఎన్నికలు నిర్వహించారని విమర్శించారు. ఒక వార్డులో ఉండాల్సిన ఓట్లు ఇతర వార్డుల్లో నమోదవడం వంటి లోపాలను పలుమార్లు ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్ర మంత్రివర్యుడు, ధర్మపురి ఎమ్మెల్యే అండదండలతో అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించారు. పోలింగ్ రోజు బ్యాలెట్ బాక్సుల్లో ఉన్న పోలింగ్ స్లిప్పుల్లో ఒకే వ్యక్తి వేసినట్లు అనిపించే ఓట్లు పెద్ద సంఖ్యలో కనిపించాయని, అవి అధికార పార్టీకి అనుకూలంగా ఉన్నాయని కౌంటింగ్ ఏజెంట్లు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఇది ఎన్నికల ప్రక్రియపై తీవ్ర అనుమానాలకు తావిస్తున్నదని అన్నారు. ఈ అంశాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టాలని, అక్రమాలు రుజువైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు తిరుమందాన్ సత్యనారాయణ, సంఘి మాధవ్, బీజేవైఎం నాయకులు మండలజీ సూరజ్, పుదరి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అపర భద్రాద్రి హుండీ ఆదాయం రూ.3,85,202



**జమ్మికుంట, సింగిడి:** అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఆరు నెలల హుండీ లెక్కిం పు సోమవారం నిర్వహించారు. సీతారామచంద్రస్వామి హుండీ ఆదాయం 3,85 202 వచ్చినట్లు ఆలయ చైర్మన్ రామారావు పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు సత్యనారాయణ, కార్యనిర్వహణ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేష్, కిరణ్ ,చిరంజీవి రామ్ రెడ్డి, నగేష్ ,గోపాల్ రెడ్డి కిషన్ రెడ్డి ,మధుకర్ రెడ్డి, రాజేందర్ ,నారాయణరెడ్డి తో పాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులపై తక్షణ చర్యలు తీసుకోండి


మేయర్ కొలగాని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్,సింగిడి:** కరీంనగర్ నగరపాలక సంస్థలో నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యంతో పరిష్కరించాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 24 దరఖాస్తులు అందగా, అందులో ఇంజినీరింగ్ విభాగానికి 3, పట్టణ ప్రణాళిక విభాగానికి 12, ఇందిరమ్మ పథకానికి 1, పారిశుద్ధ్య విభాగానికి 2, ఆదాయ విభాగానికి 6 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనీ మేయర్, కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి పెండింగ్ లేకుండా ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు.. ప్రజలకు మాయమాటలు

వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీలు రెండున్నరేళ్లైనా నెరవేరలేదని ఆరోపణ
బీజేపీ నేత బొంతల కళ్యాణ్ చంద్ర విమర్శ



**కరీంనగర్, సింగిడి:** గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు కాలేదని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, కేంద్ర చలనచిత్ర సెన్సార్ బోర్డు సభ్యుడు బొంతల కళ్యాణ్ చంద్ర విమర్శించారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమ వారం తిమ్మాపూర్ మండల బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రజలకు హామీ ఇచ్చిందని,అయితే రెండున్నరేళ్లు గడిచినా వాటిని అమలు చేయ లేకపోయిందన్నారు. అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిపై దాటవేత ధోరణి అవలం బిస్తోందని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి హామీలు అమలు కాలేదని ఆయన పేర్కొన్నారు. రైతు భరోసా పథకాన్ని కూడా సరైన విధంగా అమలు చేయకుండా రైతులకు అనేక నిబంధనలు విధించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు రూ.15 వేల సహాయం ఇస్తామని చెప్పి దాన్ని రూ.12 వేలకే పరిమితం చేయడం రైతాంగానికి మోసమని విమర్శించారు. యువ వికాస పథకం అమలు కాలేదని, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, అంతర్జాతీయ పాఠశాలల ఏర్పాటు వంటి హామీలు కనిపించడంలేదన్నారు. చేయూత పథకం, పెన్షన్ల పెంపు వంటి హామీలు కూడా నెరవేరలేదని, రూ.4000 పెన్షన్ ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, స్థలం ఉన్నవారికి రూ.5 లక్షలఆర్థిక సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం వంటి హామీలు కూడా అమలు కాలేదన్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని కూడా తూతూ మంత్రంగా అమలు చేస్తున్నారని విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రఅసంతృప్తి పెరుగుతోందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ గ్యారెంటీల అమలుకు బీజేపీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు చింతం శ్రీనివాస్, బూట్ల శ్రీనివాస్,కొయ్యడ శ్రీనివాస్, ఎర్రోజు లక్ష్మణ్, పాశం రాఘవరెడ్డి, బోనాల మోహన్, దురిశెట్టి రమేష్, ఎలుకపెల్లి స్వామి, గొట్టుముక్కల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యం

బాధితుల సమస్యలు స్వయంగా ఆలకించిన కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్,సింగిడి:** సమస్యల పరిష్కారం కోసం ఎంతోదూరం నుంచి వచ్చే ప్రజ లకు అధికారులు అండగా నిలవాలని కలెక్టర్ చిత్రామిశ్రా సూచించారు. ప్రజ ావాణిలో అందేవినతి పత్రాల పరిష్కారానికి అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమ వారం కరీంనగర్ కలెక్టరేట్ సభాగృహంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించి వారి సమస్యలను ఓపికగా విన్నారు. తక్షణమే పరిష్కారం సాధ్యమైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారు లకు సూచించగా, సమయం పట్టే అంశాలపై సంబంధిత శాఖలు అవస రమైన చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. వృద్ధులు, దివ్యాంగుల వద్దకు స్వయం గా వెళ్లి వారి వినతులను స్వీకరించిన కలెక్టర్, వాటిని పరిశీలించి త్వరిత గతిన పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితుల్లో భరోసా నింపుతూ, దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి న్యాయం చేయా లని సూచించారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై మొత్తం 290 వినతి పత్రాలు అందాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, కరీంనగర్ రెవెన్యూ విభాగాధికారి కే. మహేశ్వర్, హుజురాబాద్ రెవెన్యూ విభాగాధికారి రమేష్ బాబు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల అక్రమ వసూళ్లపై కలెక్టర్‌కు ఫిర్యాదు




**జమ్మికుంట,సింగిడి:** జమ్మి కుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు అక్రమ వసూలు చేస్తున్నారంటూ జిల్లా కలెక్టర్కు మొగిలిపాక లక్ష్మణ్ గండి చంద్ర మోహన్లు ఫిర్యాదు చేశారు. కోరపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయిం పులో అక్రమ వసుళ్లపై ఇందిరమ్మ కమిటీ సభ్యులపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ అధికారితో పాటు డిపిఓ కు ఆదేశాలు జారీ చేశారు. వారు మాట్లాడుతూ కోరపల్లి గ్రామానికి కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన లిస్టును సైతం తమకు చూపెట్టడం లేదని అక్రమ వసూళ్లపై తగు చర్యలు తీసుకొని నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలంటూ స్థానికంగా ఉన్న నాయకులు చొరవ తీసుకొని అక్రమ వసూళ్లను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.

## పాల వ్యాన్ బోల్తా.. తప్పిన పెను ప్రమాదం



**హుస్నాబాద్,సింగిడి:** హుస్నా బాద్ మండల పరిధిలోని జిల్లెల్లగడ్డ గ్రామ సమీపంలో సోమ వారం ఉదయం పాల వ్యాన్ బోల్తా పడింది. ఉదయం సమ యంలో బోల్తా పడడంతో పెను ప్రమాదం తప్పింది. పాలవ్యాన్లు ప్రయాణిస్తున్న ఇద్దరికీస్వల్పగాయాలయ్యాయి. హుజురాబాద్ నుండి హుస్నా బాద్‌కి సరఫరా చేసే సమ యంలో ఈ ప్రమా దం చోటుచేసుకుంది. నేషనల్ హైవే పై సరైన సూచికల బోర్డ్స్ లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు స్పందించి ప్రమాద సూచికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# హుస్నాబాద్‌లో పొట్టి శ్రీ రాములు జయంతి



**హుస్నాబాద్, సింగిడి:** అమరజీవి పొట్టి శ్రీ రాములు జయంతి వేడుకలు సోమవారం వాసవిక్లబ్ హుస్నా బాద్ గ్రేటర్,వనితక్లబ్ హుస్నా బాద్‌ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా పలువురు పొట్టిశ్రీరాములు చిత్ర పటానికి పూల మాలలువేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్ పర్సన్ నూక సంపత్ కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షుడు వనపర్తి వంశీ, ప్రధాన కార్యదర్శి కంభంపాటి సందీప్,కోశాధికారి గౌరిశెట్టిరవితేజ,వనిత క్లబ్ అధ్యక్షురాలు చొల్లేటి లత, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి మమత, కోశాధికారి మల్యాల రాధిక తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ ఘన సన్మానం



**మల్లాపూర్, సింగిడి:** ప్రజా పాలన ప్రగతి పాలనలో భాగంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను కొత్త దాంరాజ్ పల్లి గ్రామ సర్పంచ్ ఎగ్యారపు లింబాద్రి సోమవారం సన్మానించారు. గ్రామంలో శుభ్రతను కాపాడేందుకు వారు చేస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. గ్రామ అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమని, వారు నిత్యం గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నారని సర్పంచ్ కొనియాడారు. గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు అందరూ సహకరించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంశీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ బద్దం హరీష్ రెడ్డి, వార్డు సభ్యులు బద్దం రాంచందర్ రెడ్డి, ఎగ్యారపు సంతోష్, మామిడి రాజేందర్, ఇల్లెందుల కాంతయ్య, అందె గంగారాం, కాటిపల్లి ప్రవళిక, పొలాస లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండ..

ఆత్మ కమిటీ చైర్మన్ జంగాపల్లి ఐలయ్య



**హుస్నాబాద్, సింగిడి:** రాష్ట్రంలోని రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 22వ తేదీన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు భరోసానిధులు రైతుల ఖాతాల్లోకి విడుదల చేయాలని నిర్ణయించడం పట్ల అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆత్మ కమిటీ చైర్మన్ జంగాపల్లి ఐలయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతన్న సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎప్పటికీ భరోసాగా ఉంటుందని సాగు నుంచి కోత వరకు అన్ని దశల్లో అండగా నిలుస్తుందని గత ప్రభుత్వం వలె కాకుండా రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రతి హామీని నెరవేరు స్తుంది రైతు భరోసా నిధులు విడు దల ద్వారా వ్యవసాయ రంగానికి భరోసా నివడమేనని రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం నుండి లబ్ధి చేకూరుతుందని. సిద్దిపేట జిల్లా నర్మెట నుండి మొదటి విడతగా 70 లక్షల మంది రైతులకు ఎకరం వరకు 3,590 కోట్ల నిధులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా బదిలీ చేయనున్నారు. మరో 20 రోజులకు 2,650 కోట్ల రూపాయలను మొత్తంగా 1,50 కోట్ల ఎకరాలకు సంబంధించి తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాల్లో జమ కానున్నాయని, ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బ్రాహ్మణులపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం



**ధర్మపురి,సింగిడి:** బ్రాహ్మ ణులపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపిస్తూ తుం గతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామిల్‌పై బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు. ధర్మపురి పట్టణ, మండల బీజేపీ శాఖల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే మందుల సామిల్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఎస్సీ కార్పొరేషన్ పదవి ప్రమాణ స్వీకారం సందర్భంగా వేద ఆశీర్వచనం చేసిన బ్రాహ్మణులపై ఎమ్మెల్యే మందుల సామిల్ అనుచిత పదజాలం ఉపయోగించారని బీజేపీ నాయకులు ఆరోపించారు. వెంటనే ఆయన బ్రాహ్మణ సమాజానికి, హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్, మండల అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి ఓరు గంటి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్ కుమార్, ప్రధాన కార్యదర్శులు కామెర ప్రభాకర్, తిరుమందాన్ సత్యనారాయణ, సంగి మాధవ్, యువ మోర్చా నాయకులు కోడుగంటి కిరణ్, మండలజీ సూరజ్, సోమి శెట్టి శివసాయి, ఆనందాసు నవీన్, అప్పం శ్రీనివాస్, శ్యామ్‌రావు నాగులు, మైదం రాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జి కాసెట్టి హరీష్, పులిశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దారు సలాం మసీద్ కు మైక్ సెట్ అందించిన ఆరో వార్డు కౌన్సిలర్



**జమ్మికుంట, సింగిడి:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆరో వార్డులో ఉన్నటువంటి దారుసాలెం మసీద్ కు వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ మైక్ సెట్ ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలకు అతి పవిత్రమైన పండగ రంజాన్ అని అలాంటి పండుగ సందర్భంగా వారు ప్రార్ధనలు చేసుకోవడానికి నూతన మైక్ సెట్ అందించడం జరిగిందని తెలిపారు. ముస్లింలు రంజాన్ పండగ సందర్భంగా ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్షలు ఉంటారని వారికి అతి పెద్ద పండుగ రంజాన్ ను సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. కులమతాలకు అతీతంగా అందరం కలిసిక ట్టుగా ఉండడం సంతోషంగా ఉందని భవిష్యత్తులో కూడా ఇలాగే ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం మసీదు పెద్దలు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ దంపతులను ఆశీర్వదించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మసీద్ మత పెద్దలు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

# వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

పట్టణ ప్రజలకు మజ్జిగ వితరణ ...



**జమ్మికుంట, సింగిడి:** ప్రత్యేక రాష్ట్ర సాధకుడు ఆర్యవైశ్య ముద్దుబిడ్డఅమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను జమ్మికుంట పట్టణంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ దగ్గర పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన వాసవి క్లబ్ అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్, ప్రధాన కార్యదర్శి రేణిగుంట రాజు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 41 రోజు ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్రాన్ని సాధించిన ఘనత శ్రీరాములు ది అని వారి దీక్ష పట్టుదల మరువలేని వని వారి సేవలు గుర్తు చేస్తూ కొనియాడారు. ఆయన జయంతిని పురస్కరించుకొని పట్టణ ప్రజలకు మజ్జిగ చల్లటి మంచినీళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది .ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్ ప్రధాన కార్యదర్శి రేణికుంట రాజు కోశాధికారి అయితు శ్రీనివాస్ జోన్ చైర్ పర్సన్ అయితు రమేష్ ఐపిసి గంప సురేందర్ జిల్లా గో సేవ కోఆర్డినేటర్ రావికంటి నీలకంఠం జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ అయిత సుధాకర్ వాసవి క్లబ్ సభ్యులు యాదవ్ శ్రీధర్ అల్లాడి వీరన్న గౌరిశెట్టి యుగేందర్ తో పాటు పలువురు వ్యాపారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# జమ్మికుంట మిని లెదర్‌పార్క్‌ను ప్రారంభించండి

లీడ్ క్యాబ్ ఎండికి వినతి పత్రం అందజేసిన సొసైటీ నాయకులు



**జమ్మికుంట, సింగిడి:** జమ్మికుంట మినీ లెదర్ పార్క్ వెంటనే ప్రారంభించాలని మలుపు చర్మకారుల వెల్ఫేర్ సొసైటీ సంఘం గౌరవ అధ్యక్షులు ఆరెపల్లి రాజేందర్ ములుగు రాజు ఆదేశాల మేరకు అధ్యక్షులు రామంచ రాజా రాం కమిటీ సభ్యులతో కలిసి లిడ్ క్యాప్ ఎండి ప్రశాంత్ కుమార్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా వచ్చిన ఎండి ప్రశాంత్ కుమార్ జమ్మికుంట మినీ లెదర్ పార్కును సందర్శించగా చర్మకారుల అభివృద్ధి కొరకు పార్కును వెంటనే ప్రారంభించాలని అందులో ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించి మాస్టర్ ట్రైనర్స్ కు ఉపాధి పొందేలా చూడాలని వినతి పత్రం అందజేశామన్నారు ఎండి ప్రశాంత్ కుమార్ సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రారంభించేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మడిపల్లి రమేష్ జన్నె కొండయ్య గంగారపు శ్యాము చిట్యాల మొగిలి ఈదునూరి సరోజన మడిపల్లి లక్ష్మి మడిపల్లి సమ్మక్క తోపాటు సభ్యులందరూ పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆర్మీ జవాన్ రమేష్ యాదవ్...

బాధితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత...
అభినందించిన గ్రామస్తులు



**జమ్మికుంట, సింగిడి:** వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల శ్రీరామ్‌కు కొంతకాలం క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స కోసం ఇప్పటికే దాదాపు రూ.12 లక్షల వరకు ఖర్చు కావడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. సాధారణ పరిస్థితు ల్లోనే జీవనం సాగించే ఈ కుటుంబానికి వైద్య ఖర్చులు భారంగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట మండలం కొరపెల్లి గ్రామానికి చెందిన ఇండియన్ ఆర్మీ జవాన్ గుండబోయిన రమేష్ యాదవ్ మానవత్వం చాటుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు స్వయంగా వారి ఇంటికి వెళ్లి, నేరెళ్ల శ్రీరామ్‌కు తన వంతుగా రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీరామ్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు. రమేష్ యాదవ్ చూపిన మానవత్వానికి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. కష్టసమయంలో సహాయం చేసి ఆర్మీ జవాన్ గొప్ప మనసు చూపారని ప్రశంసించారు.

# బీరతో ఆరోగ్యం బాగు..


## కంటిచూపు, మధుమేహం వరకు అన్నింటికీ చెక్!



**మధుమేహం నియంత్రణ:**
బీరకాయలో ఉండే కొన్ని ప్రత్యేక పోషకాలు రక్తంలోని చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా 'నేతి బీరకాయ' డయాబెటిస్ రోగులకు ఇన్సులిన్ లాంటి మేలును చేకూరుస్తుంది.

**జీర్ణక్రియ, మలబద్ధకం:**
ఇందులో నీటి శాతం మరియు ఫైబర్ (పీచు) అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. దీర్ఘకాలిక మలబద్ధకంతో బాధపడేవారు బీరకాయను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇది పొట్టలోని మలినాలను క్లీన్ చేసి గ్యాస్ సమస్యలను తగ్గిస్తుంది.

**బరువు తగ్గడం, బెల్లీ ఫ్యాట్:**
బీరకాయలో క్యాలరీలు చాలా తక్కువ. ఇది తిన్న తర్వాత కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తుంది, దీనివల్ల అతిగా తినడం తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే వారు మరియు పొట్ట చుట్టూ ఉన్న కొవ్వును కరిగించుకోవాలనుకునే వారికి ఇది ఒక 'సూపర్ ఫుడ్'.



**కంటి చూపు, గుండె ఆరోగ్యం:**
బీరకాయలో ఉండే బీటా కెరోటిన్ కంటి చూపును మెరుగుపరుస్తుంది. అలాగే, ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. రక్తపోటును నియంత్రించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది.


**చర్మ సౌందర్యం:**
రక్తశుద్ధి చేయడంలో బీరకాయ సహాయపడుతుంది. దీనివల్ల మొటిమలు, మచ్చలు తగ్గి చర్మం కాంతివంతంగా మారుతుంది. లోపలి నుండి శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడం వల్ల చర్మం తాజాగా కనిపిస్తుంది. తక్కువ ధరలో లభించే ఈ బీరకాయను వారంలో కనీసం రెండు సార్లు ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల పైన పేర్కొన్న ఎన్నో ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు.

# సాపేక్షత సిద్ధాంతకర్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

జర్మనీలోని ఉల్మ్ అనే ప్రాంతంలోనే ఒక యూదు కుటుంబంలో హెర్మన్-పౌలిన్ దంపతులకు 14 మార్చి 1879 రోజు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ జన్మించారు. చిన్నతనంలో మాట్లాడడమే కష్టంగా ఉండేది. కుటుంబం పలు ప్రాంతాలకు మారిన తర్వాత పావియా నగరంలో స్థిరపడ్డాడు. చిన్నతనంలో మతపరమైన వ్యక్తిగా మారిన తర్వాత పిల్లల సైన్స్ సీరీస్ పుస్తకాలను చదవడంతో మత విశ్వాసాలకు విరుద్ధంగా శాస్త్రీయ కోణంలో ఆలోచించడం మొదలు పెట్టాడు. 1880లో మునిచ్‌కు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ కుటుంబం మారిన తర్వాత అక్కడే ప్రాథమిక పాఠశాల విద్య చదివారు. స్విట్జర్లాండ్‌లో మాధ్యమిక విద్య, జురిచ్‌లో పాలిటెక్నిక్ పూర్తి చేసాడు.

**సాధారణ సాపేక్షత సిద్ధాంత రూపశిల్పి:**
1905లో జురిచ్ యూనివర్సిటీ నుంచి పి హెచ్‌డి పట్టా అందుకున్నారు. జురిచ్/బెర్న్/చార్లెస్/హంబోల్ట్/లైడెన్/ఆక్స్‌ఫర్డ్ లాంటి పలు యూనివర్సిటీల్లో ప్రొఫెసర్‌గా పని చేస్తూ పరిశోధనలు కొనసాగిస్తూ 1916లో "సాధారణ సాపేక్షత సిద్ధాంతాన్ని" ప్రతిపాదించారు. స్విస్, జర్మన్, అమెరికా పౌరసత్వాలు కలిగిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ చేసిన పరిశోధనా ఫలితాల ఆధారంగా 1921లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారు. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఒక శరణార్థిగా ఇతర శరణార్థుల చేయూతను ఇచ్చారు. జాత్యహంకారాని వ్యతిరేకంగా గళం ఎత్తిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ చిన్నతనంలో ఆలస్యంగా మాట్లాడడం ప్రారంభించారు. ప్రసిద్ధ ఆవిష్కరణలు చేస్తూనే పేటెంట్స్ క్లర్క్‌గా పని చేశారు. మానవత్వ సంక్షోభాల బారినపడిన అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపడానికి "ఐఆర్‌సి (ఇంటర్నేషనల్ రిలీఫ్ అసోసియేషన్)"ను స్థాపించి ప్రపంచ శాంతి స్థాపనకు పునాదులు వేశారు.

**ద్రవ్యరాశి-శక్తి తుల్యతా నియమం, కాంతి విద్యుత్ ప్రభావ ప్రదాత:**



జర్మనీకి చెందిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ భౌతికశాస్త్రంలో ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తగా "సాధారణ సాపేక్షత సిద్ధాంతాన్ని (జనరల్ థియరీ ఆఫ్ రిలెటివిటీ)" ప్రతిపాదించడంతో పాటు "ద్రవ్యరాశి-శక్తి తుల్యతానియమాన్ని (మాస్ ఎనర్జీ ఈక్వివలెన్స్)" లేదా "ఇ = ఎమ్2 సమీకరణం" అందించారు. ఒక తత్వశాస్త్రవేత్తగా కూడా ప్రభావవంతమైన కృషి చేశారు. క్వాంటం థియరీ పరిణామ క్రమంలో అతి ముఖ్యమైన "ఫోటో ఎలెక్ట్రిక్ ఎఫెక్ట్"ను కనిపెట్టి 1916లో నోబెల్ బహుమతిని పొందారు. స్టాటిస్టికల్ మెకానిక్స్, క్వాంటం థియరీ, పార్టికల్ థియరీ, అణువుల చలనాల గూర్చి లోతైన అధ్యయనాలు చేశారు. హిట్లర్ అధికారంలోకి వచ్చాక జర్మనీ వదిలి అమెరికాలోకి బెర్లిన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో ఆచార్యులుగా పని చేసారు. సాధారణ సాపేక్షత సిద్ధాంతంతో పాటు ప్రత్యేక సాపేక్షత సిద్ధాంతం, బ్రౌనియన్ మోషన్ సిద్ధాంతం, ఐన్‌స్టీన్ ఫీల్డ్ సమీకరణం, కాస్మలాజికల్ సిద్ధాంతం, బోస్-ఐన్‌స్టీన్ గణాంకాలు, బోస్-ఐన్‌స్టీన్ కండెన్సేట్, గురుత్వాకర్షణ తరంగం, ఏకీకృత క్షేత్ర సిద్ధాంతం, ఈపిఆర్ పారడాక్స్, సమిష్టి వివరణ లాంటి పలు అంశాలను కనుగొన్నారు.

**30,000 వరకు శాస్త్రీయ పరిశోధనా పత్రాల ప్రతిపాదనలు:**
తన జీవితకాలంలో 300లకు పైగా శాస్త్రీయ పరిశోధనా వ్యాసాలు, 150కి పైగా ఇతర వ్యాసాలను వివిధ అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించి ప్రపంచ భౌతిక శాస్త్రవేత్తలకు దారి దీపంగా నిలిచారు. 2014లో ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ పరిశోధనలకు చెందిన 30,000 శాస్త్రీయ పత్రాలను విడుదల చేయడం కూడా జరగడం మహా అద్భుతం. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ శాస్త్ర పరిజ్ఞానానికి మెచ్చిన అంతర్జాతీయ పౌర శాస్త్ర సమాజం నోబెల్ బహుమతితో పాటు మాక్స్ ప్లాంక్ మెడల్, 20వ శతాబ్దపు ప్రముఖ వ్యక్తి, బర్నార్డ్ మెడల్, మాట్యూచి మెడల్, కోప్లీ మెడల్, రాయల్ ఆస్ట్రనామికల్ సొసైటీ బంగారు పతకం లాంటి అనేక పురస్కారాలను పొందారు.

ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఒక నోబెల్ బహుమతి గ్రహీత మాత్రమే కాదని, ఆయన ఒక ప్రపంచ శాంతి దూతగా నిలిచాడని ఆయన సుసంపన్న జీవితం వివరిస్తున్నది. మితిమీరిన జాతీయతావాదం ఒక శిశు వ్యాధి లాంటిదని, దానితో ప్రమాదమని ప్రచారం చేశారు. అణుశక్తి, ఆయుధాల అవసరం లేదని ప్రపంచ శాంతి పాఠాలను ప్రచారం చేసిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఆధునిక భావాలు నేటి తరం పౌరులకు దారి దీపాలుగా నిలుస్తున్నాయని గమనించారు. ఐన్‌స్టీన్ అద్భుత మేథస్సు నేటి డిజిటల్-ఏఐ యుగానికి కూడా పునాదిగా మారిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఆయన శాస్త్రీయ ఆవిష్కరణలను ఆకళింపు చేసుకుంటూ ముందుకు సాగాలని నేటి యువతను కోరుకుందాం.

- డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ఈజీగా అయిపోయే పాలకూర అట్టు..

## మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్‌కు ఇదే పర్ఫెక్ట్



కావాల్సిన పదార్థాలు : ఒక కట్ట పాలకూర, 2 కప్పులు బియ్యపు పిండి, ఐదు పచ్చిమిర్చి, ఒక టేబుల్ స్పూన్ అల్లం పేస్ట్, అర టీ స్పూన్ జీలకర్ర, రుచికి తగినంతా ఉప్పు, నూనెను వేసుకోవాలి

పాలకూర పేస్ట్: ముందుగా పాలకూరను తీసుకుని నీటితో రెండు మూడు సార్లు కడిగి, ఆ తర్వాత పచ్చిమిర్చి, అల్లాన్ని మిక్సీ జార్‌లో వేసి, నీటిని పోసి మెత్తగా పేస్ట్‌లాగా చేసుకోవాలి.

పిండి కలుపుకోవడం: ఈ పాలకూర పేస్ట్ మిశ్రమాన్ని ముందుగా రెడీ చేసుకుని పక్కన పెట్టుకున్న దోస పిండిలో వీటిని వేసి మిక్స్ అయ్యేలా బాగా కలపాలి. ఇంకా చెప్పాలంటే అవసరమైతే దానిలో ఒక గ్లాస్ నీరు, అర టీ స్పూన్ జీలకర్ర, రుచికి సరిపడా ఉప్పు వేసి దోస పిండి లాగా దీనిని కలిపి రెడీ చేసుకోవాలి.

దోస వేయడం: ఇక ఇప్పుడు స్టవ్ వెలిగించి పెనం పెట్టి, దాని మీద కొద్దిగా ఆయిల్ వేసి, అది వేడయ్యాక ఒక గరిటె పిండిని దాని వేసి దోసలాగా వేసుకోవాలి.



మరి హై మీద కాకుండా మీడియం మంట మీద దానిని ఉంచి దోసను రెండు వైపులా రంగు మారే వరకు కాల్చుకోవాలి. అలా కాల్చిన పాలకూర అట్టును ఒక ప్లేట్ లోకి తీసుకోండి. అంతే, వేడి వేడి పాలకూర అట్టు రెడీ

# పొట్ట కొవ్వును కరిగించే సింపుల్ యోగాసనం..

## ఈజీగా స్లిమ్ అవుతారు పక్కా!

శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వు, ముఖ్యంగా పొట్ట భాగంలో పేరుకుపోయిన అడిపోస్ టిష్యూస్ ఆరోగ్యం, అందం రెండింటికీ చాలా ముఖ్యమైనవి. ఈ భాగంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోవడం వల్ల శరీరాకృతి దెబ్బతినడమే కాకుండా, అనేక ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. జిమ్‌కు వెళ్లకుండా, ఇంట్లోనే సహజంగా స్లిమ్ అవ్వాలనుకునే వారికి ఒక అద్భుతమైన యోగాసనం ఎంతో సహాయపడుతుంది. ఈ యోగాసనం కేవలం కొవ్వును తగ్గించడమే కాకుండా, అంతర్గత అవయవాల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది. అదేలాగో ఇక్కడ చూద్దాం..






**యోగాసనం ప్రయోజనాలు:**

ఈ యోగాసనం క్రమం తప్పకుండా చేయడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి:

1. మెటబాలిజం మెరుగుదల: శరీర జీవక్రియను వేగవంతం చేస్తుంది, తద్వారా కేలరీలు సమర్థవంతంగా బర్న్ అవుతాయి.
2. జీర్ణక్రియ బలోపేతం: జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. ఆహారం సరిగా జీర్ణమై పోషకాలు గ్రహించబడతాయి.
3. కొవ్వు తగ్గింపు: శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వు, ముఖ్యంగా పొట్ట, నడుము, తొడల భాగాల్లో పేరుకున్న ఫ్యాట్ క్రమంగా తగ్గేందుకు సహాయపడుతుంది.
4. కండరాల బలోపేతం: రెక్టస్ అబ్డామినస్, ఎక్స్టర్నల్, ఇంటర్నల్ ఆబ్లిక్ మజల్స్, ట్రాన్స్వర్స్ అబ్డామినస్ మజల్ వంటి కోర్ కండరాలను బలోపేతం చేస్తుంది. ఇది పొట్టకు బిగుతును అందిస్తుంది.
5. ఆరోగ్యం, అందం: పొట్ట భాగం బిగుతుగా మారడం వల్ల లూజ్‌నెస్ తగ్గి, ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, శరీరాకృతి మెరుగుపడుతుంది.



**యోగాసనం చేసే విధానం:**

ఈ యోగాసనం చాలా సులభం, ఇంట్లోనే సురక్షితంగా చేయవచ్చు.


1. ప్రారంభ స్థానం: మొదట వెల్లకిలా పడుకోండి. మీ రెండు కాళ్ళను మడిచి, పాదాలను మీ పిరుదుల దగ్గర సమాంతరంగా ఉంచండి. మెడను మధ్యలో ఉంచి, గడ్డం ఛాతీ వైపుకు ఆనించండి. మీ రెండు చేతులను పైకి నిటారుగా చాపండి.
2. పొట్ట శ్వాస: మీ పొట్ట భాగాన్ని అనుభూతి చెందండి. నిదానంగా ఊపిరి పీలుస్తూ, మీ పొట్ట భాగాన్ని వికసింపజేయండి (పైకి తీసుకురండి). ఊపిరి వదులుతూ, మీ పొట్ట భాగాన్ని లోపలికి లాగండి. ఊపిరి వదులుతూ పొట్టను ఎంత లోపలికి లాగితే అంత మంచిది. ఇది అబ్డామినల్ కేవిటీని విస్తరించి, సంకోచింపజేస్తుంది.
3. ఆసన క్రియ: ఇప్పుడు, ఊపిరి పీలుస్తూ, మీ చేతులు, మెడ, పై వెన్నుపూస భాగాన్ని మ్యాట్ నుండి పైకి లేపండి. ఈ స్థితిలో నాలుగు సెకన్ల పాటు శ్వాసను లోపలే పట్టుకొని ఉండండి. మీ చేతులు మోకాళ్ళ దగ్గరికి రావాలి. మెడ, భుజ కండరాలు, వెన్నుముక పై భాగము మ్యాట్ నుంచి మీదకు లేవాలి.
4. తిరిగి రావడం: నాలుగు సెకన్ల తర్వాత, నిదానంగా ఊపిరి వదులుతూ తిరిగి వెనుకకు పడుకోండి. మెడ భాగంలో ఎటువంటి జర్క్ రాకుండా జాగ్రత్త పడాలి. నెమ్మదిగా, నియంత్రిత కదలికతో పైకి లేచి, తిరిగి కిందకు రావాలి.
5. మళ్లీ ట్రై చేయండి: ఈ కదలికలను 10 నుండి 15 సార్లు అదే విధంగా చేయండి.
6. చివరగా : ఆసనం పూర్తయిన తర్వాత, నిదానంగా కుడి వైపుకు తిరిగి, కూర్చుని విశ్రాంతి తీసుకోండి. దీనివల్ల జీర్ణాంగాలు సహా మంచి మూమెంట్ పొందుతాయి.

ఈ సులభమైన యోగాసనం ద్వారా మీ పొట్ట కండరాలకు బలం చేకూరుతుంది. కోర్ మజల్స్ బలోపేతం కావడంతో పాటు, రెక్టస్ అబ్డామినస్ మజల్ కు మంచి బిగుత్వం వస్తుంది. దీనివల్ల పొట్ట భాగంలో వదులుతనం తగ్గి, ఆరోగ్యంతో పాటు అందం కూడా మెరుగుపడుతుంది. క్రమం తప్పకుండా సాధన చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలను పొందవచ్చు



# అడోబ్ సీఈఓ పదవి నుంచి వైదొలగనున్న శంతను నారాయణ్



అమెరికాకు చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ అడోబ్‌లో నాయకత్వ మార్పు జరగనుంది. దాదాపు రెండు దశాబ్దాలుగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా కొనసాగుతోన్న శంతను నారాయణ్ ఆ పదవి నుంచి దిగిపోనున్నారు. ఈ మేరకు కంపెనీ (గూసీఎవ) తాజాగా ఓ ప్రకటన చేసింది. తదుపరి సీఈఓ ఎంపిక పూర్తయిన తర్వాత శంతను ఆ బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు పేర్కొంది. అయితే, బోర్డు ఛైర్మన్‌గా ఆయన కొనసాగుతారని తెలిపింది.

అయితే, ఈ మార్పునకు గల కారణాన్ని మాత్రం కంపెనీ గానీ.. శంతను నారాయణ్ గానీ వెల్లడించలేదు. "సీఈవో బాధ్యతల నుంచి మారాలనుకుంటున్న నా నిర్ణయాన్ని బోర్డుకు తెలియజేశాను. దానికి బోర్డు అంగీకరించింది. ఇది గుడ్‌బై ఎంతమాత్రం కాదు. బోర్డు ఛైర్మన్‌గా కంపెనీ కోసం శ్రమిస్తూనే ఉంటా" అని ఉద్యోగులకు రాసిన మెయిల్‌లో శంతను పేర్కొన్నారు. మరోవైపు, అడోబ్ తదుపరి సీఈఓ ఎంపిక కోసం బోర్డు ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసింది.

**అమెరికా తయారీకి చేటు చేస్తున్నాయా?**

భారత్‌కు చెందిన 62 ఏళ్ల శంతను నారాయణ్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. కాలిఫోర్నియా యూనివర్సిటీలో ఎంబీఏ చదివారు. తొలుత సిలికాన్ గ్రాఫిక్స్, యాపిల్‌లో కొంతకాలం పనిచేసిన ఆయన.. 1998లో అడోబ్‌లో జనరల్ మేనేజర్‌గా చేశారు. 2007లో కంపెనీ సీఈఓగా బాధ్యతలు అందుకున్నారు. ఆయన నాయకత్వంలో కంపెనీ రికార్డు రెవెన్యూను సాధించింది. క్రియేటివ్, డిజిటల్ మీడియా సాఫ్ట్‌వేర్‌లో ప్రత్యేక స్థానం సాధించింది. బిజినెస్ రంగంలో శంతను అందించిన సేవలకు గానూ.. భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.

# బేర్‌మన్న సూచీలు..

## ఇన్వెస్టర్ల జేబులకు మరో 10లక్షల కోట్లు చిల్లు






ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు, చమురు ధరలు పెరుగుదల, ఎఫ్‌ఐఐల విక్రయాలు వంటివి సూచీలపై తీవ్ర ప్రభావం చూపాయి. దీంతో సూచీలు వరుసగా మూడోరోజూ భారీ నష్టాలు చవిచూశాయి. సెన్సెక్స్ ఓ దశలో 1500 పాయింట్లు నష్టపోయింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.10 లక్షల కోట్లు క్షీణించి రూ.429 లక్షల కోట్లకు చేరింది.

అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 75,444.22 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,034.42) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 74,454.60 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1470.50 పాయింట్ల నష్టంతో 74,563.92 వద్ద ముగిసింది. నిఫ్టీ 488 పాయింట్ల నష్టంతో 23,151 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 92.45గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో హిందుస్థాన్ యూనిలీవర్, భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ నష్టాల్లో ముగిశాయి. ఎల్‌అండ్‌టీ, టాటా స్టీల్, ఎస్‌బీఐ, బీఈఎల్, మారుతీ సుజుకీ స్టాక్స్ ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100.61 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5091 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**కారణాలు ఇవే..**

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు కొనసాగుతున్నాయి. ఖమేనీ మరణంతో ఎంతోకాలం కొనసాగదనుకున్న ఈ పోరు.. ప్రాంతీయ యుద్ధంగా విస్తరించడమే కాకుండా రెండు వారాలు కూడా పూర్తి చేసుకుంటుండడం ప్రతికూల ప్రభావం చూపింది. తగ్గినట్లే తగ్గిన చమురు ధర మళ్లీ 100 డాలర్ల మార్కును దాటింది. చమురు రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధిని ప్రత్యర్థులపై 'ఒత్తిడి తెచ్చే సాధనం'గా మొజ్తాబా పేర్కొన్నారు. యుద్ధం ముగిసే వరకు దీని మూసివేత కొనసాగుతుందని ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ పేర్కొనడంతో చమురు ధరలు మళ్లీ భగ్గుమన్నాయి. చమురు ధరలు పెరగడం మన రూపాయి విలువపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. దిగుమతుల బిల్లు పెరగడంతో రూపాయిపై ఒత్తిడి పెరుగుతోంది. దీంతో రూపాయి ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరింది.
మరోవైపు అమెరికాలో రెండేళ్ల కాలవ్యవధి కలిగిన బాండ్లపై రాబడులు ఆరు నెలల గరిష్ఠ స్థాయికి చేరాయి. 10 ఏళ్ల బాండ్ ఈల్డ్ కూడా భారీగా పెరిగాయి. అమెరికాలో బాండ్లపై రాబడులు పెరిగితే మనలాంటి వర్ధమాన దేశాల స్టాక్ మార్కెట్‌లకు నిధుల ప్రవాహం తగ్గుతుంది. దేశీయంగా ఎఫ్‌ఐఐల అమ్మకాలు కొనసాగుతున్నాయి. వరుసగా 10 రోజైన గురువారం కూడా రూ.7050 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించడం ప్రతికూల ప్రభావం చూపింది. గడిచిన 10 ట్రేడింగ్ సెషన్లలో రూ.57వేల కోట్ల షేర్లను ఎఫ్‌ఐఐలు విక్రయించడం గమనార్హం.

ప్రభాతనవ
సింగిడి
SINGIDI తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం
24-6-2026

## ఆరు సంవత్సరాల నిర్లక్ష్యానికి ముగింపు మళ్లీ పనిచేసిన చేతిపంపు

### మామిండ్ల వీరయ్యపల్లె 5వ వార్డులో తాగునీటి సమస్యకు ఉపశమనం
### సర్పంచ్ ఏడాకుల సరోజన సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో మరమ్మతులు



**నల్లబెల్లి, సింగిడి:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మామిండ్ల వీరయ్యపల్లె, గ్రామపంచాయతీ పరిధిలోని ఐదవ వార్డులో యారాలింగారెడ్డి ఇంటి ముందు ఉన్న చేతిపంపు బోరు గత ఆరు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉండడంతో ఆ ప్రాంత ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటూ వచ్చారు. వేసవి కాలంలో నీటి కొరత మరింత పెరగడంతో గ్రామస్తులు దూర ప్రాంతాలకు వెళ్లి నీటిని తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది.గ్రామ ప్రజల సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ ఏడాకుల సరోజన సంపత్ రెడ్డి వెంటనే స్పందించి చేతిపంపు మరమ్మత్తులకు చర్యలు తీసుకున్నారు. సంబంధిత సిబ్బంది సహకారంతో బోరులో ఉన్న లోపాలను పరిశీలించి, పాడైన భాగాలను మార్చి అవసరమైన మరమ్మత్తులు చేపట్టారు. దీని ఫలితంగా గత ఆరు సంవత్సరాలుగా పనిచేయని చేతిపంపు మళ్లీ సక్రమంగా పనిచేయడం ప్రారంభించింది. చేతిపంపు తిరిగి పనిచేయడం ప్రారంభించడంతో ఐదవ వార్డు ప్రజలకు తాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారమైంది. స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్ ఏడాకుల సరోజన సంపత్ రెడ్డి చేసిన ప్రయత్నాలను ప్రశంసించారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి గ్రామపంచాయతీ కృషి కొనసాగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు.

### పార్టీ పేరుతో గ్రామాభివృద్ధిని
## అడ్డుకుంటుండ్లు...

- కేంద్ర ప్రభుత్వ నిధులను ఎందుకు కేటాయించరు
- ఈజీఎస్ పనులు జరిగే ప్రతి ఊరికి నిధులువ్వాల్సిందే
- సమస్యల పరిష్కారానికే సర్పంచ్‌ల ఫోరం ఏర్పాటు
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మల్హర్,సింగిడి:** పార్టీ పేరుతో గ్రామాల అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం, పాలకులు అడ్డకుంటున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని రాజగృహలో మంథని, కాటారం డివిజన్ పరిధిలోని గ్రామ సర్పంచ్‌ల ఫోరంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరీ చేసిందని, నిధుల కేటాయింపులో ప్రభుత్వం కొన్ని గ్రామపంచాయతీలపై వివక్ష చూపిందన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు పర్చిన సర్పంచ్‌లు గెలిచిన కొన్ని గ్రామాలకు ఒక్క రూపాయి కేటాయిం చకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఉపాధి హామీ పథకం పనులు ఏ గ్రామంలో జరిగితే ఈ పథకం ద్వారా ఆగ్రామానికి నిదులు కేటాయిం చాల్సి ఉంటుందని, కానీ కేంద్రం నిధులు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పార్టీల పేరుతో వివక్ష చూపుతోందని ఆయన ఆరోపించారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని చెప్పుతున్న క్రమంలో ఆ గ్రామాలకు నిధులు కేటా యించకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసమే సర్పంచ్‌ల ఫోరం ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడ ఏ సర్పంచ్‌కు సమస్య వచ్చినా ఫోరం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందు మంథని, కాటారం డివిజన్ సర్పంచ్‌ల ఫోరంను ఏర్పాటు చేశారు. మంథని డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడిగా లక్కారం సర్పంచ్ అత్తె చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా విలోచవరం సర్పంచ్ కొండ ప్రేమలత. కాటారం డివిజన్ బి ఆర్ఎస్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కాటారం సర్పంచ్ పంతగాని సడవలి, ప్రధాన కార్యదర్శిగా దుబ్బపేట సర్పంచ్ భూక్య రవీందర్ నాయక్. ఉపాధ్యక్షుడిగా స్థంభంపల్లి పీపీ సర్పంచ్ జంగిడి కీర్తన,లను నియమించారు..

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం
### -శాసనసభ్యులు కాలే యాదయ్య



**చేవెళ్ల, సింగిడి:** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల నియోజ కవర్గం షాబాద్ మండలంలో గ్రామ అభివృద్ధి కోసం చేపట్టిన సీసీ రోడ్డు పనులకు చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. హైతాబాద్ గ్రామంలో రూ.20 లక్షల నిధులతో, చందనవెల్లి గ్రామంలో రూ.20 లక్షల నిధులతో, సోలి పేట గ్రామంలో రూ.40 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థా పన చేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు సీనియర్ నాయకులు,గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా' పంపిణీ
### ముస్లిం సోదరులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
### అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప



**గద్వాల ప్రతినిధి, సింగిడి:** ముస్లిం సోదరులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ దుర్గ పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని మాసూమ్ పీర్ దర్గా దగ్గర రాష్ట్ర ఓబీసీ కార్యదర్శి మాస్టర్ షేక్షావలి ఆచారి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దిలేటితో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉండే ఆర్థికంగా బలహీన వర్గాల ముస్లిం కుటుంబాలకు సహాయంగా ఈ కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఫర్వీన్ తబస్సుమ్ మహబూబ్ పాషా, సంతోషమ్మ మైనర్ బాబు, రాధాకృష్ణ, మాజీ కౌన్సిలర్ రాజు నారాయణ మరియు 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఖాజా ముస్లిం మత పెద్దలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సాంప్రదాయాలను భావితరాలకు అందించి స్ఫూర్తి నింపాలి
### -మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి







**వనపర్తి ప్రతినిధి, సింగిడి:** సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించి స్ఫూర్తిని నింపాలని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఉగాది పండుగ సందర్భంగా సాహితీకళావేదిక ఆధ్వర్యంలో పరాభవ నామ ఉగాది కవి సమ్మేళనం వనపర్తి జిల్లాకేంద్రంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగాపాల్గొని స్ఫూర్తివంతమైన సందేశాన్ని అందించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనచేసిన ఆయన నవతరం కవులు, సాహితీవేత్తలు వినిపించిన కవితలను ఆలకించి వారినిసన్మానించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ శ్రీ పరాభవ నామసంవత్సరం ప్రజల జీవితాలలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యలు తీసుకురావాలని కోరారు. యుగానికి ఆదిగా నాంది పలుకుతున్న ఉగాదికి స్వాగతం పలుకుతూ పరాభవ నామ సంవత్సరంలో ప్రజలకు విజయాలు కలగాలని ఆకాంక్షించారు. సాహిత్యములో గాంభీర్యం, పట్టు ఉన్న కవితలు ప్రశంసనీయమని,ప్రజలకు సరళమైన భాషలో కవిత్వం చెప్పడం నైపుణ్యంతో కూడుకున్నదని ఆయనగుర్తు చేశారు. భాష అభివృద్ధి, సంస్కృత, సంప్రదాయాలు భావితరాలకు అందించేబాధ్యత నవ కవులదని,ఆచార వ్యవహారాలు, జీవించే శైలిలను పండుగలు తెలియజేస్తాయని చెప్పారు. పండుగలు, జాతరలు ప్రజల్లో విజ్ఞాన్ని పెంచుతాయని, వ్యవసాయ పనులు ప్రారంభంఅయ్యేందుకు ఉగాది పండుగ శుభసూచకమని అన్నారు. పండుగలు ప్రజల జీవన శైలితోముడిపడి ఉన్నాయని, వ్యవసాయాన్ని తపస్సులా, యజ్ఞంలా స్వీకరించి భావితరాలకు ఆదరించేలా కవితలుఉండాలని నా భావన అని పేర్కొన్నారు. మనిషి ఏకాకిగా ఉండడానికిఇష్టపడుతున్నాడని, ఇది ప్రజలలో ఐక్యమత్యానికి, అనుబంధాలకు ప్రమాదమని వివరించారు. మేధావులు, కవులు, సాహితీవేత్తలు ప్రపంచ శాంతి కోరుకునేవిధంగా ప్రజలను ప్రభావితం చేస్తూ కవితలు రావాలని సూచించారు. ఈకార్యక్రమంలో వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, నాగన్నయాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, హేమంత్, చిట్యాల రాము, కుమార్, మంద రాము,ముద్దుసార్, ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్, సాహితీ కళా వేదికఅధ్యక్షులు పలుస శంకర్ గౌడ్, నారాయణ రెడ్డి, డాక్టర్ వీరయ్య, సత్తార్,ఖాజా మైనుద్దీన్, బైరోజు చంద్రశేఖర్, కవులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

### గ్రామంలో అవగాహన సదస్సు ఎస్సై శ్యాం పటేల్



**చెన్నూర్, సింగిడి:** చెన్నూరు మండలంలోని లంబాడి పల్లె గ్రామంలో ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా గుడుంబా, గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనపై సంయు క్తంగా అవగాహన సదస్సు నిర్వహించిన చెన్నూర్ పోలీసులు మరియు ఎక్సైజ్ అధికారులు రేపటి ఆరోగ్యవంతమైన సమాజా నికై గుడుంబా, మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని గ్రామస్తులకు సూచించిన ఎక్సైజ్ సీఐ హరి, చెన్నూర్ ఎస్సై శ్యామ్ పటేల్ పోలీస్ సిబ్బంది ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా సంక్షేమ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన దివ్యాంగులు



**నిర్మల్ ప్రతినిధి సింగిడి:** నిర్మల్ జిల్లా సంక్షేమ రెగ్యులర్ అధికారిగా గాజుల వినూత్న ఇటీవల నియామకమయ్యారు. ఈ సందర్భంగా స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం తరుపున సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలు తెలుపుకున్నారు. ఈ నేపథ్యంలో మేడం సహానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారం అయ్యేవిధంగా చూస్తామని హామీయిచ్చారు. ఇందులో సీనియర్ అసిస్టెంట్ రవి కాంత్, జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ, సత్యనారాయణ, రాజన్న,ఇసాక్ అహ్మద్ తదితరులు ఉన్నారు.


## ఏడాది గడిచినా తారు లేని రహదారి

### కంకర పోసి వదిలి వేసిన అధికారులు
### వర్షాకాలంలో ప్రత్యామ్నాయ మార్గంగా ఈ రహదారి
### విద్యార్థులు, ఉద్యోగులు నిత్యం ప్రయాణించే మార్గం
### త్వరిగా తారు వేసి రహదారి పూర్తి చేయాలన్న డిమాండ్




**కోదాడ,సింగిడి:** అధికారులు హామీ ఇచ్చారు, రహదారి నిర్మిస్తామన్నారు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పనులు కూడా మొదలు పెట్టేందుకు సిద్ధమయ్యారు. రోడ్డును చదును చేశారు. కంకర పోశారు. కానీ రోడ్డు నిర్మాణం మాత్రం పూర్తికాలేదు. ఏడాదికాలంగా ఇదే పరిస్థితి.... స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులను రోడ్డు నిర్మాణం గురించి అడిగితే వారు మౌనం ప్రదర్శిస్తున్నారు.. దీంతో సమస్య మారింది.. వివరాలలోకి వెళితే....ఖమ్మం పీడబ్ల్యూడీ రోడ్డు నుండి బొజ్జగూడెం తండా, అజ్మీర తండా, అనంతగిరి మండల కేంద్రం మీదుగా పాలేరు వరకు వెళ్లే ప్రధాన రహదారిని గత ఏడాది కంకర పోసి తారు వేయకుండా వదిలేయడంతో వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి ద్వారా బొజ్జగూడెం తండా, అజ్మీర తండా తదితర గ్రామాల ప్రజలు అనంతగిరి మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. అలాగే కోదాడ పట్టణానికి వెళ్లే వారికి కూడా ఇది ముఖ్యమైన మార్గంగా ఉంది. అయితే తారు వేయకపోవడంతో రహదారి పూర్తిగా దుమ్ముతో నిండిపోయి, గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రత్యేకంగా వర్షాకాలంలో కోదాడ చెరువు అలుగు పోసినప్పుడు కోదాడ నుండి అనంతగిరి మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి మూసుకుపోయే పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు ఈ రహదారినే ప్రత్యామ్నాయ మార్గంగా వాహనదారులు ఉపయోగించాల్సి వస్తుంది. ఈ మార్గంలో రోజూ అనురాగ్ కళాశాల విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు కూడా ప్రయాణిస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో రహదారి పూర్తికాకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి ప్రాముఖ్యతను గుర్తించి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వేసవి కాలంలో తారు వేయించి రోడ్డును పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఈ రహదారి పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి పరిధిలో కాకుండా ట్రైబల్ పరిధిలో ఉండడంతోనే రహదారి నిర్మాణం ఆలస్యం అవుతుందని తెలుస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**బొజ్జగూడెం తండా మాజీ గ్రామ ఉపసర్పంచ్ హరిప్రసాద్...**



రహదారి గత ఏడాది కాలంగా కంకర పోసి వది లివేసారు. దీంతో వాహనదారులు నిత్యం సమస్యలు ఎదుర్కొంటు న్నారు. ఈ రహదారి నిర్మాణం అయితే, అనేక గ్రామాల ప్రజలకు సౌకర్యం కలుగుతుంది. ఇదే విషయమై అనేకసార్లు అధికారులను అడిగిన పట్టించుకోవటం లేదు. అధికారులు వెంటనే స్పందించి రహదారి నిర్మాణం చేపట్టాలి.

## కాగజ్‌నగర్‌లో సహజ వ్యవసాయంపై రైతులకు ప్రత్యేక శిక్షణ





**కాగజ్‌నగర్, సింగిడి:** భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించడానికి ప్రతి రైతు సహజ వ్యవసాయ పద్ధతులను అలవాటు చేసుకోవాలని ఆత్మ చైర్మన్ తల్లపల్లి రామారావు పిలుపునిచ్చారు సోమవారం కాగజ్‌నగర్ మండల కేంద్రంలో నిర్వహించిన సహజ వ్యవసాయ శిక్షణ కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రకృతి సిద్ధమైన రసాయన ఎరువుల మితిమీరిన వినియోగం వల్ల భూమి నిస్సారమవుతోందని రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు స్వయంగా తయారు చేసుకునే జీవామృతం, నిమ్ ఆయిల్ పశువుల ఎరువు వంటి సహజ పదార్థాలను ఉపయోగించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల పండే పంటలు ఆరోగ్యకరంగా ఉండటమే కాకుండా పర్యావరణానికి కూడా మేలు చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫామ్ మెకనైజేషన్ పథకం కింద ఎంపికైన లబ్దిదారులకు వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. ఆధునిక పరికరాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ పనులను సులభతరం చేసుకోవాలని, తద్వారా సాగు వ్యయాన్ని తగ్గించుకోవాలని రైతులకు సూచించారుపాల్గొన్న అధికారులు ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మనోహర్ ఆత్మ డైరెక్టర్లు కాగజ్ నగర్ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ వ్యవసాయ విస్తరణ అధికారులు ఆత్మ సిబ్బంది మరియు వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు సహజ వ్యవసాయంపై నిరంతరం అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు

## దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు




### బండ కిట్టు ఉదారత

**చేవెళ్ల,సింగిడి:** వేసవి ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, బాటసారులు ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి నాగర్ గూడ సర్పంచ్ బండా స్వరూప మహేందర్ గౌడ్ కుమారుడు బండ శ్రీకాంత్ (కిట్టు) సొంత నిధులతో చలివేంద్రం ఏర్పాటు చేసారు.. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ గ్రామ బస్టాండు లో ప్రయాణికులు బాటసారులు కొరకు, బిఎంఎస్ డెవలపర్స్ ఆధ్వర్యంలోచలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని నాగర్ కూడా సర్పంచ్ బండ సరూప మహేందర్ గౌడ్ రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేసవి ఎండ తీవ్రతతో పెరుగు తున్న నేపథ్యంలో, ప్రజలకు ప్రయాణికులకు బాటసారు లకు దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు.. నిత్యం ఇతర ప్రాంతాల నుంచి ఎంతోమంది ప్రయాణికులు నాగర్ కూడా ప్రాంతానికి వస్తూ వెళుంటారని, వారిని దాహార్తిని తీర్చడానికి, చలివేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో. నాగర్ గూడ గ్రామ వార్డ్ మెంబర్ మహిపాల్ అప్సర్, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి వడ్డే జంగయ్య, గుట్టల కృష్ణ, పరమేశ్వర్ ముక్తార్ బాయ్, లింగమూర్తి పవన్ రెడ్డి యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



## కూరగాయల పంటల సాగు విస్తీర్ణం పెంచాలి
### కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి,సింగిడి:** నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని తన చాంబర్లో సోమవారం పలువురు రైతులకు, ఉచిత ఐదు రకాల కూరగాయల విత్తనాలు గల కిట్ లను అందించారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రైతులు కూరగాయల సాగును పెంచేలా కృషి చేయాలని అన్నారు. ఐదు రకాల కూరగాయల విత్తనాలు గల కిట్ ల ద్వారా రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. ఈ విత్తనాల ద్వారా నాణ్యమైన కూరగాయలు ఉత్పత్తి అవుతాయని పేర్కొన్నారు. రైతులందరూ ఈ విత్తనాలను సాగు చేసేలా దృష్టి సారించాలని సూచించారు. ఉద్యానవన పంటల అధికారుల మండలాలలో ఈ విత్తనాల కిట్లు పంపిణీ చేయబడతాయని వివరించారు. ఈ విత్తనాలు అర ఎకరంలో సాగు చేయడానికి సరిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన పంటల అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### వేం నరేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేత



**మంచిర్యాల, సింగిడి:** తెలంగాణ నుంచి ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేగల ప్రవీణ్ కుమార్ బ్రాంచ్ సెక్రటరీ నక్క సుమన్ మరియు దరిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### పాత నేరస్తులకు వారెంట్ జారీ ఇద్దరు అరెస్ట్



**చెన్నూరు, సింగిడి:** కోటపల్లి పోలీస్ స్టేషన్లో ఒక కేసులో నిందితులుగా ఉన్నా ఇద్దరు కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతున్న నిందితులు అరెస్ట్ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసిన చెన్నూర్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ రిమాండ్‌కు తరలించిన కోటపల్లి పోలీసులు కోటపల్లి ఎస్ ఐ రాజశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నమోదైన ఒక కేసులో కోర్టువాయిదాలకు హాజరు కాకుండా ఇద్దరు తప్పించుకుని తిరుగుతున్న నిందితులను కోటపల్లి పోలీసులు అరెస్ట్ చేసి గౌరవ న్యాయస్థానంలో హాజరు పరచిన అనంతరం గౌరవ న్యాయస్థానం రిమాండ్ విధించిందని కోటపల్లి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు...

### సామ్రాజ్యవాద అమెరికా చర్యలు
## ప్రతి ఒక్కరు ఖండించాలి
### సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు




**అమరచింత, సింగిడి:** ప్రపంచ సామ్రాజ్యవాద అమెరికా తీరును నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో అమరచింత పట్టణంలోని పి ఐ జెండా కట్ట వద్ద ఆ పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని దేశాలు ఆయా రాజ్యాంగం అనుసరించి అధ్యక్షులను ఎన్నుకుంటాయని ఇది గిట్టని అమెరికా దేశాలపై దాడులు చేస్తూ ఆ దేశ అధ్యక్షులను చంపడాన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మోడీ తీసుకున్న నిర్ణయాల వల్ల ఆర్థిక విధానాలు చిన్న భిన్నమవుతున్నాయని ఆరోపించారు. ప్రపంచ దేశాలపై ఎగుమతుల దిగుమతుల సుంకాలను విధిస్తూ ఆ దేశాల ఆర్థిక పరిస్థితిని అతలాకుతలం చేస్తున్న అమెరికా దుచర్యలను మానవతావాదులు ఖండించాలని అన్నారు. యుద్ధం వల్ల నిత్యవసర సరుకుల ధరలు ఒకటికి రెండింతలు అమాంతం పెరిగిపోయి కార్మికులు కర్షకులు రైతులు వ్యవసాయ కార్మికులకు వచ్చే వేతనాలు ఏ మూలకు సరిపోవని అన్నారు. యుద్ధం వల్ల అనేకమంది చనిపోగా భారతదేశం కి చెందిన ఐదు మందిని చనిపోయారని ఈ ప్రపంచ శాంతికి విగాథం కలిగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం. మోడీకి మిత్రుడు అని చెప్పుకుంటున్న ట్రంపు మన దేశంపై ఎగుమతులు దిగుమతులపై సుంకాలు వేశారని ఇది మోడీకి తెలిసిన విషయమే అయినప్పటికీ మోడీ డోనాల్డ్ ట్రంప్ కు మోకరిల్లాడని ఆరోపించారు. సమస్యలను కలిసి పరిష్కరించుకోవాలని దానికి విరుద్ధంగా ఆయా దేశాల అధ్యక్షులను చంపడాన్ని సిపిఐ తీవ్రంగా. యుద్ధం వద్దని ప్రపంచ శాంతి వర్ధిల్లాలని యుద్ధం ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల అధ్యక్షులు అబ్రహం, నాయకులు శ్యాంసుందర్ భాస్కర్ లక్ష్మీనారాయణ సౌలు తోపాటు సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 17 నుంచి విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ

**గద్వాల బ్యూరో సింగిడి:** తెలంగాణలోని క్రీడా పాఠశాలలలో నాలుగవ తరగతిలో ప్రవేశాల ఎంపిక కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు వివిధ ఈవెంట్స్ లలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డివైఎస్ఓ క్రిష్ణయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల ఇండోర్ స్టేడియంలో 17నుంచి 26 వరకు పది రోజులపాటు ఉదయం 6.30 నుండి 8.00 వరకు వివిధక్రీడల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ప్రజలందరికీ ఎమ్మెల్యే రాజశేఖరరెడ్డి

# ఉగాది శుభాకాంక్షలు



**మల్కాజిగిరి, అల్వాల్, సింగిడి ::** రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యంగా మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరాభవ నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాలలో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్గాలకు, ఉగాది గొప్ప పర్వదినం అని పేర్కొన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో ఉగాదికి ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. చెట్లు చిగురిస్తూ, ప్రకృతి మాత నూతనోత్తేజాన్ని సంతరించుకుంటుందని, అదే నూతనోత్తేజం ప్రజల జీవితాల్లో వెల్లి విరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, ఉగాది పచ్చడి మాదిరి, జీవితంలో షడ్రుచులను ఆస్వాదిస్తూ ప్రతీ సందర్భాన్ని వివేవనతో ఎదుర్కోవడం ద్వారానే మంచి చేదులు అర్ధవంతమైన జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.

## మానవ మనుగడకు నీరే ప్రాణాధారం

బాలవికాస కోఆర్డినేటర్ స్వాతి




**జమ్మికుంట, సింగిడి ::** మానవ మనుగడకు నీరు ప్రాణదారమని జమ్మికుంట బాలవికాస కోఆర్డినేటర్ స్వాతి అన్నారు. 22వ తేదీన జరిగే ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మండలంలోని సైదాబాద్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ మహిళలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నీటి ఆవశ్యకతను గురించి ఈ సందర్భంగా వివరించారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, వర్షపు నీటిని వృధాగా పోనివ్వకుండా ఇంటింటికి ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోని వర్షపు నీటిని భూ గర్భంలోకి పంపాలని బాలవికాస కోఆర్డినేటర్ ఆసియా అన్నారు.జల వన రులైన చెరువులు, కుంటలను నీటి సరస్సులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వారన్నారు. ప్లాస్టిక్ వినియోగం విచ్చలవిడిగా పెరిగి పోయి జల వనరులలో చేపల కంటే ప్లాస్టిక్ వ్యర్థాలే ఎక్కువ అయ్యాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన,స్కూల్ హెడ్మాస్టర్ లింగయ్య,టీచర్లు జయ అనూష, స్వప్న ,అంగన్వాడి టీచర్లు సువర్ణ, సుజాత, గ్రామ మహిళా నాయకురాలు వాసవి, మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు కాటమరక్ష కిట్ల పంపిణీ




**హుజూరాబాద్, సింగిడి:** హుజూరాబాద్ పట్టణంలో గీత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని మనోజ్ రావు గీత కార్మికులతో ముఖ్యమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గీత కార్మికులకు అవసరమైన కాటమరక్ష (సేఫ్టీ) కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గీత కార్మికుల సంక్షేమం కోసం మున్సిపాలిటీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొని గీత కార్మికుల భద్రత, ఆరోగ్యం విషయంలో అవగాహన కల్పించారు. రోజువారీగా ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్న గీత కార్మికులు ఈ కిట్ల ద్వారా రక్షణ పొందగలరని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గీత కార్మికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా ఒక ముఖ్యమైన అడుగు ముందుకు పడినట్లు స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తాళ్లపల్లి రమేష్ , పంజాల మనోజ్ , సొల్లు సునీత బాబు పాల్గొని కార్మికులకు మద్దతు తెలిపారు. గీత కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కిట్లను స్వీకరించారు.



# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

-అగ్నిమాపక స్టేషన్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి.
-సిల్వర్ డేల్ స్కూల్ లో విద్యార్థులకు,అగ్ని ప్రమాదాలు నివారణపై విద్యార్థులకు అవగాహన.



**చేవెళ్ల , సింగిడి:** అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఆందోళన చెందకుండా నివారణ చర్యలపై దృష్టి సాధించాలని అగ్నిమాపక ఫైర్ స్టేషన్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి అన్నారు.. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ప్రముఖ సిల్వర్ డేల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో స్థానిక ఫైర్ స్టేషన్ బృందం , అగ్నిమాపక అవగాహన సదస్సు నిర్వహించారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, ఫైర్ ఫైట్స్ గోపాల్ ప్రశాంత్, హెడ్ కానిస్టేబుల్ దస్తగిరి విద్యార్థులకు అగ్ని ప్రమాదాల కారణాలు వాటిని నివారించే పద్ధతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రాక్టికల్ గా చూయించారు. విద్యార్థుల సమక్షంలో మన చుట్టూ ఉన్న పరిసరాలలో గల భవనాలు, పాఠశాల ప్రాంగణాలు, ఆసుపత్రులు, రద్దీ ప్రదేశాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా పాటించవలసిన మెలకువలను వివరించారు. పాఠ్యపుస్తకాలలోని విజ్ఞాన శాస్త్రంను అనుసంధానం చేస్తూ అగ్ని ప్రమాదాలను సులువైన పద్ధతిలో ఎలా నివారించాలి చికిత్స పద్ధతులు,మొదలైన వాటిని చక్కటి పద్ధతిలో విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క రెస్పాండెంట్ మోహన్ చారి ప్రిన్సిపల్స్ సునీత రెడ్డి చేవెళ్ల అగ్నిమాపక బృందం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు





**జమ్మికుంట, సింగిడి :** రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగను పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాలులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తెలిపారు. స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు పట్టణమండల పరిధిలోని ముస్లిం సోదరులు హాజరయ్యారు. తహసిల్దార్ మాట్లాడుతూ, ముందుగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సర్వమత సమ్మేళనానికి నిదర్శనం రంజాన్ పండుగ అని ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించే ఈ పండుగ ను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని వారు కోరారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం మైనార్టీ సెల్ నాయకులు సలీం పాషా తో పాటు మత పెద్దలు మాజీ మార్కెట్ డైరెక్టర్ సలీం యూత్ కాంగ్రెస్ నేత సజ్జు మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శంకర్ సత్యనారాయణ తోపాటు రెవెన్యూ సిబ్బంది వివిధ గ్రామాల సర్పంచులు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉగాది పండగ.. డిప్యూటీ మేయర్ సునీల్ రావు శుభాకాంక్షలు

పరాభవ నామ సంవత్సరంలో ప్రజలందరికీ సుఖసంతోషాలు, విజయాలు కలగాలని ఆకాంక్ష

**కరీంనగర్,సింగిడి:** కరీంనగర్ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో నగర ప్రజలకు, పాలకవర్గ సభ్యులకు, భారతీయ జనతా పార్టీ నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, హిందూ బంధువులందరికీ తెలుగు నూతన సంవత్సరఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ప్రత్యేక స్థానం కలిగిన పండుగ అని పేర్కొన్నారు. హిందూ పంచాంగం ప్రకారం చైత్ర శుద్ధ పాడ్యమితో తెలుగు నూతన సంవత్సరం ప్రారంభమవుతుందని తెలిపారు.పరాభవ నామ సంవత్సరంలో ప్రజలందరికీ అపజయాలు దూరమై విజయాలు సాధించాలని, ప్రతి ఇంట్లో ఆనందం, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ పర్వదిన్నాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో,కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ నగరపాలక సంస్థ ద్వారా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరుకున్నారు.పరాభవ నామ సంవత్సరంలో అన్ని రంగాల్లో ప్రజలు పురోగతి సాధించాలని యాదగిరి సునీల్ ఆకాంక్షించారు.

# తెలుగు ప్రతిభలో కోమటి కొండాపూర్ విద్యార్థినికి టాప్ హానర్

మెట్‌పల్లి డివిజన్‌లో మెరిసిన నశ్విత...
ప్రభుత్వ పాఠశాలకు గౌరవం..



**మెట్‌పల్లి, సింగిడి::** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి రెవిన్యూ డివిజన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం కోమటి కొండాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు తెలుగు ప్రతిభ పోటీల్లో తమ ప్రతిభను చాటారు. డివిజన్ స్థాయిలో నిర్వహించిన తెలుగు ప్రతిభ పరీక్షల్లో జూనియర్ విభాగంలో 7వ తరగతి విద్యార్థిని తెడ్డు నశ్విత ప్రథమ స్థానం సాధించి పాఠశాలకు గౌరవం తీసుకువచ్చింది. ఇదే పోటీల్లో 7వ తరగతి విద్యార్థిని ధ్యానవేణి ప్రజ్వ కూడా పాల్గొని తన ప్రతిభను ప్రదర్శించింది. విజేతలకు జగిత్యాల జిల్లా డీఈఓ రాము నాయక్ మెమెంటో, ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. విద్యార్థినుల ఈ విజయానికి తెలుగు ఉపాధ్యాయురాలు శ్రీమతి దురిశెట్టి నర్మదా అందించిన మార్గదర్శకత్వమే కీలకమని పాఠశాల వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం ఎంఈఓ బండారి మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. సుధారాణి, ఉపాధ్యాయులు అల్లకట్టు సత్యనారాయణ, భద్రకంటి వేణుగోపాల్, గురూడు విశాల్, ఉపాధ్యాయురాళ్లు నర్మదా, జ్యోత్స్న, అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, సుమలత, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు విద్యార్థినులను అభినందించారు.గ్రామీణ పాఠశాల నుంచే వెలుగొందిన ఈ విజయం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు పేర్కొన్నారు.

## కేజీబీవీలో అభివృద్ధి పనులకు శ్రీకారం

- ఎమ్మార్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు
- CSR నిధులతో ప్రాంగణ శుభ్రత



**మల్హర్చ, సింగిడి** మల్హర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (KGBV)లో అభివృద్ధి పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఎమ్మార్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సి ఎస్ ఆర్ (CSR) నిధులతో ఈ పనులు చేపట్టారు. విద్యాలయం ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, మట్టితో చదును చేసే పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని AMR సంస్థ ప్రతినిధులు సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, ఎస్టేట్స్ ఆఫీసర్ రామ చంద్ర మూర్తి పర్యవేక్షించారు. ఎమ్మార్ మైన్ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సదానందం, అసిస్టెంట్ మేనేజర్ నరేష్, (CSR) సి ఎస్ ఆర్ సూపర్వైజర్ రజాక్, బబ్బిలి నరేష్ పనులను ప్రారంభించారు. పనులు ప్రారంభమైనందుకు విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ భవాని, మల్లారం గ్రామ సర్పంచ్ మేకల రాజయ్య హర్షం వ్యక్తం చేశారు.

## కెవికెలో మంచినీటి చేపల వ్యాధులపై అవగాహన



**జమ్మికుంట, సింగిడి:** : తెలంగాణ రాష్ట్రంలో మంచినీటి చేపల వ్యాధులపై రైతుల్లో అవగాహన పెంపొందించేందుకు ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం జమ్మికుంటలోని ప్రకాశం కృషి విజ్ఞాన్ కేంద్రంలో నిర్వహించారు. ఖమ్మం జిల్లా పాలేరు ఫిషరీస్ రీసెర్చ్ స్టేషన్‌కు చెందిన శాస్త్రీయ బృందం రవీందర్, డా. అరుణ్ కొండూరి, నాగరాజు, కుమారి దివ్య దశ×× ప్రాజెక్టు కింద ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లాకు చెందిన 28 మంది క్రియాశీల చేపల రైతులు, మత్స్యకారులు పాల్గొన్నారు. కార్యక్రమం నిర్వహణకు ప్రకాశం కృషి విజ్ఞాన్ కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త అధిపతి డా. ఎన్. వెంకటేశ్వరరావు సహకారం అందించారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, శాస్త్రీయ విధానాలతో చేపల పెంపకం చేపడితే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని తెలిపారు. ప్రారంభోత్సవం అనంతరం శాస్త్రీయ బృందం ఆక్వాకల్చర్‌కు సంబంధించిన పలు కీలక అంశాలను వివరించారు. ముఖ్యంగా నీటి నాణ్యత ప్రమాణాలు, జీవభద్రతా చర్యలు, చేపలలో కనిపించే ప్రధాన వ్యాధులు మరియు వాటి నివారణ మరియు నిర్వహణ పద్ధతులపై సమగ్రంగా వివరించారు. అదనంగా, వ్యాధి నిర్ధారణలో జాగ్రత్తలు, సమయానికి చికిత్స, పోషకాహారం ప్రాముఖ్యత వంటి అంశాలను కూడా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందడమే కాకుండా, చేపల ఆరోగ్య నిర్వహణ మెరుగుపడి ఉత్పాదకత పెరగడానికి సహకరిస్తుందని నిర్వాహకులు తెలిపారు. పాల్గొన్న రైతులు కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను తరచుగా నిర్వహించాలని కోరారు.

## ప్రార్థనలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

మెట్‌పల్లి ముస్లిం సెంట్రల్ కమిటీ ప్రెసిడెంట్ అక్తర్ జానీ
మెట్ పల్లి ఈద్గా వద్ద ఏర్పాట్లు పరిశీలించిన బల్దియా చైర్మెన్ లింబాద్రి



**మెట్ పల్లి, సింగిడి** ముస్లింల పవిత్ర పండగ రంజాన్ ఈద్ ఉల్ ఫితర్ ప్రార్థనలకు ఈద్గా వద్ద మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మెట్ పల్లి ముస్లిం సెంట్రల్ కమిటీ ప్రెసిడెంట్ అక్తర్ జానీ కోరారు. బుధవారం చైర్మెన్ మైలారపు లింబాద్రి, అధికారులతో కలిసి ఈద్గా వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మెన్ లింబాద్రి మాట్లాడుతూ ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం చివరి రోజు జరుపుకునే ఈద్ ఉల్ ఫితర్ పండగ నిర్వహణకు బల్దియా తరుపున అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రార్థనల కోసం ఈద్గా కు వచ్చే భక్తుల సౌకర్యాల కల్పన కోసం గతంలో కంటే ఎక్కువ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. తాగునీరు, వజు కోసం నీటి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. నమాజు కోసం వచ్చే ముస్లింల కోసం అన్ని సౌకర్యాలు కల్పించి, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రంజాన్ పండగ ఏర్పాట్లకు నిధుల మంజూరుకు కృషి చేసిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కు ముస్లిం సెంట్రల్ కమిటీ ప్రెసిడెంట్ అక్తర్ జానీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు ఖాజా అజీమ్, రెబ్బాస్ మహేష్, బత్తుల నరేష్, పందిరి రమేష్, కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మెన్ అడ్వకేట్ రజాక్, కమిటీ సభ్యులు నదీమ్, ఖాలీద్, కలిమ్ జానీ, ఇంతియాజ్, రయిస్, కలీం బిల్డర్, చాంద్, మున్సిపల్ డీఈ నాగేశ్వర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు ఈద్ కానుకల పంపిణీ

జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ మైనారిటీ నేతల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దిన్



**కరీంనగర్,సింగిడి:** రంజాన్ పండు గను పురస్కరించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరఫున పేద ముస్లింలకు ఈద్ కానుకల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 15వ డివిజన్ శాంతినగర్‌లో కాంగ్రెస్ జిల్లా మైనారిటీ కార్యదర్శి అజీం ఆధ్వర్యంలో గిఫ్ట్ ప్యాక్‌లు పంపిణీ చేశారు. అలాగే 19వ డివిజన్ సాలేనగర్‌లో నగర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ చాంద్ నేతృత్వంలో పేద ముస్లిం మహిళలకు కానుకలు అందజేశారు. 17, 18వ డివిజన్ల కొత్తపల్లిలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ కార్యదర్శి ఎండీ ముజాహిద్ ఆధ్వర్యంలో పేదలకు గిఫ్ట్ ప్యాక్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దిన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల పేదలకు, ముఖ్యంగా ముస్లిం మైనారిటీలకు అండగా ఉంటారని తెలిపారు.ప్రతి పేద ముస్లిం కుటుంబం పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఈద్ కాను కలు అందిస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షుడు శ్రావణ్‌నాయక్, డివిజన్ కార్పొరేటర్ పిట్టల జ్యోతి, నూర్ జమీర్, వాజిద్, గడ్డం శ్రీను, హనుమంత రెడ్డి, ఖాజా ఖాన్,జి.రమేష్, రాజ్‌కుమార్, వాసు రాజు, వికార్,సర్దార్,నేహల్ అహ్మద్, కలిముద్దీన్, ఆరిఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన బంతులపై అవగాహన కార్యక్రమం





**సంగారెడ్డి సింగిడి:** సంగారెడ్డి పట్టణంలోని తార ప్రభుత్వ కళాశాలలో జుఆశీ జశ్రీబఎ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు విత్తన బంతుల (సీడ్ బాల్) తయారీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విత్తన బంతులు తయారు చేసే విధానం గురించి వివరంగా తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో విత్తన బంతుల పాత్ర ఎంతో కీలకమని, వీటి ద్వారా మొక్కల పెంపకాన్ని సులభంగా ప్రోత్సహించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ . డా. ఎం. ప్రవీణ విద్యార్థులను ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని జుఆశీ జశ్రీబఎ కన్వీనర్ డా. బి. సోఫియా రాణి ఆధ్వర్యంలో నిర్వహించగా, Eco Club సభ్యులు మరియు 62 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.32లక్షలు పలికిన మున్సిపాలిటీ తై బజార్ వేలం పాట



**కల్వకుర్తి, సింగిడి** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఆదివారం నిర్వహించే వారసంత, తైబజార్, పశువుల సంత, వధశాల, చికెన్, మటన్,చేపల వ్యర్థాల సేకరణకు వేలం పాట బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షాన్ వాజ్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేలం పాటలో తై బజార్ రూ. 32,01,000/- లకు కూన సతీష్ కుమార్ దక్కించుకున్నారు. వధశాల రూ. 1,50,500/- లకు దండోత్కర్ శివాజీ, చికెన్, మటన్, చేపల వ్యర్థాల సేకరణ రూ. 20,50,000/- లకు మల్లేష్ లు దక్కించుకున్నారు. పశువుల సంత వేలం పాటలో ఎవరు పాల్గొనకపోవడంతో పశువుల సంత వేలం పాట 24.03.2026 రోజు నిర్వహించాడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈవేలం లో మేనేజర్, అసిస్టెంట్ ఇంజనీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఆదాయం సరే...సౌకర్యాలు మాటేంటి...**

కల్వకుర్తి మున్సిపాలిటీలో ప్రతి ఆదివారం నిర్వహించే వారసంతతో వేలంపాటలో మున్సిపల్కు భారీ ఆదరణ సమకూరునప్పటికీ నిర్వహణ మాత్రం సరిగా లేదని కనీస సౌకర్యాలు కల్పించడం లేదని పట్టణ ప్రజలతో పాటు మండల ప్రజలు అంటున్నారు. అంతేగాకుండా పట్టణ నడి ఒడ్డున ప్రతి ఆదివారం నడిరోడ్డుపై కూరగాయలు ఇతర వస్తువులు అమ్ముతున్నారని సాయంత్రం వేళ రోడ్డుపై వెళ్ళాలంటే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ పాలకవర్గం దీనిపై ప్రత్యేక చొరవ చూపి పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## గ్రామంలో పనులే లేవా ఇంత ఘోరమా

ఓట్లు ఎలా వేశారు సర్పంచ్ ఎలా గెలిచాడు
సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు బాలమని ఆగ్రహం



**చేగుంట,సింగిడి:** చేగుంట మండలం పులిమామిడి గ్రామంలో ఉపాధి పథకం పని ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యురాలు బాలమని సెక్రెటరీ ఫీల్డ్ అసిస్టెంట్ ను వైఖరిని మార్చుకోవాలి ఉపాధి పని ప్రజలకు కల్పించాలని అడుగుతే ఆ పులిమామిడిలో అసలు ఉపాధి పని చేయించడానికి లేదని ఆమె మొండిగా వైకరించింది ఫీల్డ్ అసిస్టెంట్ కూడా మొండిగా వైకరించుండు ఆ పద్ధతి మార్చుకోవాలి ప్రజలకు పని లేక సిద్దిపేట కోళ్ల ఫారాలలకు అట్లనే గజ్వేల్ కోళ్ల ఫారంలకు, అక్కడ దూర ప్రాంతాలకు, పని పని కోసం వెళుతున్నారు పొద్దున 6 గంటలకు వెళ్తే సాయంత్రం 9 గంటల వరకు ఇంటికి వస్తువులు అక్కడ పోయిన తర్వాత పనులు దొరకకపోతే కూడా మళ్లీ తిరిగి ఇంటికి వస్తురూ గ్రామంలో పని లేక చాలా ఇబ్బందులు పడుతురు పని చేయించడానికి పులిమామిడిలో చాలా మార్గాలు ఉన్నాయి కానీ సెక్రెటరీ అట్లే ఫీల్డ్ అసిస్టెంట్ పట్టించుకోకుండా వివరిస్తారు మీరు మీద వెంటనే ఎంపీడీవో ఆ గ్రామానికి వచ్చి ఉపాధి పని సంవత్సరం నుండి అక్కడ పని నడవట్లేదు, నర్సరీలో పనిచేసిన వారికి డబ్బులు కూడా వేయలేదు అత్త అకౌంట్ అంటే అతను మాతా అకౌంట్ ఇచ్చారు అట్లనే అత్త, కోడలికిమంటే, కోడలికిచ్చేరు. అయినా డబ్బులు పడలేదు, సంవత్సరం నుంచి అక్కడ పని చేసిన వారికి కూడా సంవత్సరాల తరబడి బిల్లులు రాలేదు. ఇది వెంటనే ఎంపీడీవో వెంటనే చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో శ్రీను మల్లయ్య సామి వెళ్ళవా తదితరులు పాల్గొన్నారు

## కరాటే పోటీల్లో ఐపీఎస్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

అభినందించిన పాఠశాల అధినేతలు మాటేటి కృష్ణప్రియ సంజీవ్ కుమార్



**సుల్తానాబాద్, సింగిడి:** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ ప బ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పథకా లు సాధించారు. ఈనెల 16న కరీంనగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పో టీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు కట విభాగంలో ఏ తరుణ్, వి మనోబిరామ్, జతిన్, ధ నుష్ బంగారు పథకాలు సాధించగా కట విభాగం లో మైత్ర వరుణ్, అనీష్, రిత్విక్,రజత,కాంస్యం పథకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణ ప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కనకేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

Editorial

## రుణ విముక్తి చర్యలను పట్టించుకోని బడ్జెట్

దాదాపు రెండున్నరేళ్లు కావస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏం గొప్ప పనులు చేశారంటే ఏమీ లేదు. ఉన్న అప్పులకు మిత్తీలు కట్టడం, కొత్తగా అప్పులు తేవడం తప్ప, తెలంగాణను రుణం నుంచి విముక్తి చేసే ఆలోచన ఒక్కటీ కానరాలేదు. కెసిఆర్‌ను మించి అప్పులు చేస్తూ పోతే మరో వంద ఏళ్లయినా అప్పులు తీరవు. దీనిపై ఆలోచన, ప్రణాళిక లేకుండా బడ్జెట్ ప్రసంగాలు సాగుతున్నాయి. మేము ఎంచుకున్న లక్ష్యాల వైపు అడుగులు వేయడంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా, లెక్క చేయకుండా ముందుకు సాగుతున్నాం. ఈ రెండేళ్లలోనే రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తీసుకురాగలిగాం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వచ్చిన సొమ్మును, తిరిగి వారి అభ్యున్నతి కోసమే వెచ్చిస్తున్నాం ఆర్థిక మంత్రిగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క గొప్పగా చెప్పుకున్నారు. కానీ డబ్బు ఆదా చేయడం, వృధా చేయకుండా ఉండేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఎక్కడా ప్రస్తావించలేదు. ఎక్కడ వృధా అవుతుందో కూడా గుర్తించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. గ్రామాలను స్వయం సమృద్ధి దిశగా ప్రోత్సహించే ప్రయత్నం జరగడం లేదు. ఎంపిలు, ఎమ్మెల్యేలకు డబుల్ పెన్షన్లు, లక్షల్లో జీతాలు ఎందుకో చెప్పడం లేదు. కిలో రూపాయి బియ్యం వృధాను అరికట్టడం లేదు. పెన్షన్ల వృధాను గుర్తించడం లేదు. ఇవన్నీ కట్టడి చేస్తే కొంతయినా మిగులుబాటు ఉంటుంది. ఇకపోతే కేవలం సంక్షేమం తప్ప అభివృద్ధి జరగడం లేదు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నా, వాటిని పట్టించుకోవడం లేదు. వెలుగుమట్లలో పేదల ఇళ్లు కూల్చిన ఘనత వీరిది. వేల ఎకరాల దేవాదాయ భూములు అన్యాక్రాంతం అయి, దేవాలయాలు పాడుబడ్డా పట్టింపు లేదు. ఉత్సవాలు నిర్వహించుకోవడం తప్ప దేవాదాయశాఖ మంత్రికి ఏ భూమి ఎక్కడ ఉందో లేదో తెలియదు. రోడ్లు ఎలా ఉన్నాయో రోడ్లు భవనాల శాఖ మంత్రికి తెలియదు. ప్రభుత్వమంటే పంచి పెట్టడం కాదు. ఆదాయాన్ని ఆదా చేయాలి. అప్పులు లేకుండా చేయాలి. అలా కాకుండా సంక్షేమాల పేరుతో దుబారా చేయడం వల్ల అభివృద్ధి ఆగిపోతోంది. తొమ్మిది సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్యసేవలకు, జీవన భద్రతకు కట్టుబడి ఉన్నట్లు బడ్జెట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ఇది కేవలం రేషన్ కార్డులు ఉన్నవారికే అని చెప్పకనే చెప్పారు. రేషన్ కార్డుల్లో బోగస్ ఎత్తివేస్తే అనేకమంది పేదలకు లబ్ది చేకూరుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని బడ్జెట్‌లో ప్రకటించారు. ఇది ఎవరికన్నది స్పష్టత లేదు. అన్ని కుటుంబాలకు వర్తిస్తుందా అన్నది చెప్పాలి. ఇకపోతే ఆసుపత్రులు కునారిల్లుతున్నాయి. వాటిని పటిష్టం చేయాల్సి ఉన్నా గత రెండేళ్లుగా ఎలాంటి ప్రయత్నం జరగలేదు. హాస్టళ్లునరక కూపాలుగా ఉన్నా వాటిని ఉద్ధరించలేదు. ఉన్న స్కూళ్లను సంస్కరించడం లేదు. కానీ కొత్తగా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లకు ఏకంగా రూ. 5 వేల కోట్లు కేటాయించింది. పేదలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా వారి జీవితాల్లో అక్షర వెలుగులు నింపాలన్న లక్ష్యం మంచిదే. కానీ ఉన్న స్కూళ్లను బాగుచేసి, అధ్యాపకులను భర్తీ చేస్తే మంచిది. ఇకపోతే మూసీ కాలుష్యం నుంచి రాజధానివాసులకు విముక్తి కల్పించాలనే సంకల్పం ఆహ్వానించదగ్గదే. గత బడ్జెట్ అంచనాలకన్నా అదనంగా పెంచిన రూ.43 వేల కోట్ల బడ్జెట్ ఆదాయ అంచనాలలో ఏ పద్దు కింద ఎంత పెరుగుతుందనేది రాష్ట్ర ప్రభుత్వం ఉజ్జాయింపుగా తెలిపింది. పన్నులద్వారా రూ.14 వేల కోట్లు, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లలో రూ.13 వేల కోట్లు, పన్నేతర ఆదాయం రూ.6,412 కోట్లు, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా కింద రూ.3,710 కోట్లు, కొత్త రుణాలు రూ.5,325 కోట్లు అదనంగా వస్తాయని ప్రభుత్వం వివరించింది. ఈ అంచనాల ప్రకారమే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు పెంచింది. కానీ ఆదాయం అదనంగా పెరుగుతుందని పెట్టుకున్న లక్ష్యాల్లో అన్నీ నెరవేరతాయా అనేది ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు వచ్చే ఏడాది అదనంగా రూ.13 వేల కోట్లు పెరుగుతాయని తెలిపింది. కానీ గత కొన్నేళ్లుగా ఈ పద్దు కింద కేంద్రం నుంచి బడ్జెట్‌లో పెట్టుకున్న అంచనా ప్రకారం నిధులు రాలేదు. కేంద్ర గ్రాంట్లుగా రూ.22,782.50 కోట్లు వస్తాయని గత బడ్జెట్‌లో అంచనా వేస్తే రూ.11,161 కోట్లే వచ్చినట్లు సవరణ పద్దు వివరించింది. రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న మొత్తం ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు, పాత బాకీలపై వడ్డీలు, అసలు సొమ్ము కిస్తీల చెల్లింపులు, రెవెన్యూ ఖర్చులతో పోతున్నందున సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు కొత్తగా తీసుకునే రుణాలే కీలకంగా మారనున్నాయి. ప్రస్తుత ఏడాదిలో బహిరంగ మార్కెట్ నుంచి రూ.64,539 కోట్ల కొత్త రుణాలు తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నా రూ.67,539 కోట్లను సేకరించారు. ఇక వచ్చే ఏడాదికి బహిరంగ మార్కెట్ నుంచి రూ.73,383 కోట్లు, ఇతర మార్గాల్లో మరికొన్నికలిపి మొత్తం రూ.82,870 కోట్ల కొత్త రుణాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలతో ఆర్థిక అస్థిరత నెలకొన్న తరుణంలో అందుకు అనుగుణంగా కూడా ఆలోచన చేయకపోవడం గమనార్హం. ఎప్పటికైనా ఉచిత పథకాలు తగ్గించుకోవడం, ఖర్చులు తగ్గించుకోవడం చేయనంత వరకు బడ్జెట్ కేటాయింపులు ఘనంగానే ఉంటాయి. ఆయరణలో దెబంతింటాయి.



### నెట్టింట్లో యువతరం

అంతర్జాల సంద్రంలో..
ఈ-తరం మునకలు
నేలను వదిలి..
ఆన్‌లైన్‌లో స్వారీలు
కంటిచూపు వాస్తవాన్ని వదిలి..
ఇంటర్నెట్‌పై గుడ్డి నమ్మకాలు
మనిషి మాట అబద్ధం..
చరవాణి చెప్పిందే నిజం !

గూగులమ్మ ఒడిలో సంసారాలు
వాట్సప్ చాట్‌లతో చక్కర్లు
ఫేస్‌బుక్ పేజీలో చిత్రవిచిత్రాలు
జూమ్ వేదికలో సమావేశాలు
ఈ-మెయిల్ ఉత్తర ప్రత్యుత్తరాలు
ఫేస్‌టైమ్‌లో వీడియో ముచ్చట్లు
అమెజాన్ బజార్లో కొనుగోళ్లు
అలారం, టార్చ్‌లైట్ సదుపాయం !

తెలియని ఇంటి దారిని..
నిక్కచ్చిగా చెప్పే నేర్పరి
అవసరమైన సరుకుల్ని..
ఇంట్లోకి తెచ్చే ఈ-మార్కెట్లు
అడిగిన ప్రతి ప్రశ్నకు..
క్షణాల్లో జవాబులు చెప్పే మేధావి
నెట్ మాలిగల్ని తవ్విన కొద్దీ..
అనంత సాఫ్ట్‌వేర్ ఖజానాలు !

మైదానాలు వదిలి..
నెట్టింట్లోవీడియో క్రీడలు
చిల్లిగవ్వ చేతిలో లేకపోయినా..
సెల్‌ఫోన్‌తో ఈ-చెల్లింపులు
ఆలోచనల ఆకులు రాలుతున్న వేళ..
చిగురిస్తున్న కృత్రిమ మేధలు
పౌర సమాజాన్ని వదిలి..
సోషల్ మీడియాలో కాపురాలు !

ఈ-బందీల బంధనాలు
ఈ-డిజిటల్ జీవితాలు
ఈ-మాయలో యువత మునకలు
ఈ-అంగట్లో కొనుగోళ్లు
ఈ-తెరపై భూమే కుగ్రామం
ఈ-బ్యాంకుతో లావాదేవీలు
ఈ-తరం ఏఐ నరుడికి అన్నీ లభ్యం
ప్రేమ, ఆప్యాయతలు తప్ప !

-మధుపాళీ
9949700037

నేను అడవిని.
ప్రాణవాయువును పంచే పచ్చని తీరాన్ని..

నేను అడవిని.
ఆహ్లాదాన్ని పెంచే అందమైన హరితహారాన్ని..

నేను అడవిని.
పత్రహరితపు పరిమళాల్ని పంచే
ప్రకృతి సోయగాన్ని..

నేను అడవిని.
కిలకిలల్లో సప్తస్వరాలు పలికించే
శ్రావ్యమైన సంగీతాన్ని..

నేను అడవిని.
వన్యజీవులు ఆవాసమై నిలిచే వానప్రస్తాన్ని..

నేను అడవిని.
వరుణున్ని ఆహ్వానించే
స్వాగత గీతాన్ని..

నేను అడవిని.
జీవవైవిధ్యానికి అలవాలమైన అద్భుత జీవావరణాన్ని..

నేను అడవిని.
అడగకుండానే ఆకలి తీర్చే అమ్మతనాన్ని..

అయినా..
ఏదో వంకతో నన్ను నిర్మూలిస్తూనే ఉన్నావ్..
అత్యాశతో నన్ను ఆక్రమిస్తూనే ఉన్నావ్..
మానవా..!
ఇకనైనా మానవా..?
మానకుంటే నువ్వు
మాడి పోతావ్..!!

బి.ప్రభాకర్ రెడ్డి,
సైన్స్ టీచర్, మహాదేవపూర్,
జయశంకర్ భూపాలపల్లి
7569975383



# తీవ్ర రూపం దాలుస్తోన్న ఇరాన్ యుద్ధం

## దాడులను తీవ్రతరం చేసిన ఇరాన్
## హిందూ మహాసముద్రం పైకి బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం

**టెహ్రాన్,మార్చి21(నినాదం):** రోజురోజుకగా ఇరాన్ యుద్ధం తీవ్రరూపం దాల్చుతోంది. ఈ క్రమం లోనే హిందూ మహాసముద్రం పైకి ఇరాన్ రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఇలా ఇరాన్ తన దాడులను తీవ్రతరం చేసినట్టు తెలుస్తోంది. ఏకంగా 4 వేల కిలోమీటర్ల దూరంలోని యూఎస్, యూకేల సంయుక్త సైనిక స్థావరమే లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణుల ను ప్రయోగించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. హిందూ మహా సముద్రంలోని డియేగో గార్సియా దీవిలోగల సైనిక స్థావరంపై ఇరాన్ ఈ మిసైల్స్‌ను ప్రయోగిం చిందని సమాచారం. చాగోస్ ద్వీపస ముదాయంలో ఇదొక భాగం. మీడియా కథనాల ప్రకా రం, ఇరాన్ ప్రయో గించిన తొలి మిసైల్ మార్గమధ్యం లోనే విఫలమైంది. మరో మిసైల్‌పై ఒక అమెరికా యుద్ధ నౌక క్షిపణి విధ్వంసక రాకెట్‌ను ప్రయోగించింది. ఈ దాడిలో రెండో మిసైల్ ధ్వంసమైందా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఈ వార్తలపై అమెరికా ఇంకా స్పం దించలేదు. ఇప్పటివరకూ ఇరాన్ మిసైల్ దాడులు పశ్చిమాసియాకే పరిమితమయ్యాయి. తాజాగా హిందూ మహాసముద్రంలోని దీవిని ఇరాన్ టార్గెట్ చేసిందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. ఇదే నిజ మైతే ఐరోపా ఖండంలోని పలు యూఎస్ సైనిక స్థావ రాలు ఇరాన్ దాడుల పరిధిలోకి వచ్చినట్టు అవుతుం దని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. ఇటీవల శ్రీలంకకు దక్షిణాన హిందూ మహాసముద్ర జలాల్లో ఒక ఇరాన్ యుద్ధ నౌకను అమెరికా సబ్‌మెరైన్ ధ్వం సం చేసిన విషయం తెలిసిందే. టార్పిడో ప్రయోగంతో తీవ్రంగా దెబ్బతిన్న ఇరాన్ నౌక నీట మునిగి పోయిం ది. ఈ ఘటనలో సుమారు 85 మంది మరణించారు. భారత్‌లో జరిగిన మిలన్-2026 నావికాదళ విన్యా సాల్లో పాల్గొన్న ఇరాన్ నౌక తిరిగి వెళుతున్న సమయంలో అమెరికా దాడి చేసింది. ఇరాన్ నావికా దళాన్ని నిర్వీర్యం చేయడం తమ ప్రాథమిక లక్ష్యాల్లో ఒకటని అమెరికా అప్పట్లో పేర్కొంది. అయితే ఈ క్షిపణులను ఎప్పుడు ప్రయోగించారన్న దానిపై స్పష్టత లేదు. డిగో గార్సియా హిందూ మహాసముద్రంలో యూఎస్-యూకేకు ఉన్న వ్యూహాత్మక సైనిక స్థావరం. హిందూ మహాసముద్రంలో 60 దీవుల సముదాయం చాగోస్. అందులో అతి పెద్దదే డిగో గార్సియా. ఆఫ్రికా, పశ్చిమాసియాలోని కార్యకలాపాల కోసం అమెరికా దీనిని ప్రధానంగా వినియోగిస్తోంది. ఇదిలా ఉంటే.. హర్మూజ్ జలసంధిని తెరిపించేందుకు, ఇరాన్‌కు చెందిన ఖర్గ్ ఐలాండ్‌ను ఆక్రమించే అవకా శాలను అమెరికా పరిశీలిస్తోందని వార్తలు వస్తున్నా యి. ఆ క్రమంలోనే పశ్చిమాసియాలో మరో మూడు యుద్ధనౌకలను మోహరించేందుకు అమెరికా సిద్ధమైం ది. యూఎస్ఎస్ బాక్సర్, మరో రెండు యుద్ధనౌకలు దాదాపు 2,500 మంది నౌకాదళ సిబ్బందితో పశ్చి మాసియా దిశగా వెళ్తున్నట్లు అమెరికా అధికారి ఒకరు శుక్రవారం వెల్లడించిన సంగతి తెలిసిందే. అగ్రరాజ్యా నికి చెందిన యాంఫిబియస్ అసాల్ట్ షిప్ యూఎస్ఎస్ ట్రిపోలీ పశ్చిమాసియా వైపు కదులుతున్నట్లు తెలు స్తోంది. ఈ పరిణామాల వేళ.. ఈ క్షిపణుల ప్రయోగం గురించి వెలుగులోకి వచ్చింది. తమవద్ద క్షిపణుల పరిధి 2000 కి.మీ. వరకు ఉంటుందని ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి వెల్లడించారు. కానీ చెప్పిన దానికంటే ఇరాన్ వద్ద ఉన్న మిస్సైళ్ల పరిధి చాలా ఎక్కువే ఉండొచ్చని తాజా ఘటన వెల్లడి చేస్తోంది.



## ఓట్లేస్తే 'వెన్నుపోటు'.. నిధుల కోతపై
# రగిలిపోతున్న తెలంగాణ జనం!

**గడప గడపకూ వచ్చి హామీలిచ్చారు..**
**గద్దెనెక్కాక పేదవాడిని విస్మరించారు!**



ప్రజాస్వామ్య పాలనలో 'కూడు, గుడ్డ, గూడు' అనేవి సామాన్యుడి కనీస అవసరాలు. వీటిని తీర్చడం ఏ ప్రభుత్వానికైనా ప్రాథమికబాధ్యత మాత్రమే కాదు, అది ఒక నైతిక విధి కూడా. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రంలో నిరుపేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే 'సొం తింటి కల'ను నెరవేరుస్తా మని, ఇంది రమ్మ రాజ్యం తెస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం, ఇప్పుడు బడ్జెట్ కేటాయింపుల దగ్గరకు వచ్చేసరికి తన అసలైన రంగును బయటపెట్టుకుంది. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌లో 'ఇందిరమ్మ ఇళ్ల' పథకానికి జరిగిన భారీ నిధుల కోతను గమనిస్తే, ఇది పేదల ప్రభుత్వం కాదు, కేవలం 'ప్రకటనల ప్రభుత్వం' అని ప్రజలు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. గతేడాదితో పోలిస్తే నిధులను సగానికి పైగా తగ్గించి, నిరుపేదల ఆశలపై ప్రభుత్వం కోలుకోలేని పిడుగు వేసిందని సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అంకెల గారడీ.. పేదలపై కపట ప్రేమ!**
ఏ ప్రభుత్వానికైనా బడ్జెట్ అనేది ఒక దిక్సూచి లాంటిది. కానీ, ఈసారి బడ్జెట్ అంకెల గారడీని చూస్తుంటే సామాన్యుడికి దిక్కుతోచని స్థితి కనిపిస్తోంది.గత 20 25-26 ఆర్థిక సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రభుత్వం 12,571 కోట్లు కేటాయించింది. ఆ అంకెలను చూసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది నిరుపేదలు మురిసిపోయారు, తమకూ ఒక శాశ్వత నీడ దక్కుతుందని కలలు గన్నారు. కానీ, తాజా 2026-27 బడ్జె ట్‌లో ఆ మొత్తాన్ని దారుణంగా 5,500 కోట్లకు కుదించ డంపై లబ్ధిదారులు మం డిపడుతున్నారు. అంటే ఏకంగా 56% నిధులకు కోత విధించారు. "7,071 కోట్ల నిధులు ఏమై పోయాయి? పథకాల పేర్లు మార్చడంపై ఉన్న శ్రద్ధ నిధులు ఇవ్వడంపై ఎందుకు లేదు?" అని జనం పాలకులను నిలదీస్తున్నారు. నియోజకవ ర్గానికి 3,500 ఇళ్లు ఇస్తామని ఊదరగొ ట్టిన పాలకులు, ఇప్పుడు ఈ అరకొర నిధులతో మభ్యపెడుతున్నారని ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

**అన్నదాతపై బడ్జెట్ అస్త్రం!**

తెలంగాణకు వెన్నెముక వంటి వ్యవసాయ రంగాన్ని ఈ బడ్జెట్ కుప్పకూల్చేలా ఉందని రైతాంగం ఆందోళన చెందుతోంది. గతేడాది 24,439 కోట్లు ఉన్న వ్యవ సాయ బడ్జెట్‌ను ఈసారి ఏకంగా 23, 179 కోట్లకు తగ్గించడంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 1,260 కోట్ల కోత విధించి, రైతు భరో సాను ఎగ్గొట్టాలని ప్రభుత్వం చూస్తోందని రైతు సంఘాలు విమర్శిస్తున్నాయి. "రైతు రాజ్యం" పేరుతో సాగునీటి రంగానికి (ఇరిగేషన్) కూడా 758 కోట్లు కోత పెట్టడంపై పల్లెల్లో నిరసన జ్వాలలు ఎగిసి పడుతున్నాయి. కాల్వల్లో నీళ్లు పారడం అటుంచి, రైతుల కళ్లల్లో నీళ్లు పారేలా ప్రభుత్వం వ్యవహరిస్తోం దని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**నేతన్నల ఆర్తనాదాలు..**
**చేనేతకు మొండిచేయి!**
నిర్మల్ నుంచి సిరిసిల్ల వరకు నేతన్నల ఆకలి కేకలు వినిపిస్తున్నా, ప్రభుత్వం కనికరించకపోవడాన్ని కార్మిక లోకం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. గత ఏడాది 371 కోట్లు ఉన్న చేనేత బడ్జెట్‌ను ఈసారి 258 కోట్లకు పరిమితం చేయడాన్ని నేతన్నలు వెన్నుపోటుగా భావిస్తున్నారు. 113 కోట్ల కోత విధించడం ద్వారా తమ బతుకులను సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మగ్గం మీద బతుకు బండిని లాగలేక ఆత్మహత్య లకు పాల్పడుతుంటే, భరోసా ఇవ్వాల్సిన సర్కార్ గొంతు నులుముతోందని బాధితులు ఆరోపిస్తున్నారు.

**అధికార దాహం.. సామాన్యుడిపై భారం!**
అధికారంలోకి రాకముందు 'ప్రజా ప్రభుత్వం' అంటూ ప్రగల్భాలు పలికిన పాలకులు, తీరా గద్దెనెక్కిన తర్వాత ప్రజల ప్రాథమిక అవసరాలను విస్మరిం చడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. ఒకవైపు భారీ ప్రాజెక్టుల పేరుతో, మరోవైపు అనవసరపు హంగుల కోసం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ధారపోస్తున్న ప్రభుత్వం, పేదవాడి సొంతింటికి వచ్చేసరికి మాత్రం 'ఆర్థిక క్రమశిక్షణ' ముసుగులో నిధుల కోత విధించడం హాస్యాస్పదం. ఈ బడ్జెట్ అంకెల గారడీని గమనిస్తే, ప్రభుత్వానికి పేదల సంక్షేమం కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని అర్థమవుతోంది. కేవలం కాగితాల మీద పథకాల పేర్లు మార్చడం వల్ల పేదవాడి ఆకలి తీరదని ప్రజలు నినదిస్తున్నారు.

**సర్కారు నిర్లక్ష్యాన్ని నిరసిస్తున్న జనం!**

బడ్జెట్ అంటే కేవలం ఆదాయ వ్యయాల పట్టిక మాత్రమే కాదు, అది ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జరిగిన ఈ భారీ నిధుల కోత నిరుపేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న 'నిర్లక్ష్యాన్ని' చాటుతోందని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. హామీలు ఇచ్చేటప్పుడు ఉన్న ఉత్సాహం, అమలు చేసేటప్పుడు ఎందుకు ఉండటం లేదు అని ఓటర్లు పాలకులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని, కోత విధించిన నిధులను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో ఈ అంకెల గారడీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని జనం హెచ్చరిస్తున్నారు. పేదవాడి గూడును చెడగొట్టే ఏ ప్రభుత్వానికైనా గట్టి పాఠం తప్పదని తెలంగాణ ప్రజానీకం స్పష్టం చేస్తోంది. అక్షరం సాక్షిగా చెబుతున్నాం.. పేదవాడి కళ్లల్లో నీళ్లు చిందించే ఏ బడ్జెట్ కూడా అభివృద్ధికి చిహ్నం కాబోదు!

-వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్
9848559863



# యుద్ధం విరమించే ఆలోచనలో ఉన్నాం

**ఇరాన్‌పై యుద్ధంలో**
**తుది దశకు చేరుకున్నాం**
**సైనిక చర్యలను తగ్గించే విషయం**
**పరిశీలిస్తున్నాం**
**ట్రూత్ సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్**
**ఇరాన్ చమురు అమ్మకాలపై**
**ఆంక్షలు ఎత్తివేత**



**వాషింగ్టన్, మార్చి21 (నినాదం):** యుద్ధంపై ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకత మొదలయ్యింది. ఆయిల్ , గ్యాస్ నిల్వలు తగ్గడం, రవాణా ఆగిపోవడంతో ప్రపంచ దేశాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలో యుద్ధం ఆగాలని అంతా కోరుకుంటున్నారు. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధ జ్వాలలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో ఇరాన్‌తో యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌పై సైనిక చర్యను క్రమంగా తగ్గించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అయితే, కాల్పుల విరమణకు మాత్రం తాను సిద్ధంగా లేనని పేర్కొనడం గమనార్హం. ఇరాన్‌పై సాధించిన సైనిక విజయాలను వివరిస్తూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్టు పెట్టారు. ఇరాన్‌పై మా లక్ష్యాలను చేరుకోవడానికి చాలా దగ్గరగా ఉన్నామన్నారు. మా సైనిక చర్యను ముగించే విషయంపై ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆ దేశ క్షిపణి సామర్థ్యాలను, వైమానిక, నావికా వ్యవస్థలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆ దేశం మరోసారి అణ్వాయుధాలను తయారుచేయకుండా అమెరికా చూసుకుంటుందన్నారు. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే.. తాము తగినవిధంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఇక, అమెరికా దాని మిత్ర దేశాలకు భద్రత కల్పించిందని ట్రంప్ అన్నారు. 'ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ సహా పశ్చిమాసియాలోని మిత్ర దేశాలకు అత్యున్నత స్థాయిలో రక్షణ కల్పిస్తున్నాం' అని రాసుకొచ్చారు.

ఈ సందర్భంగా హర్మూజ్ జలసంధి గురించి కూడా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. దీనిపై ఆధారపడిన దేశాలు నౌకల సురక్షిత ప్రయాణానికి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా రక్షణ కల్పించదని స్పష్టం చేశారు. ఒకవేళ తమ సాయం కోరితే.. సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇరాన్ ముప్పు తొలగిపోయిన తర్వాత ఆ అవసరం ఉండదన్నారు. ఇకపోతే యుద్ధం నేపథ్యంలో ఇంధన సరఫరాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురుపై ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ దేశ చమురు అమ్మకాలకు 30 రోజుల మినహాయింపు జారీ చేసింది. అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఈ విషయాన్ని ప్రకటించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు సరఫరాను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ తాత్కాలిక చర్యతో 14 కోట్ల బ్యారెళ్ల ఇరాన్ చమురు ప్రపంచ మార్కెట్లలోకి వస్తుందన్నారు. ఇప్పటికే సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురు విక్రయించ డానికి మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయని స్పష్టంచేశారు. అమెరికా మినహాయింపులపై ఇరాన్ స్పందించింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లకు సరఫరా చేసేందుకు తమ వద్ద అదనపు ముడి చమురు లేదని టెహ్రాన్ తెలిపింది. ఈ మేరకు ఇరాన్ ఇంధన మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. చమురు సరఫరాపై ఆందోళనలు తగ్గించేందుకే యూఎస్ ఇలాంటి ప్రకటన చేసిందన్నారు.

# ఐకమత్యంతో మున్సిపాలిటీ అభివృద్ధి.

## చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి.




**చేవెళ్ల,సింగిడి:** ఐక్యమత్యంతోనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి అన్నారు. 99రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో మున్సిపల్ కమిషన్ వెంకటేశం, 11వ వార్డు కౌన్సిలర్ ఫైండ్ల మధుసూదన్ రెడ్డిలతో చైర్ పర్సన్ పర్యటించి ప్రత్యేక పారిశుద్ధ్య కార్య క్రమం చేపట్టారు. మున్సిపల్ సిబ్బందితో రోడ్లన్ని శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రజలకు సమయం కేటాయించి వారి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత కౌన్సిలర్లపై ఉంటుందన్నారు. మున్సిపల్ అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేస్తూ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం 11వ వార్డు కౌన్సిలర్ ఫైండ్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... వార్డులో డ్రైనేజీలు, రోడ్ల శుభ్రత, నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు. చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయకుండా తడి, పొడి చెత్త వేరువేరుగా చేసి మున్సిపల్ చెత్త బండిలో వేయాలని సూచించారు. వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, కృష్ణానాయక్, సీనియర్ నాయకులు బాల్వంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, మాజీ వార్డు సభ్యులు రవీందర్ గౌడ్, నాయకులు స్వామి గౌడ్, జగన్ గౌడ్, శివకుమార్ గౌడ్, కలీమ్, ఖదీర్, లియకత్ తదితరులు ఉన్నారు.

# పీఎంజేజేబీవై కింద రూ.2 లక్షల చెక్కు అందజేత

## మరణించిన పాలసీదారుని కుటుంబానికి బ్యాంకు సాయం.




**నల్లబెల్లి, సింగిడి:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజు పల్లి గ్రామానికి చెందిన కక్కెర్ల రాజు (సాంబయ్య కుమారుడు) గత ఏడాది నవంబర్ 30, 2025న అనారోగ్యంతో మరణించారు. ఆయన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నల్లబెల్లి బ్రాంచ్‌లో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పి ఎం జె జె బి వై) పథకం కింద సంవత్సరానికి రూ.436 చెల్లిస్తూ బీమా పొందారు. ఈ నేపథ్యంలో, పాలసీ ప్రకారం రూ.2,00,000 (రెండు లక్షల రూపాయలు) బీమా మొత్తాన్ని సంబంధిత నామినీ, కక్కెర్ల శంకర్ దేవి చెక్కు రూపంలో అందజేశారు. ఈ చెక్కును యూనియన్ బ్యాంక్ వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్రీరామ్ నల్లబెల్లి బ్రాంచ్ మేనేజర్ తేజావత్ నగేష్ , సబ్ మేనేజర్ తేజావత్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది నవీన్ రెడ్డి,క్యాషియర్ రామకృష్ణ బ్యాంక్ మిత్ర అడ్డగట్ల శంకర్ ఇతరులు పాల్గొన్నారు. పీఎంజేజేబీవై పథకం ద్వారా తక్కువ ప్రీమియంతో కుటుంబాలకు ఆర్థిక భద్రత లభిస్తుందని బ్యాంకు అధికారులు తెలిపారు.

## వరి పొలాలను సందర్శించిన

# వ్యవసాయ శాస్త్రవేత్తలు



**భీమదేవరపల్లి, సింగిడి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వీర్లగడ్డ తండా గ్రామంలో వరి పొలాలను ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రానికి చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. గోన్యా నాయక్, డాక్టర్ పద్మజ, హనుమకొండ విభాగ సహాయ వ్యవసాయ సంచాలకుడు ఆది రెడ్డి, భీమదేవరపల్లి మండల వ్యవసాయ అధికారి పద్మ పాల్గొన్నారు.
పరిశీలనలో భాగంగా వరి పంటలో కంకినల్లి సమస్యను శాస్త్రవేత్తలు గుర్తించారు. దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తూ, నివారణ చర్యలుగా ఫెన్‌పైరాక్సిమేట్ 5 శాతం ఈసీ (ఒక మిల్లీలీటరు మందు ఒక లీటరు నీటికి) లేదా స్పైరోమెసిఫెన్ 22.9 శాతం ఎస్‌సీ (ఒకన్నర మిల్లీలీటరు మందు ఒక లీటరు నీటికి) లేదా ప్రొపార్గైట్ 57 శాతం ఈసీ మందులను వర్షాలు తగ్గిన తరువాత పిచికారీ చేయాలని సూచించారు. అలాగే మరో పది రోజుల తరువాత మళ్లీ పొలాలను సందర్శించి పరిస్థితిని పరిశీలిస్తామని శాస్త్రవేత్తలు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుకనూరు సంఘానికి చెందిన వ్యవసాయ అధికారులు అచ్యుత్ రెడ్డి, స్వామి రావు, ప్రశాంత్, వీర్లగడ్డ తండా గ్రామ సర్పంచ్ గుగ్లోతు పూర్ణతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## రంగపురంలో ఉగాది వేడుకలకు ముందస్తు ఏర్పాట్లు,సర్పంచ్‌కు ఆహ్వానం..

### సంప్రదాయబద్ధంగా నిర్వహణకు నిర్ణయం.



**నల్లబెల్లి, సింగిడి:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రంగపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు పాఠశాల ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్పి హెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సూరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు స్వరాజ్యం చందన సహారా బాను తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఉగాది పండుగను సంప్రదాయబద్ధంగా, సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించాలని నిర్ణయించారు. విద్యార్థులలో సాంప్రదాయాలపై అవగాహన పెంపొందించే విధంగా పలు కార్యక్రమాలు చేపట్టాలని చర్చించారు. గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉగాది వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# ఆర్థిక ప్రణాళిక ప్రకారం బ్యాంకర్లు పూర్తి లక్ష్యాలను సాధించాలి




కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, సింగిడి:** ఈ ఆర్థిక సంవత్సరంలోనిర్దేశించుకున్న రూ.5339.27 కోట్ల వార్షిక రుణ ప్రణాళికలో భాగంగాడిసెంబర్ నాటికి రూ.3326.61 కోట్ల వార్షిక రుణం లక్ష్యంగా సాధించడంజరిగిందని, మార్చి 31 లోపు వందశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ఆదర్శ్ సురభి బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లోలీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిసెంబర్ 2025త్రైమాసిక జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపులు, సమన్వయ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వార్షిక ప్రణాళికల్లో నిర్దేశించున్న లక్ష్యాలు, ఇప్పటి వరకు సాధించిన పురోగతిపైఅంశాల వారిగా క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. జిల్లాలో చాలా మంది కష్టజీవులు, చిరుద్యోగులు ఉన్నారని, వారందరినీ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాయోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కల్పించేందుకు బ్యాంకర్లు చర్యలుతీసుకోవాలని సూచించారు. సంవత్సరానికి కేవలం రూ.20 రూపాయాలు, రూ.449రూపాయలు చెల్లిస్తే సరిపోయే భీమా పాలసీకి ఇప్పటి వరకు కేవలం 72162 మందిఖాతాదారులు మాత్రమే భీమా తీసుకున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. స్వయంసహాయక సంఘాల సభ్యులు గ్రామీణ, పట్టణ ప్రాంతంలో కలిపి లక్ష్యకు పైగాఉంటారని, ఇంకా ఉద్యోగులు, శ్రమ జీవులు చాలా మంది భీమా చేయించుకోవడంలో దూరంగా ఉన్నారని తెలిపారు. వారందరికీ అవగాహన కల్పించి బీమా చేయించే బాధ్యతను బ్యాంకర్లు తీసుకోవాలని, అవసరమైతే ప్రత్యేక క్యాంపులునిర్వహించాలని సూచించారు.


ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యోజన,పీఎం స్వనిధి, తదితర పథకాల ద్వారా బ్యాంకు రుణాలకు దరఖాస్తు చేసుకున్నవారి దరఖాస్తులు పరిశీలించి అర్హులైన వారికి రుణం మంజూరు చేయడం అర్హత లేని వారి దరఖాస్తులు తిరస్కరించడం జరగాలి తప్ప నెలల తరబడి బ్యాంకర్లు తమవద్ద పెండింగ్ లో పెట్టు కోవద్దని ఆదేశించారు. విద్యార్థుల ఉన్నత చదువులకు ఇవ్వాల్సిన రుణాలు గృహ నిర్మాణ రంగానికి చాలా తక్కువ మందికి రుణాలు ఇచ్చారని,జిల్లాలో విద్యా రంగానికి, గృహ నిర్మాణానికి రుణాలు ఇచ్చేందుకు చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకోలేని నిరుపేదలకు సైతం కొంత బ్యాంకు రుణాలు అందిస్తే ప్రభుత్వం నుండి బిల్లులు వచ్చాక తిరిగి చెల్లించేందుకు ఆస్కారం ఉందన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే వారికి గృహ రుణాలు ఉదారంగా మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి జరిగేందుకు కొత్తగా పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే వారికి ప్రధానమంత్రి ముద్రా యోజన, స్టాండప్ఇండియా పథకాల కింద రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని సూచించారు. రోజువారీ వ్యాపారాలు చేసుకునే చిన్న వ్యాపారులకు ప్రధానమంత్రి స్వనిధి కింద విరివిగా రుణాలు ఇవ్వాలని,పూచీకత్తు లేని ఈ రుణాలు రూ.20 లక్షల నుండికోటి రూపాయల వరకు ఇస్తుందని, ఈ పథకంపై అవగాహన కల్పించి జిల్లాలోపారిశ్రామిక అభివృద్ధి సాధించేందుకు దోహదపడాలని బ్యాంకర్లను కోరారు. ఇటీవల గ్రామీణ స్వయం ఉపాధి నైపుణ్య శిక్షణ ద్వారా 28 మంది నిరుద్యోగయువతకు వన్ జి.పి., వన్ బి.సి సఖి శిక్షణ ద్వారా ధృవ పత్రాలు పొందారని,వారికి వారి స్వంత గ్రామ పరిధిలో బ్యాంకు బ్యాంక్ కరస్పాండెంట్ (బి.సి)ఉద్యోగ ఉపాధి కల్పించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ లకు, బడుగు బలహీనవర్గాలకు, మహి ళలకు వార్షిక రుణ ప్రణాళికలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు బ్యాంకు రుణాలు మంజూరు చేసి జిల్లా అభి వృద్ధిలో భాగస్వాములుకావాలని బ్యాంకర్లను కోరారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్ బ్యాంకర్లకు, జిల్లా అధికారులకు సమన్వయ కర్తగా ఉంటూ బ్యాంకుల ద్వారా కీర్దేశించుకున్న లక్ష్యాలు, డిసెంబర్ 31 నాటికి సాధించిన లక్ష్యాలపై గణాంకాలతో వివరించారు. రిజర్వు బ్యాంక్ ఎల్.డి.ఒ. చేతన్ గోరేకర్,నాబార్డ్ డిడియం మనోహర్ రెడ్డి, యు.బి.ఐ. చీఫ్ మేనేజర్ ఆశిష్ రంజన్, పిడి ఆర్ డి ఓ ఉమాదేవి, బ్యాంక్ మేనేజర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# పేదింటి ఆడబిడ్డకు అండ, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్.

### -లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన, ఎమ్మెల్యే కాలే యాదయ్య.

### రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి






**చేవెళ్ల, సింగిడి:** పేదింటి ఆడబిడ్డలకు అండ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం అని శాసనసభ్యులు కాలే యాదయ్య రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో ఎం.పీ.డీ.ఓ కార్యాలయంలో మండలానికి సంబంధించిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శాసనసభ్యులు కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, కుటుంబాలపై పెళ్లి ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ పథకం ద్వారా పేదలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సరదా నగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఎమ్మార్వో అన్వర్, సర్పంచులు గుండాల అశోక్, ప్రభాకర్ రెడ్డి,చెన్నయ్య ,అశ్విని, శాంతమ్మ యాదయ్య, సవిత సుభాష్ ,నాయకులు జనార్ధన్ రెడ్డి ,రాహుల్, నారంరెడ్డి, సుభాష్ రెడ్డి, శశిధర్ రెడ్డి ,శ్రీనివాస్ ,గౌరీ, కిషోర్ మహేష్, రఫీక్ , ఇనాయత్ దయాకర్ ,సూర్య,జంగయ్య , పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లను అమలు చేయాలి

## గండిపేట తహసీల్దార్ ఆఫీసులో బిజెపి వినతి



**రాజేంద్రనగర్, సింగిడి:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 'ఆరు గ్యారెంటీల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గండిపేట తాసిలార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ విక్రమ్ రేడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా నిరుద్యోగ భృతి, రైతు భరోసా, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఇస్తామన్న రూ. 2,500 వంటి కీలక హామీల అమలులో ప్రభుత్వం జాప్యం చేస్తోందని మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు అధికారులను కోరారు.
ప్రధాన డిమాండు...
అర్హులైన రైతులందరికీ పెట్టుబడి సాయం తక్షణమే అందించాలి. సాంకేతిక కారణాలు చెప్పకుండా మిగిలిపోయిన రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలి.
ఇళ్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి ఇస్తామన్న ఆర్థిక సాయాన్ని వెంటనే విడుదల చేయాలి. వృద్ధులకు, వితంతువులకు ఇస్తామన్న పెన్షన్ పెంపుపై స్పష్టత ఇవ్వాలి. వినతి పత్రం సమర్పించే ముందు మండల కార్యాలయం బయట బిజెపి కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజలను మోసం చేసే ధోరణి వీడాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో అంజన్ కుమార్ యాదవ్, ఇందిరా రెడ్డి, రవికాంత్ రెడ్డి, వేణు కుమార్, బీరప్ప, అనిత, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి స్కూల్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

### ప్రకృతి ప్రసాదించిన 'షడ్రుచుల' పచ్చడితో నూతన సంవత్సర స్వాగతం

**నిర్మల్ ప్రతినిధి, సింగిడి:** నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలంలోని గుండంపల్లిలోని శ్రీ వాసవి స్కూల్‌లో ఉగాది పర్వదిన వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. తెలుగు నూతన సంవత్సర ఆగమనాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యా యులు కలిసి సంప్రదాయబద్ధంగా ఉగాది పచ్చడిని తయారు చేసి, అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. చిన్నారెడ్డి పాల్గొని, తెలుగు సంవత్సరాది విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు (తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదు) జీవితంలోని సుఖదుఃఖాలకు, కష్టనష్టాలకు సంకేతాలని, వాటన్నింటినీ సమానంగా స్వీకరించడమే ఉగాది సందేశమని విద్యార్థులకు చాలా చక్కగా బోధించారు. మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ, కొత్త లక్ష్యాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాలని ఆయన ఆకాంక్షించారు.
ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు యాటకారి రవి, సాలరీ గంగయ్య, లావణ్య, ఇతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు ఉగాది పచ్చడిని అందజేశారు. పండుగ




నేపథ్యాన్ని వివరిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులలో నూతనోత్సాహాన్ని నింపింది.

## బాసర ట్రిపుల్ ఐటి అక్రమాలపై విజిలెన్స్ విచారణ చేపట్టాలి.

### అసెంబ్లీ లో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ విద్యార్థి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్న పటేల్

**నిర్మల్ ప్రతినిధి సింగిడి:** 2014వ సంవత్సరం నుండి బాసర ట్రిపుల్ ఐటీ లో జరిగిన అవినీతి అక్రమాలపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ డిమాండ్ చేశారు. బుధవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ట్రిబుల్ ఐటి సమస్యలపై మాట్లాడారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ట్రిపుల్ ఐటీ విద్యార్థి తేజస్విని మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ఈ ఘటన జరిగిందన్నారు. సరైన వైద్య సేవలు అందకపోవడం మూలంగానే ఒక నిండు ప్రాణం బలైంది అన్నారు. ట్రిపుల్ ఐటీ లో సమస్యలు రాజ్యమేలుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గత ఆరు సంవత్సరాల క్రితం అప్పటి ఐటీ మంత్రి కేటీఆర్ కొన్ని కంప్యూటర్లు మాత్రమే ఇచ్చారని, విద్యార్థులకు కంప్యూటర్లు, ల్యాప్టాప్ లు లేకపోవడం వలన విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత కాలేకపోతున్నారన్నారు. పేర్లు మార్చి అదే మెస్ కాంట్రాక్టర్లు సంవత్సరాల తరబడి ఉంటున్నారని, నామినేషన్ పద్ధతిని తొలగించి టెండర్లు వేయాలన్నారు. ట్రిపుల్ ఐటీ పర్యవేక్షణకు



పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, విద్యావంతులతో కూడిన ఒక కమిటీని వెయ్యాలన్నారు. మౌలిక సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. నియామకాల ప్రక్రియ పారదర్శకంగా లేదని, సమస్యలు అడిగితే పరీక్షల్లో ఫెయిల్ చేస్తామని అధికారులు విద్యార్థులను బెదిరిస్తున్నారని అన్నారు అక్కడ ఉన్న బేకరీ యజమాని ఇష్టనుసారం గా వ్యవహరిస్తూ అధిక ధరలకు అమ్మి విద్యార్థులను నిలువుగా దోచుకుంటున్నారన్నారు. ఇకనైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు.

## టెక్నాలజీ అభివృద్ధితో విద్యార్థులకు అద్భుత అవకాశాలు

### -ఆంగ్ల ఉపన్యాసకులు డాక్టర్ ఎండి.మహబూబ్ పాషా





**వనపర్తి ప్రతినిధి, సింగిడి:** టెక్నాలజీ అభివృద్ధితో నేడు విద్యార్థులకు ఎన్నో అద్భుత అవకాశాలు అందుబాటులోకి వచ్చాయని ఆంగ్ల ఉపన్యాసకులు డాక్టర్ ఎండి.మహబూబ్ పాషా అన్నారు. వనపర్తి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్) లో ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఎక్స్టెన్షన్ లెక్చర్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంగ్ల ఉపన్యాసకులు డాక్టర్ ఎండి.మహబూబ్‌పాషా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆంగ్ల భాషప్రాముఖ్యతతో పాటు నేటి టెక్నాలజీ ప్రాభావాన్ని మనం పరిశీలించాలని,ఒకప్పుడు ఆంగ్ల భాష నేర్చుకోవడం అంటే పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయులమార్గదర్శకత్వం మాత్రమే ఉండేదని అన్నారు. ఉదాహరణకు ఏఐ ఆధారిత సాధనాలువిద్యార్థులకు వ్యక్తిగతంగా సహాయం చేస్తూ వారి వ్యాకరణ దోషాలను సరిచేసిసరైన వాక్య నిర్మాణాన్ని నేర్పిస్తున్నాయని చెప్పారు. ఇవి కేవలం సందేహ నివృత్తి మాత్రమే కాకుండా మాట్లాడే నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేస్తాయనిఅన్నారు. మీరు ఆంగ్లంలో మాట్లాడటానికి ఎప్పుడూ సంకోచించవద్దని, ఏఐ టూల్స్‌మీతో సంభాషణ చేస్తూ మీ ఉచ్చారణను మెరుగుపరచడంలో సహాయపడతాయనిపేర్కొన్నారు. మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు ప్రాక్టీస్ చేయవచ్చని, ఇదిమీలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని ఆయన వివరించారు. అదే విధంగా ఏఐటెక్నాలజీ మీ రచనా నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేస్తుందని, మీరు రాసినవ్యాసాలను సరిచూసి మరింత మెరుగ్గా ఎలా రాయాలో సూచనలు ఇస్తుందన్నారు. ఈవిధంగా మీరు మీ కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మెరుగుపరచుకోవచ్చని సూచించారు. కాబట్టి భవిష్యత్తులో మీరు విజయవంతమైన వ్యక్తులుగా ఎదగాలంటే ఆంగ్ల భాషపైపట్టు మాత్రమే కాకుండా టెక్నాలజీపై అవగాహన కూడా అత్యంత అవసరమని అన్నారు. ఆంగ్ల భాష పర్సనాలిటీ డెవలప్మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ తో పాటుఎమోషనల్ ఇంటెలిజెన్స్ వంటి అనేక అంశాలు వ్యక్తిత్వ వికాసాన్ని ఎంతోప్రభావితం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ డిపార్ట్మెంట్‌హెచ్వోడి దామ్ సింగ్, లెక్చరర్ మద్దిలేటి, విద్యార్థులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు

# రంజాన్ కానుక..

## ఈద్ కా తోఫా పంపిణీ



**భీమదేవరపల్లి, సింగిడి:**రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలంలో ముస్లిం సోదర సోదరీమణులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున "ఈద్ కా తోఫా" పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల ముస్లిం కుటుంబాలకు చీరలు, పైజామాలు, పిల్లలకు డ్రెస్సు మెటీరియల్‌ను పంపిణీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలయ్య, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఊస కోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కుల అనిల్,యూత్ వైస్ ప్రెసిడెంట్ చిటుకూరి అనిల్, యూత్‌కాంగ్రెస్ అసెంబ్లీ వైస్‌ప్రెసిడెంట్ పోగుల శ్రీకాంత్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపి పాల్గొని లబ్ధిదారులకు కానుకలను అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పండుగల సమయంలో ప్రతి ఒక్కరికీ సంతోషాన్ని పంచడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు డాక్టర్ ముజీబ్ ఇఫ్తార్ విందు



**అమరచింత, సింగిడి:** రం జాన్ పండుగను పురస్కరించుకొనిఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు ఆత్మకూరు పట్టణంలో బుధవారం ప్రజా వైద్యశాల ఆధ్వర్యంలో డాక్టర్ ముజీబ్ స్థానిక మస్జిద్దే నూరులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మౌలానాలు అబ్దుల్ అలీమ్ రషాది ఆఫీస్ అబ్దుల్ ప్రపంచశాంతిని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రతిసంవత్సరం రంజాన్ మాసంలో ఉపవాసం దీక్షలు చేపట్టిన ముస్లింలకు ఈ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ ముజిబ్ తెలిపారు.

## పారిశుధ్య కార్మికులకు సన్మానం



**దమ్మపేట, సింగిడి:** మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామపంచా యతీ కార్యాలయంలో బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా స్థానిక సర్పంచ్ బేతం రుక్మిణి కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులతో కలిసి పారిశుధ్య కార్మిక సిబ్బందిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నిత్యవసర సరుకుల కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని కొనియాడారు. నిరంతరం మంచినీటి సరఫరా జరుగుతున్నాయంటే దానికి కారణం పంచాయితీ సిబ్బంది అని వారి సేవలను గుర్తించి సన్మానించుకోవడం మనందరి బాధ్యతని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఎప్పుడూ చెబుతుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూరం సరస్వతి, పంచాయతీ సెక్రెటరీ రాంబాబు, వార్డు సభ్యులు మోరంపూడి లక్ష్మి నరసమ్మ, రాజిని చెన్నారావు, కుంచం శిరోమణి, శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు బొగ్గం యెహోషువ, దొండపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

### -19 వ వార్డు కౌన్సిలర్ మురళి సాగర్



**వనపర్తి ప్రతినిది ,సింగిడి:** ఇవనపర్తి పట్టణంలో మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని 19వ వార్డు కౌన్సిలర్ సూగూరు మురళి సాగర్ కోరారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో తీవ్రమంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా 19వార్డులో గతవారం రోజులుగా మంచినీటి ఎద్దడి నెలకొన్నదని ఆయన చెప్పారు. ఈ విషయంపైఅధికారులను సంప్రదిస్తే కరెంట్ సమస్య, లీకేజీల సమస్య వల్ల ఆలస్యం జరుగుతుందని చెబుతున్నారని ఆయన అన్నారు. వెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చిమంచినీరు సక్రమంగా అందించే విధంగా చూడాలని మురళీ సాగర్ కోరారు. ఉగాది,రంజాన్ పండుగలు ఒకేసారి రావడం జరుగుతునన్నదని, ఇటువంటి సమయంలో మంచి నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

## పాపయ్య కుంటలోకి మురికినీరు రాకుండా చర్యలు తీసుకోవాలి.

### ఆకుల సతీష్





**కుత్బుల్లాపూర్, సింగిడి:** నిజాంపేట్ సర్కిల్ శ్రీనివాస్ నగర్ కాలనీలో ఉన్న పాపయ్యకుంటలోకి తురక చెరువు నుండి మురికి నీళ్లు కలుస్తున్న సమస్యపై కాలనీ వాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ నాయకత్వంలో నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ ఇంజనీర్ వసంత ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, శ్రీనివాస్ నగర్ కాలనీలో సుమారు ఎనిమిది ఎకరాల్లో విస్తరించి ఉన్న మంచినీటి చెరువు పాపయ్యకుంటలోకి 2022 సంవత్సరంలో తురక చెరువు నుండి మురికి నీళ్ల కాలువను కలపడం వల్ల కాలనీ పరిసరాల్లో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని తెలిపారు. చెరువులో నిల్వ ఉండే మురికి నీళ్ల కారణంగా దోమల సమస్య పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పాపయ్యకుంట నుండి సిరి బాలాజీ అపార్ట్‌మెంట్స్ వరకు ఏర్పాటు చేసిన పైప్‌లైన్ కాల్వ సరిగా లేకపోవడం వల్ల మురికి నీళ్లు, వర్షపు నీళ్లు రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని అన్నారు. తురక చెరువు నుండి వచ్చే మురికి నీళ్లను రాజధాని స్కూల్ నుండి రెడ్డి అవెన్యూ గేటు వద్ద ఉన్న ఎస్ఎన్‌డీపీ లోకి డైవర్షన్ చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పాపయ్యకుంట నుండి సిరి బాలాజీ వరకు ఉన్న పైప్‌లైన్‌ను సరిచేయాలని అధికారులను కోరారు. లేదంటే కాలనీ వాసులతో కలిసి పాపయ్యకుంట వద్ద తురక చెరువు నీళ్లు కలిసే కాల్వను మూసివేస్తామని, అలాగే చెరువును మురికి నీళ్లతో కలుషితం చేసిన మున్సిపల్ అధికారులపై హైకోర్టు, హ్యూమన్ రైట్స్ కమిషన్‌లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై డిప్యూటీ ఇంజనీర్ వసంత స్పందిస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన ప్రపోజల్స్ సిద్ధం చేసి అవసరమైన పనులు చేపడతామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, మహేష్ గుప్తా, మాధవరావు, అరుణ్ రావు, పాండవ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల వికాసానికి క్రీడలు కీలకం: డా.రామేశ్వరరావు

### ఘనంగా ముగిసిన ఎస్.పి.జి.ఎస్ క్రీడా సంబరాలు



**రాజేంద్రనగర్, సింగిడి::** శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, విద్యార్థుల ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తాయని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ రామేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటే భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులుగా రాణించవచ్చని ఆకాంక్షించారు. ఎస్.సి.ఐ ఆధ్వర్యంలోని స్కూల్ ఆఫ్ గ్రాడ్యుయేట్ స్టడీస్ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ జనరల్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల కోసం మంగళ, బుధవారాల్లో నిర్వహించిన 'క్రీడా కౌశల్యం' పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. మొదటి రెండవ సంవత్సరం చదువుతున్న సుమారు 50 మంది విద్యార్థులు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, క్యారమ్స్. ఫుట్‌బాల్, కబడ్డీ, హాకీ, స్విమ్మింగ్ వంటి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ఒలింపిక్స్, ఏషియన్ గేమ్స్ వంటి వేదికలను ప్రేరణగా తీసుకుంటే వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. అశోక్ మాట్లాడుతూ, క్రీడలు ఒత్తిడిని తగ్గిస్తాయని, క్రీడలతో పాటు సంగీతం, సాహిత్యంపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారు: రాకేష్ అజయ్ దీపక్ సూర్య నాగార్జున తేజ సాయికిరణ్ చందు శుభాంకర్ గెలుపొందారు ఈ కార్యక్రమంలో కాలేజీ చీఫ్ లక్ష్మణ్ రావు, డాక్టర్ పి రాజారావు, డాక్టర్ సింధు ముండ, అలిగారాజు, రమావత్ కిషన్, దాసరి మురళి, రఘువీరారెడ్డి, ఛాయా పద్మ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల సమీక్ష..

### జోనల్ కమిషనర్ మండా మకరందు




**రాజేంద్రనగర్, సింగిడి::** రాజేంద్ర నగర్ జోన్ పరిధిలోని అత్తాపూర్ సర్కిల్‌లో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా జోనల్ కమిషనర్ మండా మకరందు, క్షేత్రస్థాయిలో పర్యటించారు. పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే దాని పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధుల ఊడ్చివేత, చెత్త సేకరణ పనులు ఎలాంటి విరామం లేకుండా ప్రతిరోజూ క్రమం తప్పకుండా జరగాలని పీవీఎన్ఆర్ ఫ్లైఓ వర్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించి, అక్కడ ఎప్పటికప్పుడు పరిశుభ్రతను పాటిం చేలా చూడాలని సంబంధిత విభాగాలకు సూచించారు. ప్రధాన రహదారుల వెంట పేరుకుపోయిన నిర్మాణ కూల్చివేత వ్యర్థాలను తక్షణమే తొలగిం చాలని స్పష్టం చేశారు. దీనివల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా ఉంటుందని పేర్కొన్నారు. సిబ్బంది తమ విధుల్లో జాప్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేసేలా పర్య వేక్షణను బలోపేతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అత్తా పూర్ సర్కిల్‌ను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడం తమ ప్రాధా న్యత అని తెలుపుతూ.. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా ప్రజల్లో అవగా హన కల్పించాలని కమిషనర్ సూచించారు. అధికారులు సమన్వ యంతో పనిచేసి పారిశుద్ధ్య నిర్వహణలో రాజీ పడకూడదని ఆదేశించారు. కార్య క్రమంలో అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య, డీఈఈ తిరుపతి, ఏఈఈ ఆశిష్ తివారి పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళ అనుమానాస్పద మృతి

**చేవెళ్ల, సింగిడి::** మతిస్థిమితం లేని మహిళ అనుమానాస్పదంగా అనుమాన స్పదంగా మృతి చెందిన ఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై సతీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. షాబాద్ మండల పరిధిలోని లక్ష్మారావు గూడగ్రామానికి చెందిన జోగు రామచం ద్రయ్య తండ్రి (లెట్ )వెంకటయ్య, మేనత్త పుత్యం సుశీల భర్త (లెట్ ) రామ్ రెడ్డి, వయస్సు 70 సంవత్సరాలు మతిస్థిమితం సరిగా లేదని,గత 15 రోజుల క్రితం, చేవెళ్ల మండలం అల్లవాడ గ్రామంలోని తన చెల్లెలు, రాము లమ్మ భర్త రామయ్య వద్దకు వెళ్లి చూసి వస్తానని, ఇంట్లో నుంచి పోయిందని, కానీ తిరిగి లక్ష్మణా కూడా గ్రామానికి రాలేదని, తేదీ 18 03-2026 రోజు దాదాపు సాయంత్రం 6 గంటల సమయంలో తిమ్మారెడ్డి గూడ పరిధిలోని ఈసీ వాగు పరిసర పరిసర ప్రాంతంలో చనిపోయి ఉన్నట్లుగా, స్థానికులు తిమ్మారెడ్డి గూడ గ్రామవాసులు, లక్ష్మణరావు కూడా గ్రామానికి చెందిన పుత్యము సుశీల భర్త రామ్ రెడ్డిగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు, కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు..

# మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

-నిబద్ధతతో పని చేయాలంటే ఉండండి.. లేదంటే సెలవు పెట్టి వెళ్ళండి
-పాత పద్ధతులు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు: -వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, సింగిడి:** మున్సిపల్ అధికారులు నిబద్ధతతో పనిచేయాలనుకుంటే ఉండండి.. లేదంటే సెలవు పెట్టి వెళ్లాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత పద్ధతులుమార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని ఆయన మండిప డ్డారు. బుధవారం వనపర్తిపట్టణంలో వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సరఫరాపై మున్సిపల్అధికారులు, విద్యుత్ శాఖ, మిషన్ భగీరథ అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేకసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాగునీటికి సంబంధించిన పలు అంశాలపై అధికారులతో చర్చించారు. రామన్ పాడు, ఎర్రగట్టు, కానాయపల్లి, గుంపుగట్టు నుంచి సరఫరా అయ్యే నీటి వినియోగంపై వివరాలుతెలుసుకు న్నారు. పలుచోట్ల అధికారుల నిర్లక్ష్యం వల్ల చిన్న చిన్న సమస్యలుపరిష్కారం కాకపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడినట్లు ఆయన గుర్తించారు. రామన్ పాడు తాగునీటి సరఫరా, మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలకు ఎప్పుడు సమస్యలున్నవెంటనే పరిష్కరించాలని సూచించారు. విద్యుత్ పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఈ తిరుపతయ్య ను ఎమ్మెల్యే కోరారు. మిషన్ భగీరథ నీరుప్రతి ఇంటికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఈఈ కిఎమ్మెల్యే ప్రత్యేకంగా సూచించారు. మున్సిపాలిటీలో తాగునీటి సరఫరాకు నియమించిన 74 మంది ఉద్యోగస్తులు ఇతరత్రాపనులు చేస్తున్నారని, వారిని వెంటనే మాన్పించి కేవలం తాగునీటి సరఫరాపనిని అప్పగించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. వాటర్ లైన్మెన్ లతో మాట్లాడి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిన్న చిన్న సమస్యలనువెంటనే పరిష్కరించాలని, పట్టణంలోని కాలనీలలో గల నల్లాలకు ఆఫ్ ఆన్‌నియంత్రిక లేకపోవడంతో తాగునీరు వృథా అవుతుందని లైన్మెన్లు ఎమ్మెల్యేదృష్టికి తీసుకొచ్చారు. దాదాపు 200 బోర్లు ఉన్నాయని, అందులో కొన్నిచోట్లో మోటర్లు లేక నిరుపయోగంగా ఉన్నాయని, ప్రతి బోరు వినియోగంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బుగ్గపల్లి తండా, గుంపుగట్టు వద్దవిలాంటి విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకుఎమ్మెల్యే సూచించారు. మున్సిపాలిటీలో కావలసినంత మాన్ పవర్ పెంచుకోవాలని, ఎక్కడ సమస్య ఉన్నవెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు. అధికారులు ప్రతిరోజు జరిగే రోజువారివివరాలను మున్సిపల్ చైర్మన్ కు వివరించాలని, అదేవిధంగా ప్రత్యేక సమయం కేటాయించుకుని పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. పని చేయాలనుకుంటే పాతపద్ధతులు మానుకోవాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిమాత్రం లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో తాగునీటి సమస్యలన్నీ పరిష్కారం అవ్వాలని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిఈ యూనుస్, ఎఈ ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# హలీం హౌజ్‌లో మాజీమంత్రి నిరంజన్ రెడ్డి సందడి

-రంజాన్ పండుగ సందర్భంగాయువతతో ఆత్మీయ ఆలింగనాలు
ఆత్మీయ పలకరింపుతో సెల్ఫీలతో సంబరాలు ప్రారంభించిన నిరంజన్ రెడ్డి







**వనపర్తి ప్రతినిధి, సింగిడి:** వనపర్తి పట్టణంలో బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హలీం హౌస్ లో సందడి చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా యువతతో ఆత్మీయ అలింగణాలు, పలకరింపులు, సెల్ఫీలతోముందస్తు సంబరాలను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పారంభించారు. హలీం హౌజ్‌యాజమానుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సందర్శించిఉత్సాహంగా, ఆహ్లాద వాతావరణంలో కొద్దిసేపు సందడి చేశారు. అక్కడికి హలీంరుచి చూడడా నికి వచ్చిన వినియోగదారులను ఆత్మీయంగా పలకరించి హలీంప్రత్యేక తను వివరిస్తూ నిర్వాహకులు నాణ్యభంతమైన, రుచికరమైన, శుచి, శుభ్రతఉన్న హలీం అందిస్తున్నారా... అని ఆరా తీశారు. వినియోగదారులు సంతృప్తి వ్యక్తం చేయడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హలీం హౌజ్ లను కలియతిరిగి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముందస్తు రంజాన్ వేడుకలను ప్రారంభించారు. ముస్లిం సోదరులను ఆత్మీయంగాపలకరించి సెల్ఫీలు దిగి ఉత్సాహపరిచారు. హలీం హౌజ్ యాజ మానులు నిరంజన్‌రెడ్డికి స్వాగతం పలికి సంప్రదాయ దుస్తులతో సన్మానించారు.

**-యువతకు స్ఫూర్తిగా నిలిచిన విద్యార్థులను అభినందించిన మాజీ మంత్రి**

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హలీం హౌజ్ లను సందర్శించిన సందర్భంగా అరుదైన సంఘటన ఎదురైంది. ఖమ్మం, మచిలీపట్నంకు చెందిన జె.ఎన్.టి.యు విద్యార్థులు భరత్, శ్రీనివాస్‌చదువుకుంటూ తమ ఖర్చుల కోసం హలీం హౌజ్ లో పనిచేయడం చూసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆ విద్యార్థులను అభినందించి మీరు యువతకుస్ఫూర్తిగా నిలుస్తారని కొనియాడారు. వారిని మెచ్చుకొని చిరు నగదును మాజీమంత్రి అందించబోగా విద్యార్థులు సున్నితంగా తిరస్కరించి మీరు మాభవిష్యత్తు కోసం జె.ఎన్.టి. యు కళాశాల తెచ్చారని, అదే మాకు పెద్ద బహుమతిఅని విద్యార్థులు అనడంతో అక్కడ ఉన్న వాళ్ళంతా చప్పట్లతో విద్యార్థులు విశ్వసనీయతను మెచ్చుకున్నారు. నిరంజన్ రెడ్డి వెంట వాకిటి శ్రీధర్,నందిమల్ల అశోక్, శ్రీకర్ గౌడ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, జోహెబ్ హుస్సేన్,చిట్యాల రాము, సమద్, గులాం ఖాదర్ ఖాన్, జహంగీర్, ఇమ్రాన్, ఆరీఫ్, ఏ.కే.పాషా, ఫజల్, అసద్, ముద్దు సార్‌లు ఉన్నారు.

# నల్లమల్లీష్ ఆదర్శ మహిళా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు.

### సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం: కొలను హనుమంత రెడ్డి






**కుత్బుల్లాపూర్, సింగిడి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నల్లమల్లీస్ ఆదర్శ మహిళా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. నల్లమల్లీస్ ఆదర్శ మహిళా చారిటబుల్ ట్రస్ట్ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవ వేడుకలను ఆయన ప్రారంభించారు. అనంతరం కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్ పర్సన్ , ఫౌండర్, ఛైర్పర్సన్ నల్లమల్లి జయలక్ష్మి (రాధ), ఉపాధ్యక్షులు జిల్లా శ్రీదేవి, కల్చరల్ కమిటీ ఛైర్పర్సన్ దేవరశెట్టి శ్రావంతి , ట్రస్ట్ సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నటుడు కనకం వెంకట్‌కు ఘన సన్మానం




**కరీంనగర్, సింగిడి:** కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ రోడ్‌లోని కృషి ఫంక్షన్ హాల్‌లో కనకం కుటుంబ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కనకం కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన సినీ నటుడు కనకం వెంకట్‌ను ప్రత్యేకంగా సన్మానించారు. యూట్యూబ్ షార్ట్ ఫిలింలతో తన నటన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన, ఇటీవల పలు చిత్రాల్లో నటిస్తూ గుర్తింపు పొందినందుకు మెమెంటో అందజేశారు. కార్యక్రమాన్ని కనకం వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు కనకం రమణయ్య కుటుంబ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. అనంతరం మరణించిన కమిటీ సభ్యుడు, సొసైటీ కోశాధికారి కనకం విజయ్‌తో పాటు అమరులైన కుటుంబ సభ్యులకు రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులు అర్పించారు. తరువాత వివిధ జిల్లాలు, గ్రామాల నుంచి వచ్చిన కుటుంబ సభ్యుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. భోజ నాల అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన కనకం కుటుంబ సభ్యులకు "కనకం గోల్డెన్ స్టార్ పురస్కార్--2026" అందజేసి ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి కుటుంబ సభ్యుడికి, ముఖ్యంగా ఆడబిడ్డలకు ఆత్మీయ జ్ఞాపిక లను అందజేశారు. భవిష్యత్తులో కనకం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన సేవా కార్యక్ర మాలు, విరాళాల సేకరణ, సమ్మేళనాల నిర్వహణపై పలువురు వక్తలు సూచనలు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కనకం రమణయ్య మాట్లాడుతూ, 2002 నుంచి కనకం సంక్షేమ సంఘం ద్వారా కుటుంబ సభ్యుల నుంచి సేకరించిన విరాళాలతో నిరుపేదలు, వృద్ధులు, బాలికలు, విద్యార్థులకు సహాయం అందిస్తున్నామని తెలిపారు. కుటుంబ ఐక్యతను పెంపొందిస్తూ, సేవా భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సుమారు 200 మంది కుటుంబ సభ్యులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి కవి, రచయిత, ప్రభుత్వ ఉపాధ్యా యుడు కనకం శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఉపా ధ్యక్షులు కనకం సమ్మయ్య, కార్యదర్శి కనకంతిరుపతి, సహాయ కార్యదర్శి కనకం శంకర్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కనకం నాగరాజు, కమిటీ సభ్యులు సలహాదారులు పాల్గొన్నారు.

# దుండిగల్ డబల్ బెడ్ రూమ్ సముదాయంలో నీటి కొరతకు పరిష్కారం

ఎంపీ లార్డ్స్ నిధులు 36 లక్షలతో బోరు బావులు తవ్వకం.
బోరు బావుల పనులు ప్రారంభించిన మేడ్చల్ జిల్లా బిజెపి ఇంచార్జ్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి



**కుత్బుల్లాపూర్, సింగిడి:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో ఏర్పడిన నీటి కొరతకు 36 లక్షల ఎంపీ నిధులతో నీటి కొరతకు శాశ్వత పరిష్కారం లభించేలా మేడ్చల్ జిల్లా బిజెపి ఇన్చార్జ్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి బోరుబావుల తవ్వకం పనులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డా ఎస్ మల్లారెడ్డి మాట్లాడుతూ దుండిగల్ సర్కిల్ బిజెపి నాయకుల ప్రత్యేక చొరవతో వారు ఎదుర్కొంటున్న మంచి నీటి సమస్యను ఎంపీ ఈటల రాజేందర్ దృష్టి తీసుకు వెళ్లడం జరిగింది. దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో ఏర్పడిన నీటి కొరతను తీర్చుటకు ఎంపీ చలించి పార్లమెంట్ పరిధిలో ఎక్కడెక్కడ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నాయో అక్కడ ఏమేం సమస్యలు ఉన్నాయి అని వెంటనే సమస్యకు పరిష్కారం చూడమని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎంపీ లార్డ్స్ నిధులతో దుండిగల్ డబుల్ బెడ్ రూముల సముదాయంలో 36 లక్షలతో బోర్లు శాంక్షన్ చేయించడంతో బోరు బావులు తవ్వించే పనులు ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా విద్యుత్ దీపాలు ,డ్రైనేజీ, ఎస్టిపి,రేషన్ షాపులు, లాంటి సమస్యలు స్థానిక బీజేపీ నాయకుల దృష్టికి తీసుకు వస్తే బిజెపి పార్టీ పక్షాన ముందుండి పరిష్కా రానికి చొరవ తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. దుండిగల్ సర్కిల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకము ద్వారా అర్హులైన పేదలకు ఇండ్లు కేటాయిస్తే కెసిఆర్ మేము ఇచ్చామని జబ్బలు చర్చుకోవడం, హంగామా చేయడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ప్రస్తుత అధికార పార్టీ సీఎం రేవంత్ రెడ్డి అరకు లేని పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే దరఖాస్తుదారులకు ప్లాటు ఉందని ఇల్లు ఉందని కరెంటు మీటరు కారు ఉన్నాయని సాకులు చెబుతూ ఇండ్లు మంజూరు చేయకుండా కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసం అని తప్పు పట్టారు. బీజేపీ ప్రభుత్వం పీఎంఏవై పథకము ద్వారా ఇండ్లు ఇచ్చింది, ఈరోజు ఎంపీ లాడ్స్ నిధుల తో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టడంలో నిజాయితీ లేదా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాలనీ వాసులు, సామాన్య పేద ప్రజలు వారి ప్రధాన సమస్య మంచి నీళ్లు, పేద ప్రజలు ఒక్కొక్క బ్లాక్ వాళ్ళు నెలకు 50వేల నుండి లక్ష వరకు డబ్బులు పెట్టి నీళ్లు కొనాల్సి వస్తుంది. వారి సమస్య అర్థం చేసుకొని ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్తే ప్రజల నీటి కష్టాలను గుర్తించి వెంటనే అవసరమైన చోట ఒకేసారి 9 బోర్ల తో వారి దాహర్తి తీర్చడానికి ప్రత్యేక చర్యలు చేపట్టిన మహనీయుడని కొనియాడారు. ఇప్పటికే దుండిగల్ సర్కిల్ పరిధిలో మొదట బౌరంపేట్ ప్రభుత్వ పాఠశాల, గండిమైసమ్మ , బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ లు,ఈరోజు దుండిగల్, డబల్ బెడ్ రూమ్ లలో మొత్తం 17 కు పైగా బోర్లు వేయించి ప్రజల నీటి కష్టాలను తీర్చాడని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వర్, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు శ్యామ్ రావ్, మున్సిపల్ ఉపాధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు,ఆకుల విజయ్, తలారి రాజకుమార్, వెంకటేష్ నాయక్, టింకు, కానీ వాసులు పాల్గొన్నారు.




## దేవేందర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు



**కీసర, సింగిడి:** కీసర సర్కిల్, నాగారం డివిజన్ నాయకులు మాజీ హోమ్ మినిస్టర్ రాజ్యసభ సభ్యులు దేవేందర్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంలో పుట్టినరోజు సాల్వాను సత్కరించి కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి మల్లేష్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, మెరుగు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


## లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శిగా బనూరి శివ శంకర్ గౌడ్ నియామకం



**చేవెళ్ల, సింగిడి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చెవెళ్ళ నియోజకవర్గ (లేబర్ సెల్) ప్రధాన కార్యదర్శిగా బనూరి శివ శంకర్ గౌడ్‌ను నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. రంగారెడ్డి జిల్లా, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీ జ్యోతి భీమ్ భరత్, వారి నివాసంలో నియామక పత్రం అందజేశారు..చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం, తొల్కట్టా గ్రామానికి చెందిన బనూరి శివ శంకర్ గౌడ్‌కు బాధ్యతలు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టి యుసి నాయకత్వంలో పారిశ్రామిక, అసంఘ టిత కార్మికులను సంఘటితం చేసి, వారి సమస్యలను పరిష్కరిం చడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రతి కార్మికుడికి అందించేందుకు తాను కట్టుబడి ఉన్నానని ఆయన అన్నారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, సంబంధిత అధికారులు సహకరించాలని ఆయన అభ్యర్థిం చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ కార్మిక సంఘం అధ్యక్షుడు సయ్యద్ వసీం అహ్మద్ తదితరులు పాల్గొన్నారు..

## దస్తగిరిపల్లిలో రేషన్ పంపిణీకి మార్గం సుగమం

సర్పంచ్ వినతిపై స్పందించిన ఎంఆర్వో...
వచ్చే నెల నుంచే గ్రామంలోనే సరఫరా




**నల్లబెల్లి, సింగిడి::** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం దస్తగిరిపల్లి గ్రామ ప్రజలకు సౌకర్యంగా రేషన్ సరుకులు అందించాలనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ పులి రమేష్ చేసిన వినతికి అధికారులు సానుకూలంగా స్పందించారు. ఇప్పటివరకు ఇతర ప్రాంతాలకు వెళ్లి రేషన్ తీసుకోవాల్సి వస్తున్న గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గ్రామంలోనే రేషన్ బియ్యం పంపిణీ చేయాలని కోరుతూ సర్పంచ్ నల్లబెల్లి మండల తహసిల్దార్ ముప్పు కృష్ణ కి వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిపై వెంటనే స్పందించిన తాహసిల్దార్ వచ్చే నెల నుండి దస్తగిరిపల్లి గ్రామంలోనే రేషన్ బియ్యం పంపిణీ చేయాలని సంబంధిత డీలర్‌కు ఆదేశాలు జారీ చేశారు. గ్రామ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
ఈ అంశాన్ని మరింత పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని నర్సంపేట ఆర్డీవో కూడా విజ్ఞాపన పత్రాన్ని పంపించారు. అధికారులు తీసుకున్న ఈ నిర్ణయంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోనే రేషన్ సరుకులు అందుబాటులోకి రావడం వల్ల మహిళలు, వృద్ధులు, కార్మికులకు ఎంతో ఉపశమనం కలగనుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# బీసీలకు బడ్జెట్‌లో 50 వేల కోట్లు కేటాయించాలి..

బిసి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి...
బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి...
బీసీ సాధికారత సంఘం ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెల్లడి...





**ఆర్మూర్, సింగిడి:** ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే బడ్జెట్ 50 వేల కోట్లు కేటాయించాలని, బీసీ సాధికారత సంఘం, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ సం ఘం బుస్సాపూర్ శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని, బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెట్టాలని, బిసి చట్టబద్ధత కల్పించాలని, బీసీ విద్యార్థులకు పీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు వెంటనే అందించాలని, బీసీ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులు పెరుగుతున్న నేపథ్యంలో బీసీలకు ప్రత్యేక చట్ట పరిరక్షణ అమలు చేయాలని బుస్సాపూర్ శంకర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రకటించిన 6 గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేసి అందించాలన్నారు. బీసీలకు ఉద్యోగాల్లో, రాజకీయాల్లో, విద్యా, వైద్యం 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి అందించాలన్నారు.

**మాజీ హోంమంత్రిని సన్మానించిన బీసీ సాధికారత రాష్ట్ర అధ్యక్షులు...**

ఉమ్మడి ఏపీ మాజీ హోంమంత్రి, రాజ్యసభ సభ్యులు టి. దేవేందర్ గౌడ్ ను బీసీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు, బీసీ సాధికరిత సంఘం శంకర్ మాజీ హోంమంత్రి పి. దేవేందర్ గౌడ్ ను సాదరంగా ఆహ్వానించి పుష్పగుచ్చాలు అందించి, సత్కరించి అభినందనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారత సంఘం, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రకాంత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాందాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రేఖా ప్రసాద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సునంద మాయక, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి సోనీ పటేల్, రాష్ట్ర కార్యదర్శి ఆనంద స్వామి, జిల్లా కార్యదర్శి నరేందర్ చందా లియా, జిల్లా కార్యదర్శి నవీన్, జిల్లా ప్రచార కార్యదర్శి మమత, జిల్లా కార్యదర్శి తిరుపతి, పలువురు బీసీ నాయకులు, పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్ సెంటర్ ప్రారంభించిన సీఈ అశోక్.



**కాగజ్‌నగర్,సింగిడి:** కాగజ్‌నగర్‌లో గత 20 సంవత్సరా లుగా నిరుపయోగంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల ప్రత్యేక నిర్వహణమం మ్మత్తుల కేంద్రం ఎస్ పి ఎం ఎ టీ ఆర్ ఇ ఎట్టకేలకు పునరుద్ధరించ బడింది. బుధవారం హన్మకొండ కార్పొరేట్ కార్యాలయ చీఫ్ ఇంజనీర్ బి.అశోక్ ఈ కేంద్రాన్ని సందర్శించి అధికారికంగా పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈ జిల్లాలోని విద్యుత్ అధికారులతో సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఆయన ఆదేశించారుకాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్లను నిర్దేశిత సమయంలోనే మార్చాలి.ట్రాన్స్‌ఫార్మర్ల ప్రత్యేక నిర్వహణ స్పెషల్ మైంటెనెన్సు నిరంతరం కొనసాగాలి.ఎక్కడైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి. ఈ కార్యక్రమంలో ఎస్ఈ జాడే ఉత్తం, డివిజనల్ ఇంజనీర్ బి. వీరేశ, డిఈ టెక్నికల్ వి. సుధాకర్, ఎస్.ఏ.ఓ దేవిదాసు, ఏడీఈ ఎస్పిఎం ఎ టీఆర్ఇపి. శ్రీనివాస్, కాగజ్‌నగర్ ఏడీఈ ఇర్ఫాన్, సంతోష్, ఆసిఫాబాద్ ఏడీఈ శ్రీనివాస్, ఏఏఓలు రాజ మల్లయ్య, చంద్రమోహన్ జిల్లాలోని సెక్షన్ ఏఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ కేంద్రం అందుబాటులోకి రావడంతో ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తులు వేగవంతమై, విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత మెరుగుపడనుంది విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

## డాక్టర్ తుమ్మల దేవరావుకు బి.ఎన్.శాస్త్రి దర్మనిధి పురస్కారం ప్రదానం



**నిర్మల్ ప్రతినిధి, సింగిడి:** హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ వేదికగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ చరిత్ర పరిశోధకులు, రచయిత డాక్టర్ తుమ్మల దేవరావ్‌కు ప్రతిష్ఠాత్మక 'బి.ఎన్. శాస్త్రి ధర్మనిధి పురస్కారం' అందజేశారు. పరిషత్ అధ్యక్షులు డాక్టర్ ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో, ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు చేతుల మీదుగా దేవరావ్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. పురస్కారంలో భాగంగా ఆయనకు రూ. 5000 నగదు, ప్రశంసా పత్రం, శాలువా ,మెమెంటోతో ఘనంగా సత్కరించారు.నిర్మల్ జిల్లాకు చెందిన 17 పురాతన శాసనాలు, బౌద్ధ, జైన ప్రతిమలు మరియు కోట్ల ఏళ్ల నాటి శిలాజాలను తన పరిశోధనల ద్వారా వెలుగులోకి తెచ్చిన దేవరావ్ కృషిని వక్తలు ఈ సందర్భంగా కొనియాడారు. మట్టి గర్భంలో కలిసిపోయిన చరిత్రను వెలికితీసి, ప్రాచీన వస్తువులను భద్రపరచడంలో ఆయన చూపిన చొరవ అభినందనీయమని ప్రశంసించారు. సాహితీ రంగంలోనూ 'మట్టి పాదాలు', 'జంగిలి', 'నిర్మల్ జిల్లా చరిత్ర' వంటి రచనలతో గుర్తింపు పొందిన దేవరావ్, గతంలో తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కారం, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ పరిశోధక అవార్డు మరియు సినారె పురస్కారం వంటి అనేక గౌరవాలను అందుకున్నారు. ఈ పురస్కారం దక్కినందుకు నిర్మల్ సాహితీ మిత్రులు డాక్టర్ అప్పాల చక్రధారి, డాక్టర్ దామెర రాములు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ దేవరావ్‌కు అభినందనలు తెలిపారు.

## హుజూరాబాద్‌లో ఇఫ్తార్ విందు





**హుజూరాబాద్,సింగిడి:** పవిత్ర రంజాన్ మాసం సం దర్భంగా తెలంగాణ ప్రభుత్వం హుజూరా బాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన దావత్ – ఎ – ఇఫ్తార్ విందులో హుజూరా బాద్ మున్సిపల్ చైర్పర్సన్ సుహాసిని రాంనాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ రంజాన్ మాసం ఒక పండుగ మాత్రమే కాదు.విలువలను గుర్తుచేసే పవిత్ర మాసం. నెలరోజులపాటు ఆత్మశుద్ధితో పరులకు సహకారం అందిస్తూ అందరితో సత్సంబంధాలను కొనసాగించడమే రంజాన్ మాసం పవిత్రత" అని పేర్కొన్నారు.హుజూరాబాద్ పట్టణంలో ముస్లిం సోదరులతో కలిసి "దావత్–ఎ–ఇఫ్తార్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని,పట్టణంలో అందరూ సోదరభావంతో మెలిగి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపి దాం అన్నారు.మైనార్టీల సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్వయం ఉపాధికి పెద్దపీట వేస్తున్నాం అన్నారు.అన్ని మతాలకు చెందిన వారు కలిసికట్టుగా సోదరభావంతో ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముం దుకు నడిపించుకుందామని విందు సందర్భంగా పిలుపునిచ్చారు. రాష్ట్రం లో మైనారిటీ అభ్యున్నతికి సాధ్యమైనంత మేరకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ ఇఫ్తార్ విందులో జామే మస్జిద్ ఈద్గా ఒ ఖబ్రస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, మస్జిద్ – ఎ – బిహార్ అధ్యక్షుడు షేక్ ఫయాజ్,మున్సిపల్ కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు,మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కాంగ్రెస్ఇచ్చిన హామీలను అమలు చేసి అందించాలి

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి





**ఆర్మూర్, సింగిడి:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీలు గుప్పించి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోతున్న, ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేసి అందించిన దాఖలు లేవని, వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి అందించాలని మెర్డాడ్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శివానందరెడ్డి అన్నారు. మంగళవారం రోజున బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శివానందరెడ్డి ఆధ్వర్యంలో మోర్తాడ్ బస్టాండ్ నుండి రెవెన్యూ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, మండల రెవెన్యూ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి, మోర్తాడ్ తాసిల్దార్ కు మండల బిజెపి నాయకులు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఎన్నికల్లో మోసపూరితమైన హామీలు ఇచ్చి, గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేసి ప్రజలకు అందించిన దాఖలు లేవని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరుచుకొని పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, రైతు భరోసా, కళ్యాణ లక్ష్మీ పథకం కింద తులం బంగారం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులకు అందిస్తున్నా స్కూటీలు, నిరుద్యోగ భృతి అందించాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శివానందరెడ్డి ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా దా మొక్కజొన్న పంట చేతికి వచ్చిందని, రైతులకు మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీకి చెందిన బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ పుప్పల నరేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అలిశెట్టి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పట్నపురం సంతోష్, బొబిడే మోహన్, ముత్యం రెడ్డి, కిరణ్ ప్రకాష్, వెంచిరాల గంగారెడ్డి, ఆకుల నవీన్, నందవన నరసయ్య, పాక శ్రీనివాస్, దేవేందర్, వెల్మ పెద్ద గంగాధర్, గున్నాల అశోక్, గట్ట సురేష్, మైలారం ప్రవీణ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యల పరిష్కారంలో విఫలమైన ప్రభుత్వం

-మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి
-రుణమాఫీ విషయంలో మాట తప్పిన సర్కార్
-ధరణికి నకలుగా మారిన భూ భారతి
-రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం
-కలెక్టరేట్ వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన



**ఖమ్మం, సింగిడి:** రైతాంగ సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. రైతులకు ఇచ్చిన ఏ హామీని ఈ ప్రభుత్వం అమలు చేయలేదని ఆయన తెలిపారు. ప్రభుత్వ ధోరణి మారకపోతే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. కలెక్టరేట్ కు వాహనాల పోకిలుండా అడ్డుకున్నారు. పెద్ద ఎత్తున రైతులు నినాదాలు చేశారు. ఆందోళనను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ కేసీఆర్ బాటలోనే తెలంగాణ ప్రభుత్వం రైతాంగ విషయంలో వయనిస్తుందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ లో పత్తి పంట దెబ్బతిన్న తర్వాత రైతులు రెండవ పంటగా మొక్కజొన్నను సాగు చేశారని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 12 లక్షల ఎకరాల్లో మొక్కజొన్నను సాగు చేశారని ఆయన తెలిపారు. ప్రభుత్వ వైఖరి కారణంగా మొక్కజొన్నపై రైతులు ఆశలు ఆవి ఆశలుగాయని మొక్కజొన్నకు మద్దతు ధర రూ. 2400 ఉండగా ఎగుమతులు నిలిపివేయడం, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయకపోవడంతో క్వింటాకు రూ.1200 నుంచి రూ.1300లకు మాత్రమే ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం మార్క్‌ఫెడ్ రంగంలోకి దించి రూ.2400 చొప్పున కొనుగోలు చేయాలన్నారు. రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ సర్కార్ మాట తప్పిందని ఇప్పటికే రైతు భరోసా సంబంధించి ఒక సీజన్ తప్పించిందని ఇప్పుడు మార్చి వచ్చిన రైతు భరోసా డబ్బులు వేయలేదని 22 నుంచి వేస్తామని చెబుతున్నా దశల వారీ అంటున్నారని అంతిమంగా ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పడం లేదని హేమంతరావు తెలిపారు. పెట్టుబడికి అందించాల్సిన సాయం వ్యవసాయం ముగిసిన తర్వాత అందిస్తారా అని ఆయన ప్రశ్నించారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ప్రభుత్వం ఆ కొత్త బ్యాంకుల చెబుతూ రుణమాఫీ పూర్తయిందని ప్రకటించడం శోచనీయమన్నారు. రెండు లక్షల పైబడిన సొమ్మును రైతులు చెల్లిస్తే రెండు లక్షల రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుందని మంత్రులు ప్రకటించారని కానీ ఇంత వరకు ఆ పని చేయకుండానే రుణమాఫీ పూర్తయిందని ఎలా ప్రకటిస్తారని హేమంతరావు ప్రశ్నించారు. పంటల బీమాను అమలు చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఐదు సీజన్లు గడిచినా పంటల బీమాను అమలు చేయలేదని ఆయన తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్ నుంచైనా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భూ భారతి ధరణికి నకలుగా మారిందని 9.25 లక్షల కేసులు పెండింగ్ లో ఉన్నాయని రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిసిఎల్ఎ నిబంధనలు సాదా బైనామా అంటూ కాలయాపన చేయడం తగదన్నారు. రైతాంగ 1/2సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని లేకపోతే ఆగ్రహానికి గురికాక తప్పదని హేమంతరావు హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, పావులూరి మల్లికార్జున్, సీతారాములు, బానోత్ రాంకోటి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పి. వెంకట నర్సయ్య, పగిళ్ల వీరభద్రం, పుచ్చకాయల సుధాకర్, దొబ్బల వెంగళరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల సింగిడి:** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గంభీరా పుపేట మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హెచ్ సి)ను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. పలువురు రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో ఏ ఏ సేవలు అందుబాటులో ఉన్నాయో వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఇన్ పేషంట్ వార్డులు, మందుల ఫ్యాక్ గది, స్టోర్ రూమ్, వ్యాక్సినేషన్ గది,ఎక్స్ రే గది, యునాని హాస్పిటల్, ఆసుపత్రి ఆవరణ అంతా పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండాలని ఎంపీడీఓకు సూచించారు. ఆసుప త్రిలో అవసరమైన మరమ్మత్తు పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, జిల్లా వైద్య అధికారి రజిత, డీసీ హెచ్ ఎస్ రవీందర్, సర్పంచ్ మల్లుగారి పద్మ, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, డాక్టర్ సృజన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్

## కంట్రోల్ రూమ్ ఏర్పాటు

వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక ఏర్పాట్లు

**రాజన్న సిరిసిల్ల, సింగిడి:** జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాపై పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి ఎల్పీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఎల్‌పీజీ గ్యాస్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించేందుకు టి. సృజన, వి. వినాయక్ ల ను ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే వినియోగదారులు 8008429738 ఫోన్ నంబర్‌కు సంప్రదించి తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చని తెలిపారు.జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కంట్రోల్ రూమ్ ద్వారా ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా, పంపిణీకి సంబంధించిన సమస్యలను పర్యవేక్షించడంతో పాటు వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి, పరిష్కారపు చర్యలు తీసుకుంటామన్నారు.కంట్రోల్ రూమ్‌లో నమోదు అయ్యే ఫిర్యాదులను సంబంధిత అధికారులు, ఎల్‌పీజీ గ్యాస్ ఏజెన్సీలకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## రెండున్నర లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసీని అందించిన మంత్రి పొన్నం

**భీమదేవరపల్లి, సింగిడి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన సంగ రాజయ్యకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రెండున్నర లక్షల రూపాయల ఎల్ఓసీ మంజూరు చేసింది. ఇటీవల సంగ రాజయ్య ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆయన హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి, వారి కుటుంబం ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకుని సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 2.5 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గట్ల నర్సింగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బాధిత కుటుంబ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఇలాంటి సహాయంతో ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తోందని వారు పేర్కొన్నారు.

## ఎస్సైను ,సన్మానించి అభినందించిన బీసీ రాష్ట్ర నాయకులు



**ఆర్మూర్, సింగిడి:** బాల్కొండ నియోజకవర్గం సెట్పల్లి గ్రామానికి చెందిన గురిజాల లింబాద్రి నిర్మల్ జిల్లా కేంద్రంలో గల రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా, విధులు నిర్వహిస్తున్న గురిజాల లింబాద్రిని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి ఎస్సైని, పూలమాలలు అందించి, శాలువా కప్పి సన్మానించి అభినందించారు. బీసీకి చెందిన ఎస్.ఐ. తమ నియోజకవర్గానికి చెందిన అధికారి కావడం వల్ల సన్మానించడం జరిగిందని ఆయన తెలిపారు. అంతేకాకుండా నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలా కాంపౌండర్ గా విధులు నిర్వహిస్తున్న అడెపు రమేష్, తోటి ఆస్పత్రి వైద్య సిబ్బందిలో సిబ్బందితోపాటు ప్రజా పాలన, ప్రజాలికతో భాగంగా ముఖ్య పాదలను, చెత్త చెదారం తొలగించే కార్యక్రమంలో కాలికి గాయం కావడం జరిగింది. గాయపడ్డ కాంపౌండర్ అడెపు రమేష్ ను చికిత్స నిమిత్తం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి నిర్మల్ జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అడెపు రమేష్ ను పరామర్శించి, పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో గల వైద్యులతో మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులను కోరారు.




## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై తప్పుడు ప్రచారాలు ఆపాలి

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్

**వేములవాడ, సింగిడి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌పై తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఆది శ్రీనివాస్ ధరిండే వాడ్ కోటి రూపాయలదని కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా, వివిధ ఛానళ్లలో ఫేక్ న్యూస్ ద్వారా ప్రచారం చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఈ నకిలీ ప్రచారాల వెనుక కేటీఆర్, హరీష్ రావుల హస్తముందని ఆరోపించారు. ప్రజల్లో నిత్యం ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రజానాయకుడైన ఆది శ్రీనివాస్‌పై బురదజల్లే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సాధారణ కార్యకర్త రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, నేడు ప్రభుత్వ విప్‌గా రాష్ట్రవ్యాప్తంగా మన్ననలు పొందుతున్న నాయకుడు ఆది శ్రీనివాస్ అని కొనియాడారు. బీసీ నాయకుడిగా ఎదుగుతున్న ఆయనపై అసత్య ప్రచారాలు చేయడం దురదృష్టకరం అని అన్నారు. తప్పుడు వార్తలు ప్రసారం చేసిన టీవీ యాజమాన్యం వెంటనే క్షమాపణలు చెప్పాలని కనికరపు రాకేష్ డిమాండ్ చేశారు.

# ఇసుక దోపిడీపై ధ్వజమెత్తిన రైతులు, గ్రామాల ప్రజలు

తహసీల్దార్ కార్యాలయం ముట్టడి
అడుగంటుతున్న భూగర్భ జలాలు.. ఆందోళనలో రైతాంగం
నడుకుడ బ్రిడ్జి వద్ద భారీ సమావేశం..
తహసీల్దార్‌కు వినతిపత్రం..



**ఆర్మూర్, సింగిడి:** బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండల కేంద్రంలో అభివృద్ధి పనుల పేరుతోనుసుక తరలించడం వల్ల, సరిహద్దు పనుల పేరుతో ఒక ట్రాక్టర్ కు బదులు నాలుగు ట్రాక్టర్లు ఇసుక తరలిస్తూ, మా ఇసుక మా వాహనం యాప్ లో ఇసుకను నమోదు చేయలేకున్నప్పటికీ, ఒకవేళ చేసుకున్న లబ్దిదారుల అధికారం ఇసుక తరలిస్తుండడం, పెద్ద వాగు ఆనుకొని ఉన్న ప్రాంతాలలో గల ఆయా గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులకు, ఆయా గ్రామాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఉపయోగిస్తున్నా ఇసుక అందిస్తున్నప్పటికీ, వాళ్లు అభివృద్ధి పనుల పేరుతో ఇసుక తరలించడం, అంతం చిప్పరిపోచి. తమ గ్రామ సహజ వనరులైన ఇసుకను ఇతర ప్రాంతాలకు యథేచ్ఛగా తరలించడంతో నిరసిస్తూ గ్రామస్థులు, రైతులు, ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు పార్టీల కు అతీతంగా పెద్ద ఎత్తున ఆందోళన బుధవారం రోజున చేపట్టారు. 'మా ఇసుక – మాకే చెందాలి' అంటూ వేల్పూర్ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు గళమెత్తారు. బుధవారం ఉదయం నడుకుడ బ్రిడ్జి వద్ద వేల్పూర్ గ్రామస్థులు, రైతు సంఘాల నాయకులు,ఉత్సాహంగా సమావేశాన్ని నిర్వహించారు. గత కొంతకాలంగా గ్రామం నుండి ఇసుకను అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తుండటంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వందలాది మంది రైతులు భారీ ర్యాలీగా బయలుదేరి వేల్పూర్ మండల రెవెన్యూ కార్యాలయానికి తరలి వెళ్లారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కార్యాలయం ముందు బైఠాయించి,ప్రభుత్వానికి, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా బైఠాయించి, ధర్నా నిర్వహిస్తూ ప్రభుత్వ, అధికారుల తీరుకు, ఇసుక రవాణా చేస్తున్న అక్రమ అనుకూల తీరుకు వ్యతిరేక నినాదాలు, నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ ఇసుకను విపరీతంగా తోడటం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల కేవలం సాగునీరు మాత్రమే కాకుండా, తాగునీరు పశువులకు కూడా తీవ్రమైన నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. స్థానిక వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు డిమాండ్ చేశారు.అందోళనకారుల డిమాండ్లు చేరుకున్న తహసీల్దార్ అనిరుద్ కు వివిధ కుల సంఘాలు, రైతు సంఘాల ప్రతినిధులు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన తహసీల్దార్ అనిరుద్ మాట్లాడుతూ, వేల్పూర్ రైతుల సమస్యలను, ఇసుక తరలింపు వల్ల కలుగుతున్న ఇబ్బందులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి తగిన సమయం కావాలని కోరారు. తాసిల్దార్ ఇచ్చిన హామీ మేరకు రైతులు, వివిధ రైతు సంఘాల నాయకులు, శాంతించి, అభివృద్ధి పనుల పేరుతో అక్రమ ఇసుక రవాణా కొనసాగితే, ఇసుక రవాణా నియంత్రించి భూగర్భ జలాలు అడుగంటుతుండడంతో, తాగునీరు, సాగునీరు ఇబ్బందుల తలెత్తుతుండడం, రైతాంగ సంక్షేమాన్ని, గ్రామ ప్రజల తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని ఇసుకను నివారించకపోతే, పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని రైతు సంఘం నాయకులు, ఆయా గ్రామాల రైతులు, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల రైతు సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు, భారీ సంఖ్యలో పాల్గొని, తమ ఐక్యతను చాటారు.

## గ్రామ అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమ కార్యక్రమాలు

సర్పంచ్ బొల్లికొండ జయరాజు



**కోదాడ,సింగిడి :** గ్రామ అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు సర్పంచ్ బొల్లి కొండ జయరాజు తెలిపారు. అనంతగిరి మండలంలో వెంకట్రామాపురం గ్రామంలో మహిళా సంఘం భవన తోపాటు పాత పాడి బాదలోని సిసి రోడ్డు నిర్మాణానికి స్థానిక సర్పంచ్ బొల్లి కొండ జయరాజు బుధవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు ఆర్థిక,సామాజిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని,స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకొని కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసుకోవచ్చని అన్నారు.రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల సహకారంతో 10 లక్షల వ్యయంతో మహిళా సంఘం భవనాన్ని,అదేవిధంగా 5లక్షల వ్యయంతో రామ్ రెడ్డి పాలెం ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టామని తెలిపారు.గ్రామ అభివృద్ధి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగలక్ష్మి,ఉపసర్పంచ్ చల్ల కోటయ్య,10వ వార్డు మెంబర్ పర్వతం కవిత శ్రీను,గ్రామ పెద్దలు అమరనేని వేదాంతరావు,వేనేపల్లి దామోదర్ రావు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో ఉగాది వేడుకలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం



**మల్యాల,సింగిడి:** జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం కొండగట్టులో గురువారం శ్రీ పరాభవ నామ ఉగాది నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నూతన పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. అంతకుముందు స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ముత్యం శంకర్, దొంగ ఆనంద రెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి ,మ్యాక లక్ష్మణ్, సీఐ నీలం రవి, ఎస్ఐ నరేష్, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో ఉగాది ఉత్సవాలు

### పంచాంగ శ్రవణం, పురస్కారాలతో భక్తుల సందడి

**ధర్మపురి, సింగిడి:** పరాభవ నామ సంవత్సర నూతనఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా ధర్మపురిలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. పలు ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం నుంచే గోదావరి నది ఘాట్‌ల వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు నదీ స్నానం అనంతరం ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించారు

ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించడంతో పాటు పంచాంగ పఠనం కార్యక్రమాలు కూడా జరిగాయి. సాయంత్రం 6 గంటలకు దేవస్థానంలోని శేషప్ప కళావేదికపై పంచాంగ శ్రవణం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పండితులు నూతన సంవత్సర ఫలితాలు, గ్రహగతులు, శుభాశుభ సూచనలు వివరించగా భక్తులు ఆసక్తిగా శ్రవణం చేశారు. ఇదే సందర్భంలో వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన ప్రముఖులను దేవస్థానం తరపున ఉగాది పురస్కారాలతో సత్కరించారు. వేదంలో ఇందారపు లక్ష్మీకాంతం, తెలుగు సాహిత్యంలో



శ్రీ లక్ష్మీ నరసింహ సంస్కృతాంధ్ర కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుంపుల ప్రభాకర్, నాటక రంగంలో బుగ్గారపు కిషోర్, గాయనిగా చొక్కా సావిత్రి, పురాణ ప్రవచకులుగా పాలెపు చంద్రశేఖర్ శర్మ, జ్యోతిష్య పండితులుగా గుండి మహేష్ శర్మ, పంచాంగకర్తగా బుగ్గారపు రాజేంద్రప్రసాద్ శర్మలకు ఉగాది పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ సంకటల



శ్రీనివాస్ , మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న తదితరులు పాల్గొని పురస్కార గ్రహీతలను అభినందించారు. దేవస్థాన అధికారులు, వేద పండితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ధర్మపురిలో ఉగాది వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడం పట్టణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.

## కట్నం వేధింపుల కేసులో ముగ్గురు అరెస్ట్.. వైష్ణవి హత్య కేసులో పోలీసుల దర్యాప్తు వేగవంతం...



**మెట్‌పల్లి, సింగిడి :** మాధాపూర్ గ్రామానికి చెందిన గంధం వైష్ణవి (20) హత్య కేసులో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు చిత్తరి హరిబాబు తన భార్యను కట్న వేధింపుల నేపథ్యంలో హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి..దర్యాప్తులో భాగంగా నిందితుడికి సహకరించి బాధితురాలిని కట్నం కోసం మానసికంగా, శారీరకంగా వేధించినట్లు తెలిసిన చిత్తరి లక్ష్మి (తల్లి), చిత్తరి ఆనంద్ (అన్న), చిత్తరి అశోక్ (అన్న)పై పోలీసులు కేసు నమోదు చేశారు. కట్న వేధింపులు హత్యకు ప్రేరేపించిన ఆరోపణలపై వారిని అరెస్ట్ చేశారు.మెట్ పల్లి డిఎస్పీ రాములు ఆదేశాల మేరకు ఎస్సై చిరంజీవి దర్యాప్తు చేపట్టగా, నిందితులను గురువారం అరెస్ట్ చేసి, సబ్ డివిజన్ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెలువడించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ వారిని న్యాయస్థానంలో ఎదుట హాజరు పరిచి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు .ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# షడ్రుచుల సమ్మేళనమే ఉగాది...

### కష్టసుఖాలను సమానంగా స్వీకరిద్దాం... శివాలయంలో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ ప్రత్యేక పూజలు చేసిన

**జమ్మికుంట, సింగిడి :** ఉగాది పండుగ అంటే తీపి వగరు చేదు లతోపాటు షడ్రుచుల సమ్మేళనమే ఈ పండుగ ప్రత్యేకత అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని అతి పురాతనమైన శివాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మండలేముల వేణుగోపాల శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను వారికి అందించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, ఈ కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని కష్టాలను సుఖాలను సమానంగా స్వీకరిస్తూ జీవితాన్ని కొనసాగించాలని సూచించారు. ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రతి రోజు



కొంత సమయాన్ని దైవ దర్శనానికి కేటాయించి మానసిక ప్రశాంతత పొందాలని తెలిపారు. అనంతరం అన్నపూర్ణ సేవాసమితి వారు చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ సేవా సమితి వారు చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రతిరోజు ఉదయం 11 గంటలకు సుమారు 200 మంది పేదలకు నిత్య అన్నదానం



చేయడం ఒక మహత్తరమైన కార్యక్రమమని కొనియాడారు. తప్పకుండా ఆలయ అభివృద్ధి కొరకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారికి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సమితి సభ్యులతోపాటు పలువురు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం కుటుంబాలకు రేవంతన్న ఈద్ కా తోఫా పంపిణీ



**హుస్నాబాద్ , సింగిడి:** హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామంలో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈద్ కా తోఫా లో భాగంగా గురువారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పోలు సంపత్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ చేశారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రంజాన్ తోఫా దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టింది అని ప్రతి ముస్లిం కుటుంబానికి నాణ్యమైన పట్టుచీర కుర్తా పైజామా సూట్ సల్వార్ అందిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ముస్లిం సోదర సోదరీమణులకు దుస్తుల పంపిణీ చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్ ఉప సర్పంచ్ శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దానవేణి రమేష్, స్వామి కుమార్ రాజయ్య ముస్లిం సోదరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లల ఆత్మబంధువు అంబాల..

### స్పందనలో సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించిన రజనీకాంత్

**జమ్మికుంట, సింగిడి:** అమ్మ నాన్న లేనివారు అనాథలు కారు అని అన్నీ ఉన్న వారి ప్రేమకు నోచుకోని వారు నిజ మైన అనాథలని సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్ అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా పట్టణంలోని స్పందన అనాథాశ్రమంలో ఉగాది పండుగ రోజున సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహిస్తూ ఆ పిల్లల్లో అనాథలము అన్న ఆలోచన రాకుండా చేస్తూ వారికి బంధువుగా మారిన తనుగుల గ్రామానికి చెందిన రజనీకాంత్ చేస్తున్న సేవకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. అందులో భాగంగా ఉగాది పండుగ ను పురస్కరించుకొని సామజిక కార్యకర్త అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణ పరిధి కొత్తపెల్లిలోని స్పందన అనాథ శరణాలయంలోని పిల్లలం దరికి ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా పిల్లలందరికి కలిపి కేక్ కట్ చేసి



సామూహిక జన్మదిన వేడుకలు జరిపించి ఉగాది వేడుకలు జరుపుకోవడం జరిగింది, ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ ఉగాది పర్వదిరాన తెలుగు సంవత్సరం రోజు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తన మిత్రులతో కలిసి స్పందన పిల్లలందరికీ సామూహిక జన్మదిన వేడుకలు జరపడం మరియు ఉగాదివేడుకలు పచ్చడి తాగి బాక్షాలు తిని వారితో గడపడం చాలా సంతోషంగా ఉందని వ్యక్తం చేయడం



జరిగింది. అంతేకాకుండా ఈ తెలుగు నూతన సంవత్సరం అందరికీ ఆయురారోగ్యా లను సుఖశాంతులను కలుగజేయాలని రైత న్నలకు పాడిపంటలు పుష్కలంగా పండాలని కొత్త సంవత్సరంలో ప్రజలు కోరుకున్న కోరికలు నెరవేరి సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వోల్లాల శ్రీకాంత్ మేడగొని భరత్ మిడిదొడ్డి సాయిరాం కళ్ళపెల్లి రాకేష్, తాళ్ల పెల్లి రాకేష్,అభి పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో రంజాన్ కిట్లు...

# పేదల ముఖాల్లో చిరునవ్వులు



**మెట్‌పల్లి, సింగిడి :** రాబో యే రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పేద ము స్లింలకు అందిస్తున్న రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమం కోరుట్ల నియోజకవర్గంలో కొనసాగుతోంది. ఇందులో భాగంగా మెట్‌పల్లి పట్టణం 21వ వార్డులో గురువారం కిట్లను పంపిణీ చేశారు.కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు స్థానిక నాయకులు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఆధ్వర్యంలో ముస్లిం పేదలకు కిట్లను అంద జేశారు.ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ, ప్రభుత్వం తరపున రంజాన్ కిట్లు పంపిణీ చేయడం వల్ల పేదల ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొం టుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని పేర్కొంటూ ముస్లిం సోదరులకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు.మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, ఈ విధంగా పేదలకు సహాయం చేయడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కజీ ఇంతేజామి సెంట్రల్ కమిటీ అధ్యక్షులు అఖ్తర్ జానీ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు ఖాజా అజీమ్, మాసుల ప్రవీణ్, బత్తుల నరేష్, పందిరి రమేష్, రెబ్బాస్ మహేష్, గుడికం దుల అజయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ముఖీం, మహ్మద్ ఖలీద్, నదీమ్, షేక్ మహ్మద్, రయీస్, లతీఫ్, కలిమ్ ఖాన్, మస్జిద్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ వాసె,ఎం.డి. అహ్మద్,మహ్మద్ వాసె (ఎన్ఆర్ఐ) తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు: సీఐ నిరంజన్ రెడ్డి

### పెట్రోలింగ్ సమయంలో మూడు ట్రాక్టర్లు స్వాధీనం.. నిందితులపై కేసులు నమోదు

**కరీంనగర్, సింగిడి: :** రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో నిర్వహించిన పెట్రోలింగ్ సమయంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు.వల్లంపహాడ్ గ్రామానికి చెందిన మహేష్ తన యజమాని సందవేణి సంపత్ ఆదేశాల మేరకు ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఇదే ప్రాంతంలో, చొప్పదండి మండలం చాకుంట గ్రామానికి చెందిన కుడిదల అజయ్, శంకరి శ్రవణ్ ఆదేశాలతో



పాటు నీరుకుల్లా అనిల్ కుమార్ ట్రాక్టర్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తుండగా పట్టుబడ్డారు.

అదేవిధంగా మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన కళ్లపల్లి సుధాకర్, తన యజమాని మీసాల సాయిలు ఆదేశాల మేరకు ఇసుక తరలిస్తుండగా గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పట్టుబడ్డ ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, నిందితులపై కేసులు నమోదు చేసి తదుపరి చర్యల కోసం కోర్టుకు తరలించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# ఆంజనేయస్వామి ఆలయంలో ఉగాది మహోత్సవాలు


**కరీంనగర్,మార్చి19(నినాదం):** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని అలుగునూరు, శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా మహోత్సవాలు భక్తిశ్ర ద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు, ఆలయ అర్చకులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి హర్షవర్ధన్ ఆధ్వర్యంలో శ్రీపట్టాభి రామచంద్రస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పంచాంగ శ్రవ ణం చేపట్టారు. ఈ సందర్భంగా పండితులు వెంకటాద్రి స్వామి 'పరాభవ' నామ సంవత్సర విశిష్టతను వివరిస్తూ ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. 'పరాభవం' అనే పదానికి



సాధారణంగా ఓటమి అనే అర్థం ఉన్నప్పటికీ, దాని లోతైన భావం మనలోని అహంకారం, అజ్ఞానం, బలహీనతలను జయించి ఉన్నత స్థితికి చేరుకోవడమేనని వివరించారు. 'పరా' అంటే అత్యున్నతమైనది, 'భవ' అంటే పుట్టుక లేదా స్థితి అని పేర్కొన్నారు.ఉగాది పండుగ కేవలం కొత్త సంవత్సర ఆరంభమే కాకుండా, మన ఆలోచనలు, లక్ష్యాలను పునర్నిర్మిం చుకునే సమయమని తెలిపారు. ఉగాది పచ్చడిలోని చేదు వంటి అనుభవాలు కూడా జీవితాన్ని దృఢంగా మారుస్తాయని, గత సంవ త్సరంలో నేర్చుకున్న పాఠాలను ఆధారంగా చేసుకుని కొత్త సంవత్సరంలో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ధర్మ కర్తల సేవా సమితి అధ్యక్షుడు చిందం నరస య్యతోపాటు గడప శేఖర్, సల్ల రాజయ్య, సిరిపురం శ్రీనివాస్, ఐతం వెంకన్న, బూట్ల కరుణాకర్,రాజేందర్,సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, బైరి లక్ష్మయ్య, యమా సాగర్, కొత్తూరి శ్రీనివాస్, చిందం అంజి, మృత్యుంజయం, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను కలిసిన డిప్యూటీ మేయర్ సునీల్ రావు

### ఉగాది శుభాకాంక్షలతో పరస్పర సత్కారం
### పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచన



**కరీంనగర్, సింగిడి:** కరీంనగర్‌లోని చైతన్యపురిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ రావు, సంజయ్ కుమార్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సంజయ్ కుమార్ కూడా సునీల్ రావును సత్కరించి అభినందించారు.ఇదే సందర్భంలో రాష్ట్రంలో పార్టీ మరింత బలోపేతం కావడానికి కృషి చేయాలని, కార్యకర్తలతో సమన్వయం చేసుకుని పనిచేయాలని సంజయ్ కుమార్ సూచించారు.

### హుజూరాబాద్ మున్సిపల్ కార్మిక సంఘం

# నూతన మండల కమిటీ ఎన్నిక



**హుజూరాబాద్ , సింగిడి:** తెలంగాణ మున్సిపల్ అండ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ హుజూరాబాద్ నూతన మండల కమిటీని బుధవారం సాయంత్రం స్థానిక హుజూరాబాద్ మున్సిపాలిటీ పార్కులో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో హుజూరాబాద్ మున్సిపాలిటీ జఒఖ కార్మిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై నిత్యం పోరాడుతామని ,ప్రతి సమస్య లో వారికి తోడుగా ఉంటామని ,ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలు తీసుకు వెళ్తా మని హామీ ఇచ్చారు.ఈ యొక్క సమావేశానికి తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అధ్యక్షుడు ఎండి అజ్జు ,కార్యదర్శి బోరగల రాజకుమార్ కోశాధికారి, రామగిరి సులోచన, ఉపాధ్యక్షులు రాచపల్లి సరోజన, రెంటాల అన్నపూర్ణ, రాసపల్లి క్రాంతి. సహాయ కార్యదర్శి, కొలువురి కుమార్, రోన్నాల రాజేశ్వరి. ప్రచార కార్యదర్శి, జిల్లా రాజేష్ సోషల్ మీడియా,మొలుగూరి సతీష్ కమిటీ సభ్యులుగా రెంటాల భాగ్య, మిడిదొడ్డి సుశీల, రోంటల మహేష్, బండ స్వామి, కొండపర్తి కుమార్, బోరగల బొందయ్య, ములుగు వినోద ల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.

### గ్రూప్ 1లో ఎంపికైన యువ అధికారికి

## ఎమ్మెల్యే సత్యం అభినందనలు

### డీఎస్పీగా ఎంపికైన బత్తుల శివ కుమార్‌కు శాలువాతో సత్కారం

**కరీంనగర్,సింగిడి:** ): కరీంనగర్ జిల్లా రేకుర్తి ప్రాంతానికి చెందిన బత్తుల శివ కుమార్ రాష్ట్ర స్థాయి గ్రూప్ 1 పరీక్షలో విజయాన్ని సాధించి డీఎస్పీగా ఎంపికయ్యారు. శిక్షణ పూర్తిచేసుకుని తొలిసారి జిల్లాకు వచ్చిన సందర్భంగా ఆయన చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ



అధ్య క్షుడు డా. మేడిపల్లి సత్యంను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం శివ కుమార్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గండ్రపల్లి సేవ ఫౌండేషన్

### పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్న మహిళలకు బహుమతులు
### మహిళలను ప్రోత్సహించడానికి ఈ చిరు ప్రయత్నం..
### గండ్రపల్లి సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గాదె ప్రభాకర్ పటేల్

**జమ్మికుంట, సింగిడి:** జమ్మికుంట మండలం గండ్రపల్లె గ్రామానికి చెందిన గాదె ప్రభాకర్ పటేల్ ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రభాకర్ పటేల్ మాట్లాడుతూ గండ్రపల్లె సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలు తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ప్రతిరోజు పేడ తో కల్లాపి చల్లి ముగ్గు వేసిన మహిళలను గుర్తించి వారికి ఈ ఉగాది పర్వదినాన బహుమతులు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగిస్తూ మళ్ళీ ఉగాది వరకు ఎవరైతే ప్రతిరోజు తమ ఇంటి పరిసర ప్రాంతాలను పేడతో కల్లాపి చల్లి ముగ్గురు వేస్తే వారిని గుర్తించి వారికి కూడా బహుమతులు అందజేస్తా మని తెలిపారు. ఇలా చేయడం వల్ల మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడగలుగుతామని అంతేకాకుండా స్వచ్ఛభారత్ గ్రామం ఉండడంతో ఎలాంటి క్రిమి కీటకాలు మన ఇంటి దరిదాపులకు రావని ఆ ఉద్దేశం



తోనే ఈ చిరు ప్రయత్నానికి శ్రీకారం చుట్టినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనడానికి పలువురు మహిళలు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. అనంతరం తాను చేసే కార్యక్రమా లకు మద్దతు తెలుపుతూ అభినందిస్తూ ఆదరిస్తున్న గ్రామ ప్రజలకు యువకులకు మహిళలకు ఆయన ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## వికేఎస్పి ఆధ్వర్యంలో పూజారికి ఘన సన్మానం




**జమ్మికుంట, సింగిడి: :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వాసవి క్లబ్ వికేఎస్పి జమ్మికుంట క్లబ్ ఆధ్వర్యంలో జమ్మికుంట శివాలయం (బొమ్మల గుడి) పురోహితుడు వేణుగోపాల శర్మ కి ఘన సన్మానం చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు గుండా రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శివాలయంలో ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించి పూజారికి సన్మానం చేయడం జరిగిందని ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ సేవలో వాసవి క్లబ్ లు ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని అందులో భాగంగానే ఈ పర్వదినాన ఆలయ పూజారిని సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు గుండా రాజేంద్రప్రసాద్, కార్యదర్శి చంద్ర సంతోష్, ఐపిసి గంప సురేందర్, జోన్ చైర్ పర్సన్ అయితు రమేష్, వాసవి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఉగాది పండుగ సందర్భంగా

## మంత్రి పొన్నం ప్రత్యేక పూజలు

**హుస్నాబాద్, సింగిడి:** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ, పొట్లపల్లి శ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో





పాడిపంటలతో ఆయురారోగ్యాలతో విలసిల్లాలని రానున్న రోజుల్లో హుస్నాబాద్ ను మరింత అభివృద్ధి దిశలో ముందుకు తీసుకువెళ్తానని శ్రీ పరాభవ నామ సంవత్సరం లో అందరికీ శుభం కలగాలని ఆ దేవులని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

# అసత్య ప్రచారాలు మాని సభకు సహకరించాలి..

**మెట్‌పల్లి, సింగిడి: :** అసత్య ప్రచారాలు మానుకుని ప్రజాస్వామ్య వ్యవస్థకు సహకరించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, 11వ వార్డు ఇంచార్జ్ కొమిరెడ్డి లింగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై సోషల్ మీడియా, వాట్సాప్ ద్వారా అసత్య ప్రచారాలు చేస్తూ ఆయనపై మచ్చతేవడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కోటి రూపాయల విలువైన వాచ్ ధరించారని వస్తున్న ప్రచారం పూర్తిగా తప్పుడు దని స్పష్టం చేశారు.ఆది శ్రీనివాస్ ధరించిన వాచ్ మైకెల్ కోర్స్ కంపెనీదని, దాని ధర రూ.10 వేల నుండి రూ.40 వేల మధ్య ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు రూ.20 వేల లేదా రూ.30 వేలకే అలాంటి వాచ్ కొనుగోలు చేయవచ్చని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు



మానుకుని, రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించా లని సూచించారు. సమావేశంలో విట్టంపేట సర్పంచ్ ఆరేళ్ల చిరంజీవి, కాంగ్రెస్ నాయకులు పుప్పాల శంకర్, కొమిరెడ్డి తిరుపతిరెడ్డి, ఏషాల రాజశేఖర్ రెడ్డి, కలీం, డబ్బా మధు, అనిల్ పాల్గొన్నారు.

## విజయ్‌ను అన్ ఫాలో చేసిన త్రిష

కొన్ని నెలలుగా సోషల్ మీడియాలో విజయ్ – త్రిష పేర్లు వైరలైన విషయం తెలిసిందే. వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని వార్తలు వచ్చాయి. తాజాగా వీరిద్దరూ విడిపోయారని ప్రచారం జరుగుతోంది. జూన్ 22న విజయ్ పుట్టినరోజు కావడంతో సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. విజయ్ సీఎం అయ్యాక తొలి పుట్టినరోజు కావడంతో త్రిష విషెస్ కోసం అందరూ ఎదురుచూశారు. ప్రతి సంవత్సరం ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపే త్రిష మాత్రం ఈసారి ఎలాంటి పోస్ట్ పెట్టకపోవడంతో నెట్టింట కొత్త చర్చ ప్రారంభమైంది. కొన్నేళ్లుగా విజయ్ పుట్టినరోజున ఆయనతో కలిసి దిగిన అరుదైన ఫొటోలను త్రిష పంచుకునే వారు. కానీ, ఈసారి ఆమె మౌనంగా ఉండడంతో పాటు.. ఇన్‌స్టాగ్రామ్‌లో విజయ్‌ను అన్‌ఫాలో చేశారు. దీంతో ఈ అంశంపై నెట్టింట చర్చ జరుగుతోంది.





## బాహుబలి: ది ఎటర్నల్ వార్ కీలక అప్‌డేట్‌ను అందించిన ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానులకు మరో సర్‌ప్రైజ్ అందించారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి వస్తున్న కొత్త యానిమేషన్ ప్రాజెక్ట్ 'బాహుబలి: ది ఎటర్నల్ వార్'కు సంబంధించిన కీలక అప్‌డేట్‌ను ప్రభాస్ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ అభిమానుల్లో భారీ ఆసక్తిని పెంచారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. యానిమేషన్ రూపంలో ప్రభాస్ యోధుడి అవతారంలో కనిపించడం అభిమానులకు గూస్‌బంప్స్ కలిగిస్తోంది. 'బాహుబలి' ప్రపంచాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్న ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక యానిమేషన్ ఉత్సవాల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఫ్రాన్స్‌లోని 'అన్నెసీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026'లో 'బాహుబలి: ది ఎటర్నల్ వార్' ఎంపిక కావడం భారతీయ సినీ పరిశ్రమకు గర్వకారణంగా మారింది. ఈ ఫెస్టివల్‌లో నిర్వహించే 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' సెషన్‌లో ఈ ప్రాజెక్ట్‌ను ప్రదర్శించనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా యానిమేషన్ రంగానికి చెందిన ప్రముఖులు, స్టూడియోలు, నిర్మాతలు, దర్శకుల సమక్షంలో ఈ ప్రాజెక్ట్ ప్రదర్శించబడనుండటం విశేషం. ప్రభాస్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకుంటూ తన ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఆయన చేసిన పోస్ట్ కొద్ది నిమిషాల్లోనే లక్షలాది లైక్స్, వేలాది కామెంట్లను సొంతం చేసుకుంది. ఈ యానిమేషన్ చిత్రాన్ని ఆర్కా మీడియా వర్క్స్ నిర్మిస్తోంది.

'బాహుబలి' ఫ్రాంచైజీని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన దర్శకుడు ఎస్. ఎస్. రాజమౌళి ఈ ప్రాజెక్ట్‌కు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ యానిమేషన్ దర్శకుడు ఇషాన్ శుక్లా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రభాస్ తన పోస్ట్‌లో .. బాహుబలి: ది ఎటర్నల్ వార్ ప్రాజెక్ట్ అన్నెసీ యానిమేషన్ ఫెస్టివల్‌కు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. మా టీమ్ నిజంగా అద్భుతమైన పనిని చేస్తోంది. ఈ ప్రాజెక్ట్‌ను ప్రపంచం ఎప్పుడెప్పుడు చూస్తుందా అని నేను కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను' అని పేర్కొన్నారు.






### మా ఇంటి బంగారాన్ని అభినందించిన మెగాస్టార్

స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం విడుదలైన తర్వాత మంచి స్పందనను అందుకుంటోంది. దర్శకుడు రాజ్ నిడిమోరుతో వివాహం అనంతరం సమంత నటించిన తొలి సినిమా కావడంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. జూన్ 19న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా మంచి వసూళ్లను నమోదు చేస్తోంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సమంత, రాజ్ నిడిమోరు దంపతులతో పాటు దర్శకురాలు నందిని రెడ్డి, చిత్ర యూనిట్ సభ్యులను తన నివాసానికి ఆహ్వానించిన ఆయన, సినిమా విజయంపై శుభాకాంక్షలు తెలిపారు. సినిమా చూసిన అనంతరం చిరంజీవి తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, మా ఇంటి బంగారం చాలా ఆసక్తికరంగా అనిపించింది. ఉమ్మడి కుటుంబం నేపథ్యంలో యాక్షన్, భావోద్వేగాలను అందంగా మేళవిస్తూ దర్శకురాలు నందిని రెడ్డి తనదైన శైలిలో వినోదాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు అని పేర్కొన్నారు. అలాగే సమంత నటనను ప్రత్యేకంగా ప్రశంసించిన ఆయన, సమంత నటన అద్భుతంగా ఉంది. ముఖ్యంగా చీరకట్టులో ఆమె చేసిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇటువంటి మహిళా ప్రాధాన్య చిత్రాలు తెలుగు సినీ పరిశ్రమకు అవసరం. ఈ విజయానికి సమంత, నందిని రెడ్డి, రాజ్ మరియు మొత్తం చిత్ర బృందానికి హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు. మరోవైపు జీవితంలో కొత్త అధ్యాయాన్ని ఆహ్వానిస్తున్న సమంత, రాజ్ దంపతులకు ప్రత్యేక అభినందనలు అని ఆయన పేర్కొన్నారు. చిరంజీవి సతీమణి సురేఖ సమంత దంపతులకు కొత్త బట్టలు పెట్టి ఆశీర్వదించారు. ఈ కామెంట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీసింది. ముఖ్యంగా 'కొత్త అధ్యాయం' అనే పదం అభిమానుల దృష్టిని ఆకర్షించింది.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737